Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 183 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ ఆదివారం 27-07-2025 పేజీలు :12 వెల :2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

## ఇప్పుడన్నీ స్విగ్గీ రాజకీయాలే

- జైపాల్ రెడ్డి నమ్మిన సిద్ధాంతాన్నే తాము ముందుకు తీసుకెళ్తున్నాం
- ఉత్తమ పార్లమెంటేరియన్‌గా దేశ రాజకీయాల్లో బలమైన ముద్ర
- ఇప్పటి వరకు శాసనసభ నుంచి ఎవరినీ సస్పెండ్ చేయలేదు

హైదరాబాద్ : ప్రస్తుతం ఐడియాలజీ పాలిటిక్స్ కనుమరుగై స్విగ్గీ పాటిలిక్స్ వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. దేశ రాజకీయాల్లో ధన ప్రభావం పెరిగి ప్రజాస్వామిక స్ఫూర్తికి ప్రమాదకర పరిస్థితులు త లెత్తుతున్నాయని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అ భిప్రాయం వ్యక్తం చేశారు. ధన ప్రభావం తగ్గి వి లువలతో కూడిన సిద్ధాంతపరమైన రాజకీయాలు ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈనాడు సిద్ధాంతపరమైన రాజకీయాలు కాకుండా ఎవరెంత వేగంగా డెలివరీ చేస్తారన్న 'స్విగ్గీ పాలిటిక్స్' తెరమీదకొచ్చాయని, ఇది ప్రజాస్వామ్యానికి ప్ర మాదకర పరిణామమని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లో క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ, ఇక్ఫాయ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కా ర్యక్రమంలో ఉత్తమ పార్లమెంటేరియన్ స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి పేరిట నెలకొల్పిన స్మారక అ వార్డును ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రముఖ రచయిత, ప్రముఖ ఆర్థిక నిపుణులు మోహన్ గు రుస్వామి అందుకున్నారు. ఈ సందర్భంగా ము ఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలు ఇంత స్థాయిలో దిగజారిపోతాయని ఏనాడూ ఊ హించలేదని, ప్రజాస్వామిక విలువలు తగ్గి పొలిటికల్ మేనేజ్‌మెంట్ పెరిగిందని సిఎం రేవంత్‌రెడ్డి చెప్పారు.



సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసేవాళ్లు దేశ రాజకీయాల్లో తగ్గుతూ వస్తున్నారని ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదమని సిఎం రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. వ్యక్తిగత రాజకీయాలకంటే సిద్ధాంతపరమైన రాజకీయాలు ముఖ్యమని సిఎం పేర్కొన్నారు. యూనివర్శిటీల నుంచే సిద్ధాంతపరమైన రాజకీయాలు తయారు అవుతాయని ఆయన తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో జైపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారని ఆయన లేకుంటే తెలంగాణ సాకారం అయ్యేది కాదని సిఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. తెలంగాణ కోసం జైపాల్ రెడ్డి ఎంతో చొరవ చూపారని సోనియా గాంధీ కూడా ఓసారి ఈ విషయం చెప్పారని ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ నుంచి పివి నర్సింహా రావు తర్వాత మళ్లీ అంత పేరు తెచ్చుకున్నది జైపాల్ రెడ్డి

మిగతా 2లో



## ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని మోడీ

న్యూఢిల్లీ: ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని నరేంద్ర మోడీ గెలిచారు. మార్నింగ్ కన్సల్ట్ సంస్థ నిర్వహించిన గ్లోబల్ లీడర్ సర్వేలో ఇది వెల్లడైంది. ఈ విషయాన్ని తెలుపుతూ బీజేపీ నేత అమిత్ మాలవీయ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. భారతీయులతోపాటు ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మంది విశ్వసించే నాయకుడిగా ప్రధాని మోడీ అగ్రస్థానంలో నిలిచారని మాలవీయ పేర్కొన్నారు. భారత్ సురక్షితమైన చేతుల్లోనే ఉందన్నారు. ఈ ఏడాది జులై 410 మధ్య మార్నింగ్ కన్సల్ట్ ఈ సర్వే నిర్వహించింది. అందులో ప్రపంచంలో అత్యంత విశ్వసనీయత కలిగిన నాయకుడిగా 75 శాతం మద్దతుతో మోడీ మొదటిస్థానంలో నిలిచారు. 57 శాతంతో దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జేమ్యుంగ్ రెండో స్థానంలో ఉన్నారు. అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలి, కెనడా ప్రధాని మార్క్‌కార్నీ తదితరులు ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఇక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 44శాతంతో ఎనిమిదో స్థానంలో నిలిచారు.

ప్రపంచ వ్యాప్తంగా ప్రజాదరణ కలిగిన నేతగా మోడీ పలుమార్లు తొలిస్థానంలో నిలిచారు. 2021 సెప్టెంబరులో మార్నింగ్ కన్సల్ట్ సర్వేలో ప్రధానికి 70 శాతం మద్దతు లభించింది. 2022 ప్రారంభంలో 71 శాతంతో అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడిగా ప్రపంచం లోనే మొదటి స్థానంలో ఉన్నారు. ఆ తర్వాత ఏప్రిల్, సెప్టెంబర్, డిసెంబర్‌ల్లో నిర్వహించిన సర్వేల్లో 76 శాతం మద్దతు దొరికింది. 2024 ఫిబ్రవరిలో 78 శాతంతో మరోసారి అగ్రస్థానానికి చేరుకున్నారు.



## రేవంత్ రెడ్డి ఏనాడు జై తెలంగాణ అనలేదు

**- హరీష్ రావు**

హైదరాబాద్ : సిఎం రేవంత్ రెడ్డికి నిద్రలో కూడా మాజీ సిఎం కెసిఆర్ గుర్తుకు వస్తున్నారని మాజీ బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. గోదావరి- బనకచర్లకు కలిగే నష్టంపై బిఆర్ఎస్వీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చ సందర్భంగా హరీష్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి ఏనాడు జై తెలంగాణ అనలేదని, రేవంత్ ఎక్కడ మాట్లాడినా కెసిఆర్ పేరును ప్రస్తావిస్తున్నారని విమర్శించారు. ఉద్యమ గుర్తులు, చరిత్ర చెరిపేసే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నారని, రేవంత్ రెడ్డి పాలనలో నీళ్లు ఆంధ్రాకు.. నిధులు ఢిల్లీకి పంపిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బిజెపి, చంద్రబాబు నాయుడు కలిసి రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారని హరీష్ రావు ధ్వజమెత్తారు. ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని, కృష్ణా, గోదావరి జిల్లాల్లో వాటాను కాపాడుకోవాల్సిన అవసరం కూడా ఉందని అన్నారు. గురుశిష్యులు కలిసి తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని వివరిస్తానని హరీష్ రావు పేర్కొన్నారు.

## చంద్రబాబుకు రేవంత్ పెద్ద కోవర్టు



హైదరాబాద్ : బనకచర్ల పేరుతో గోదావరి జలాలను తెలంగాణకు శాశ్వతంగా దూ రం చేసే కుట్రను చంద్రబాబు, రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపించారు. తెలంగాణ జల హక్కులకు పిండం పెట్టే ఆ కుట్రను ఆపడానికి కెసిఆర్ ఉన్నాడన్న సం గతిని చంద్రబాబు మర్చిపోవద్దని హెచ్చరించారు. మల్లాపూర్‌లోని విఎన్ఆర్ గార్డెన్స్‌లో శనివారం జరిగిన బిఆర్ఎస్ విద్యార్థి విభాగం(బిఆర్ఎస్వి) రాష్ట్ర స్థాయి సదస్సులో కెటిఆర్, మాజీ మంత్రులు, హరీష్‌రావు, జగదీష్‌రెడ్డి తదితరలు హాజరై బనకచర్లతో తెలంగాణ రాష్ట్రానికి జరిగే నష్టాన్ని వివరించా రు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ, తెలంగాణ జలాలు మనకు కాకుండా చేసే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గద్ద పాత్రను పోషిస్తుందని విమర్శించారు. సముద్రం లో కలిసే 3000 టిఎంసిల గోదావరి మిగులు

మిగతా 2లో

## కేరళలో భారీ వర్షం



2లో

## టీచర్ల పదోన్నతులకు గ్రీన్‌సిగ్నల్



2లో

## కరీంనగర్‌లో రాజకీయాలకు తావులేదు.. మంత్రి పొన్నంతో కలిసి అభివృద్ధికి కృషి చేస్తా : బండి

2





## మూసీని మూసేస్తున్నారు

- మట్టిపోసిమూసీని పూడ్చి, దర్గాగా కబ్జా పురానాపూల్ బ్రిడ్జి నుండి
- చాదర్‌ఘాట్ బ్రిడ్జి వరకు మూసీలో ఆక్రమణలు షెడ్లు నిర్మించి ట్రాన్స్‌పోర్ట్,
- లాజిస్టిక్స్, ఇతరత్రా వ్యాపారాలు వందలాది ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల
- పార్కింగ్ అధికారుల ప్రేక్షకపాత్రపై సర్వత్రా సందేహాలు

2లో

# ఇప్పుడన్నీ స్విగ్గీ రాజకీయాలే

మాత్రమేనని సిఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. ముఖ్యంగా కల్వకుర్తి ప్రాంతంలో మార్పుల కోసం జైపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారని ఆయన గుర్తుచేశారు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కల్వకుర్తి ప్రాంతంలో విద్యుత్ అవసరమని గుర్తించి అభివృద్ధికి బాటలు వేశారని, రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గించాలని ఆయన ప్రయత్నించారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.
జైపాల్ రెడ్డి నమ్మిన సిద్ధాంతాన్నే తాము ముందుకు తీసుకెళు_న్నామని ఆయన చెప్పారు. జైపాల్ రెడ్డికి ప్రతిపక్ష పార్టీలతో సిద్ధాంతపరంగా మాత్రమే విభేదాలు ఉండేవని, 40 ఏళ్ల పాటు అజాతశత్రువుగా కొనసాగారని సిఎ అన్నారు.
సమాచార హక్కు చట్టం రావడంలో జైపాల్ రెడ్డి పాత్ర మరువలేమని, సంస్కరణల అమలుకు జైపాల్ రెడ్డి ఎంతో తాపత్రయపడేవారని ముఖ్యమంత్రి అన్నారు.
విద్యార్థి నాయకుడిగా, శాసన సభ్యుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా, రాజ్యసభ సభ్యుడిగా, కేంద్రమంత్రిగా వివిధ హోదాల్లో జైపాల్ రెడ్డి పని చేశారని సిఎం రేవంత్ అన్నారు. 1969 లో తొలిసారి కల్వకుర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా జైపాల్‌రెడ్డి ఎన్నికయ్యారని, నాలుగుసార్లు శాసనసభ్యుడిగా, 5 సార్లు లోక్‌సభ సభ్యుడిగా, 2 సార్లు రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా జైపాల్‌రెడ్డి పనిచేశారని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. జైపాల్‌రెడ్డి పెట్రోలియం శాఖ నిర్వహిస్తున్న సమయంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.
సమాచార శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ప్రసార భారతి చట్టాన్ని దేశానికి జైపాల్‌రెడ్డి అందించారన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర ఉండాలని జైపాల్‌రెడ్డి విశ్వసించి ఈ చట్టాన్ని తీసుకొచ్చారని ముఖ్యమంత్రి తెలిపారు. పార్లమెంట్ లో రాణించిన వారి నుంచి మేధావుల వరకు ఎవరితోనూ జైపాల్ రెడ్డికి వ్యక్తిగత వైరం లేదని సిఎం రేవంత్ పేర్కొన్నారు.
ఉత్తమ పార్లమెంటేరియన్‌గా దేశ రాజకీయాల్లో బలమైన ముద్ర వేసిన వ్యక్తి జైపాల్ రెడ్డి చివరి శ్వాస వరకు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని సిఎం రేవంత్ కొనియాడారు.
జైపాల్‌రెడ్డి కాంగ్రెస్‌ను వీడినా, తిరిగి కాంగ్రెస్ లో చేరినా సైద్ధాంతిక విభేదాలే తప్ప పదవుల కోసం ఆయన పార్టీలు మారలేదని సిఎం రేవంత్ తెలిపారు.ప్రతిపక్షాలు సహేతుకమైన సూచన చేస్తే తీసుకోవడానికి తనకు కూడా ఇబ్బంది లేదని ఆయన పేర్కొన్నారు. అందుకే తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటినుంచి ఇప్పటి వరకు శాసనసభ నుంచి ఎవరినీ సస్పెండ్ చేయలేదన్నారు. దేశ రాజకీయాల్లో జైపాల్ రెడ్డి ఒక నిలువెత్తు శిఖరం అని ముఖ్యమంత్రి రేవంత్ కొనియాడారు.

# చంద్రబాబుకు రేవంత్ పెద్ద కోవర్టు

జలాల్లో 950 టిఎంసిలను దామాషా ప్రకారం తెలంగాణకు కేటాయించిన తర్వాత ఎపిలో ఏ ప్రాజెక్టు కట్టుకున్నా తమకు అభ్యంతరం లేదని తెలిపారు. అలాగే 1486 టిఎంసిల గోదావరి నికరజలాల్లో 968 టిఎంసిలను తెలంగాణకు ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. బనకచర్ల ప్రాజెక్ట్ ఆపేదాక తాము పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు. తెలంగాణ గొంతు కోస్తుంటే చూస్తూ ఊరుకోవడానికి బిఆర్‌ఎస్ సిద్ధంగా లేదని హెచ్చరించారు.
కాంగ్రెస్, బిజెపి, చంద్రబాబు నాయుడు కలిసి తెలంగాణ స్వీయ రాజకీయ అస్తిత్వ పతాక అయిన బిఆర్‌ఎస్‌ను లేకుండా చేయాలనుకుంటున్నారని ఆరోపించారు.
కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్లు మాట్లాడడానికి కూడా భయపడ్డ తెలంగాణ వ్యతిరేకులు రేవంత్ రెడ్డి సిఎం కాగానే విర్రవీగుతూ మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొహబ్బత్ కా దుకాణ్ అంటూ రాజ్యాంగం పట్టుకుని దేశమంతా తిరుగుతున్న రాహుల్ గాంధీకి తెలంగాణలో రేవంత్ రెడ్డి సాగిస్తున్న విధ్వంసక పాలన కనిపించడం లేదా..? అని ప్రశ్నించారు. తెలంగాణలోని ప్రతీ వర్గాన్ని మోసం చేసిన కాంగ్రెస్ అరాచకాలపై బిఆర్‌ఎస్ పోరాడితేనే మూసీ ప్రక్షాళన, లగచర్ల, కంచె గచ్చిబౌలి అక్రమాలు ఆగాయని తెలిపారు.

**మిత్తితో సహా చెల్లిస్తాం.. పోలీసులకు కెటిఆర్ హెచ్చరిక**

రాష్ట్రంలో పోలీసు వ్యవస్థఘోరంగా తయారైందని కెటిఆర్ మండిపడ్డారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న బిఆర్‌ఎస్ నాయకుల మీద అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్న రేవంత్ రెడ్డి కట్టు బానిసలైన పోలీసు అధికారుల పేర్లు రాసుకుని అధికారంలోకి వచ్చాక మిత్తీతో సహా చెల్లిస్తామని హెచ్చరించారు. పోలీసులు చేయాల్సిన పని ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ఎవరూ సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారో కనుక్కోవడమే పోలీసుల పనిగా మారిందని విమర్శించారు. తెలంగాణ పోలీసులు రేవంత్ రెడ్డి కట్టు బానిసలుగా పనిచేస్తున్నారని మండిపడ్డారు.
అధికారం శాశ్వతం కాదని.. రేవంత్ బానిసలుగా పని చేస్తున్న ఒక్కో పోలీసు పేరు రాసి పెట్టుకోవాలని బిఆర్‌ఎస్ శ్రేణులకి పిలుపునిచ్చారు. కెసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని లెక్కలు వడ్డీతో సహా కలిపి చెల్లిస్తామని హెచ్చరించారు.
అన్ని ప్రభుత్వాలు ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నాయని.. తాము కూడా ట్యాపింగ్ చేస్తున్నామని సిఎం రేవంత్‌రెడ్డి ఒప్పుకున్నారని గుర్తుచేశారు. అధికారులు ట్యాపింగ్ చేస్తే చేయొచ్చని రేవంత్‌రెడ్డి అన్నారని చెప్పారు.
కెసిఆర్ నాట్ల సమయంలో రైతుబంధు ఇస్తే రేవంత్‌రెడ్డి ఓట్లప్పుడు ఇస్తున్నారని విమర్శించారు. మనకి సోషల్ మీడియా సపోర్ట్ తప్పా.. ఏ మీడియా సపోర్ట్ లేదని, సోషల్ మీడియాలో మన తడాఖా చూపెట్టాలని కెటిఆర్ పార్టీ శ్రేణులకు సూచించారు.

**తెలంగాణపై కుట్రలు చేసేది**
**కాంగ్రెస్, బిజెపి, టిడిపి పార్టీలే : హరీష్ రావు**

ప్రతిపక్ష నాయకుడు కెసిఆర్‌ను తలుచుకోకుండా సిఎం రేవంత్ రెడ్డి ప్రసంగం ఉండదని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. బిఆర్‌ఎస్‌వి రాష్ట్ర స్థాయి సదస్సులో ఆయన మాట్లాడుతూ, ఏనాడు జై తెలంగాణ అనని వ్యక్తి రేవంత్ రెడ్డి అని,ఇప్పుడు జై డిల్లీ, జై సోనియా, జై మోదీ అంటున్నాడని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజీనామా చేయకుండా పారిపోయింది కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమకారులపై తుపాకీ పెట్టి రైఫిల్ రెడ్డిగా ఆయన మిగిలిపోయారని ధ్వజమెత్తారు. తెలంగాణ ద్రోహుల చరిత్ర రాస్తే చంద్రబాబు పేరు మొదలు ఆ తర్వాత రేవంత్ పేరు వస్తుందని అన్నారు.
కెసిఆర్ తెలంగాణ రాష్ట్రం పట్ల ఓ విజనరీ ఉన్న నాయకుడు అని వ్యాఖ్యానించారు. నీళ్లు, నిధులు, నియామకాలనే ఉద్యమ ట్యాగ్ లైన్‌తో గోదావరి, కృష్ణా జలాలను బీడు భూములకు మళ్లించిన అపర భగీరథుడు తమ కెసిఆర్ అని పేర్కొన్నారు. కానీ, ప్రస్తుతం నీళ్లు ఆంధ్రాకు, నిధులు రాహుల్ గాంధీకివెళ్తున్నాయని విమర్శించారు. బిజెపి, కాంగ్రెస్,టిడిపి పార్టీలు కలిసి తెలంగాణపై కుట్రలు చేస్తున్నాయని మండిపడ్డారు. నీటి దోపిడీపై ఆ కుట్రలను బద్దలు కొట్టాలని హరీష్ రావు అన్నారు.

# మూసీని మూసేస్తున్నారు

**హైదరాబాద్ :** చారిత్రక మూసీ ప్రక్షాళనకు ఓవైపు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంటే%ొ%మరోవైపు ఆక్రమణదారులు 'మూసీ'ని మూసేస్తున్నారు. మూసీకి ఉరి బిగించి వందల కోట్ల రూపాయల విలువజేసే భూ మిని చెరపట్టారు. ప్రపంచస్థాయి నిర్మాణాలకు నిలయమైన ఈ ప్రాంతంలో బాహాటంగానే రోజురోజుకూ మట్టి తో మూసేస్తూ దర్జాగా కబ్జా చేస్తున్నారు. ఈ స్థలంలో ఆక్రమణదారులు అద్దెలకు ఇచ్చి అక్రమంగా లక్షల రూపాయలు దండుకుంటున్నారు. బహిరంగంగా మూ సీని మూసేస్తున్నా అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తుండటం సర్వత్రా విమర్శలు వెల్లువెత్తున్నాయి. కొందరు రాజకీయ ప్రముఖులు%ొ%మరికొందరు అధికారుల అండదండలతోనే ఈ కబ్జా తతంగం బహిరంగంగానే సాగుతుందన్న గుసగుసలూ వినిపిస్తున్నాయి. ఈ ఆక్రమణల పర్వం తెలిసినా అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడక పోవడంతో ఆక్రమణదారులు మరింతగా రెచ్చిపోతున్నారు.
నగరంలో స్థలాల ధరలు విపరీతంగా పెరగడంతో కబ్జాదారుల కన్ను మూసీ నదిపై పడింది. ఆలోచన వచ్చిందే తడవుగా మూసీలో మట్టి పోసి పూడ్చేసి, కబ్జా చేసిన మూసీ స్థలంలో అక్రమంగా షెడ్లు నిర్మించి ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారంతో పాటు గోడౌన్‌లు, ప్రైవేట్ ట్రావెల్స్ వాహనాల పార్కింగ్, ఇతరత్రా వ్యాపారాలకు మూసీ స్థలాన్ని అద్దెకిచ్చి లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారు. తమకున్న పలుకుబడితో కొందరు రెవెన్యూ, జిహెచ్ఎంసి, విద్యుత్ అధికారులతో కలిసి ఈ కబ్జా తతంగాన్ని నడిపిస్తున్నట్లు తెలుస్తోంది. పురానాపూల్ నుండి చాదర్‌ఘాట్ వరకు సుమారు 20 అడుగుల లోతున ఉన్న మూసీ నదిలో వందలాది లారీల మట్టిని పోసి, పూడ్చేసి అక్రమ వ్యాపారాలకు తెర తీశారు.

**బడేమియా పెట్రోల్ పంప్ నుండి..**

అఫ్జల్‌గంజ్‌లోని బడేమియా పెట్రోల్ పంపు నుంచి చాదర్‌ఘాట్‌లోని ఆంజనేయస్వామి ఆలయం వరకు మూసీ నదిలో ఒకవైపు మట్టితో అక్రమంగా పూడ్చేసి సుమారు 5 ఎకరాల స్థలాన్ని కబ్జా చేశారు. మూసీ నదిని అక్రమంగా ఆక్రమించడంతో పాటు ఆ స్థలాన్ని నర్సరీ, ట్రాన్స్‌పోర్ట్, గోడౌన్, ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు పార్కింగ్‌ల కోసం లీజుకు ఇచ్చి లక్షల్లో సంపాదిస్తున్నారు. అంతేకాకుండా మూసీ నదిలో అక్రమంగా వందలాది గుడిసెలు వేసి కూలీలు, చిత్తు కాగితాలు ఏరుకునే వారికి అద్దెకు ఇచ్చి, వారి నుంచి ప్రతి నెలా అద్దె వసూలు చేస్తూ రెండు చేతులా ఆర్జిస్తున్నారు. డంపింగ్‌యార్డు పక్కన శివాజీ బ్రిడ్జి కింద స్క్రాప్ దుకాణం నిర్వహిస్తూ, పెద్దఎత్తున ప్లాస్టిక్ కవర్లు, వస్తువులు నిల్వ చేస్తుండటంతో దోమలు పరిసర ప్రాంతాల్లో స్వైరవిహారం చేస్తూ స్థానికులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. రాత్రి వేళల్లో ఇక్కడ అక్రమంగా మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నా పట్టించుకున్న నాథుడే కరువయ్యారు. మూసీలో గుడిసెలు వేసుకుని జీవిస్తున్న సుమారు వంద కుటుంబాలకు గతంలో ప్రభుత్వం జిల్లెలగూడలో ఇండ్లు నిర్మించి ఇచ్చినా,ఆ ఇండ్లను ఇతరుల విక్రయించి మళ్లీ ఇక్కడి గుడిసెల్లోనే వారు నివసిస్తున్నారు. మూసీలో కొందరు అక్రమార్కులు ఏర్పాటు చేసిన గుడిసెలకు అక్రమంగా విద్యుత్ వినియోగిస్తూ విద్యుత్ శాఖకు ఆదాయానికి గండి కొడుతున్నట్లు సమాచారం. మూసీలో వందలాది గుడిసెల్లో విద్యుత్ దీపాల వినియోగంతో పాటు ఫ్యాన్‌లు, టివిలు, ఫ్రిడ్జిలతో పాటు ఇతరత్రా ఎలక్ట్రానిక్ పరికరాల ను వినియోగిస్తూ, భారీగా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నా సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తుండటం పట్ల స్థానికులు పలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారులకు ఎలాంటి సంబంధం లేకుంటే మూసీ నదిలో అక్రమంగా వెలసిన గుడిసెలకు విద్యుత్ కనెక్షన్ ఎలా ఇస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఆక్రమణదారులు ముందు జాగ్రత్త చర్యగా డంపింగ్ యార్డు వద్ద శివాజీ బ్రిడ్జి కింద, బడేమియా పెట్రోల్ పంపు సమీపంలో, చాదర్‌ఘాట్ బ్రిడ్జి ఆంజనేయస్వామి ఆలయం వద్ద కబ్జా చేసిన మూసీ స్థలాల్లో ఇటీవలే చిన్నపాటి ఆలయాలను నిర్మించారు. ఆలయం ఉన్నందున జిహెచ్ఎంసి అధికారులు, హైడ్రా అధికారులు వచ్చి గుడిసెలను నేలమట్టం చేయలేరని భావిస్తున్నట్లు సమాచారం.

**ఆక్రమణలు ఇక్కడ.. హైడ్రా ఎక్కడ?**

నగరంలోని చెరువులు, కుంటలను ఆక్రమించి నిర్మించిన ఇండ్లు, భవనాలను నేలమట్టం చేస్తున్న హైడ్రా అధికారులు మూసీ నదినే అక్రమంగా మట్టితో పూడ్చేసినా పట్టించుకోకపోవడం సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మూసీ ప్రక్షాళనకు ప్రభుత్వం చేపడుతుండగా, ఇక్కడ మూసీనే పూడ్చివేస్తున్నా పట్టించుకోవడంలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. రాజకీయ ఒత్తిడితోనే కబ్జాలవైపు చూడటం లేదని మండిపడుతున్నారు. తక్షణమే స్పందించి మూసీలో వెలిసిన ఆక్రమణలను కూల్చివేసి మూసీని కాపాడాలని కోరుతున్నారు.

**ఆక్రమణల పర్వం వెనక..**

తన వద్ద పని చేసే కొంతమందికి మేకలు, ఆవులను పెంచుకునేందుకు వీలుగా మూసీ నదిలో గడ్డి పెంచుకుని, ఉపాధి పొందడం కోసం నిజాం రాజు ఇచ్చిన స్థలాన్ని గడ్డి పెంచేందుకు కాకుండా మట్టితో పూడ్చేసి అక్రమ వ్యాపారాలకు కొంతమంది కబ్జాదారులు వినియోగిస్తున్నారు. అక్రమ సంపాదన కోసం మూసీ నదినే పూడ్చేసిన ఆక్రమణదారులపై చట్టరీత్యా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. మూసీ నది ప్రారంభమైన చోటు నుంచి ఆక్రమణల తొలగింపునకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# కరీంనగర్‌లో రాజకీయాలకు తావులేదు..
# మంత్రి పొన్నంతో కలిసి అభివృద్ధికి కృషి చేస్తా: బండి

**త్వరలో హుస్నాబాద్‌లో నవోదయ, సైనిక్ స్కూలు ఏర్పాటుకు కృషి**
**ప్లాస్టిక్ నిర్మూలించడంలో మంత్రి పొన్నం కృషి అమోఘం**
**ప్రతి గ్రామంలో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు అభినందనీయం**
**ప్రభుత్వ పాఠశాలలో అర్హత ఉపాధ్యాయులకే ప్రాధాన్యత**
**ప్రభుత్వ విద్యార్థులు ర్యాంక్ సాధిస్తే.. ప్రైవేట్ ర్యాంకు కొనుక్కుంటుంది**
**విద్య, వైద్యంకు కేంద్ర బిజెపి పెద్దపీట**
**కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్**
**ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ**

**కరీంనగర్ :** కరీంనగర్ పార్లమెంటు పరిధిలో రాజకీయాలకు తావులేవని.. మంత్రి పొన్నం ప్రభాకర్ తోకలిసి హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ మేరకు విద్యార్థులు, స్థానిక నాయకులు బండి సంజయ్ కు వినూత్న రీతిలో ఘన స్వాగతం పలికారు. పలువురు విద్యార్థులు ముందస్తుగా రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలలో గెలిపించిన ప్రజలకు ఏదో ఒకటి చేయాలంటూ ప్రధాని సూచన మేరకు కరీంనగర్ పార్లమెంటు పరిధిలో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేయడం జరుగుతుందని.. కరీంనగర్, సిరిసిల్ల, హుజురాబాద్ నియోజకవర్గాలలో పంపిణీ చేశామని.. నాలుగవ విడతగా హుస్నాబాద్ నియోజకవర్గంలో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. దీనిలో భాగంగానే రాబోయే రోజులలో హుస్నాబాద్ నియోజకవర్గంలో నవోదయ, సైనిక్ స్కూల్ ఏర్పాటుకు కృషి చేస్తున్నమన్నారు. దేశ ప్రధాని మోదీ స్ఫూర్తితో మోదీ గిఫ్ట్ పేరుతో ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదివే విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. తాను ఎంపీగా ఉన్నంతకాలం సైకిల్ ల పంపిణీ ప్రతి ఏడాది కొనసాగిస్తామని తెలిపారు. త్వరలోనే నర్సరీ నుండి ఆరో తరగతి చదివే విద్యార్థులకు బ్యాగ్, స్టీల్ వాటర్ బాటిల్, నోట్ బుక్స్, పెన్ను, పెన్సిల్ తో కలిపి మోదీ కిట్స్ అందజేస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అర్హత ఉన్న ఉపాధ్యాయులే విద్యను బోధిస్తారని.. ప్రైవేటు పాఠశాలలో అలా ఉండదని.. ప్రైవేటు పాఠశాలలకు వ్యతిరేకం కాదని ర్యాంకులు కొనుక్కునే పాఠశాలకు తాము వ్యతిరేకం అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం విద్య, వైద్యంకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. ప్రతి ఏరియాలో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తామన్నారు.
విద్యార్థులు తల దించుకొని చదివి.. తలెత్తుకొని జీవించాలని.. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు వారి వారి జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు మొట్టమొదటి ఆస్తి సైకిల్ పంపిణీ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదవండి.. సైకిల్ ను బహుమతిగా పొందండి అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పడ్డ కష్టాలు.. అవమానాలు అన్ని ఇన్ని కావని.. వాటిని అధిగమిస్తూ దేశ తలరాతను మార్చిన నేతగా గుర్తింపు పొందారని ఆయన స్ఫూర్తితో ఎన్ని కష్టాలు అవమానాలు ఎదురైన వాటిని అధిగమిస్తూ బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ప్రతి ఒక్కరూ తమకు చేతనైనంత మేరకు సమాజానికి సహాయం చేయాలని సూచించారు. అనంతరం మున్సిపల్ కార్మికులను ఘనంగా సన్మానించారు.

**ప్రతి గ్రామంలో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు అభినందనీయం**

స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా స్టీల్ బ్యాంక్ హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రారంభించడం.. ప్లాస్టిక్ ను నిషేధించాలనే లక్ష్యంతో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రతి గ్రామంలో స్టీల్ బ్యాంక్ నెలకొల్పడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాజకీయాలకతీతంగా కలిసి పనిచేస్తూ మమ్ముల్ని గెలిపించిన హుస్నాబాద్ తోపాటు కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**మహిళా అధికారులను ఆదర్శంగా తీసుకోవాలి**

సిద్దిపేట జిల్లాలో పలు విభాగాలలో సేవలు అందిస్తున్న మహిళ అధికారులను విద్యార్థినిలు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలుగా..ఆర్డిఓగా సేవలుఅందిస్తూనే కలెక్టర్ గా నియమితులై ప్రస్తుతం సిద్దిపేట జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న హైమావతి.. కష్టపడి చదివి ఐపిఎస్ నుండి ఐఎఎస్‌కు సెలెక్ట్ అయి ప్రస్తుతం జిల్లా అదనపు కలెక్టర్ గా సేవలు అందిస్తున్న గరీమా అగర్వాల్.. వెటర్నరీ డాక్టర్ నుండి ఐపీఎస్ అధికారి స్థాయిలో రాణించి జిల్లా పోలీస్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న అనురాధ లాంటి మహిళా అధికారులను నేటి తరం విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి ఎదగవచ్చని..జిల్లా మహిళా అధికారులే నిదర్శనం అన్నారు.

**కార్గిల్ అమరవీరుల త్యాగాలను మరవలేం**

దేశ భద్రత కోసం ప్రాణాలు అర్పించిన కార్గిల్ అమరవీరుల త్యాగాలను మరువలేమని.. కార్గిల్ దివస్ సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు. నాడు వాజ్ పేయి.. ప్రస్తుతం దేశ ప్రధాని నరేంద్ర మోదీ పాకిస్తాన్ ఉగ్రవాదుల వెన్నులో వణుకు పుట్టిస్తున్నారని వెల్లడించారు. పై పెహల్కా దాడుల అనంతరం ఎంపీల బృందం అన్ని దేశాల వెళ్లి పాకిస్తాన్ కుట్రలను ప్రపంచానికి తెలియపరచిందని గుర్తు చేశారు.

**విద్యార్థులు మనం ఏం నేర్పిస్తే అది నేర్చుకుంటారు: జిల్లా కలెక్టర్ హైమావతి**

పిల్లలు తెల్ల పేపర్ లాంటి వాళ్ళని.. రాగద్వేషాలు ఉండవని.. మనం ఏం నేర్పిస్తే అది నేర్చుకుంటారని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. విద్యార్థులు ఉన్నతంగా ఎదిగేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు దోహదపడాలని.. వారు ఎన్నుకున్న రంగంలో రాణించేలా అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. విద్యార్థులు పెద్దలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పట్ల గౌరవభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఆర్డిఓ రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, మండల విద్యాధికారి బండారి మనీలా తోపాటు సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కేరళలో భారీ వర్షం

**కేరళ :** కేరళలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షం రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో విధ్వంసం సృష్టించింది. నదులలో, డ్యాముల్లో నీటి మట్టం గణనీయంగా పెరిగింది. దాంతో ఐఎండి మూడు జిల్లాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఆరెంజ్ హెచ్చరికలలో ఉన్న ఎర్నాకుళం, ఇడుక్కి, త్రిస్సూర్ జిల్లాలను రెడ్ అలర్ట్‌లోకి మార్చారు. కాగా పథనంతిట్ట, కొట్టాయం, పాలక్కాడ్, మలప్పురం, కొజికోడ్, వాయ్‌నాడ్, కన్నూర్, కాసర్‌గోడ్ జిల్లాలను మరి మూడు రోజులపాటు ఎల్లో అలర్ట్‌లోనే ఉంచారు. రెడ్ అలర్ట్ ఉన్న ప్రాంతాల్లో 24 గంటల్లో 20 నుంచి 24 సెమీ. వర్షం కురియొచ్చని, ఆరెంజ్ అలర్ట్ ఉన్న ప్రాంతంలో 11 నుంచి 20 సెమీ. వర్షం పడొచ్చని, ఇక ఎల్లో అలర్ట్ ఉన్న ప్రాంతాల్లో 6 నుంచి 11 సెమీ. వర్షం పడొచ్చని అర్థం.ద

# టీచర్ల పదోన్నతులకు
# గ్రీన్‌సిగ్నల్

**హైదరాబాద్ :** రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతులకు ప్రభుత్వం పచ్చజెండా ఊపిం ది. ఉపాధ్యాయులకు సంబంధించిన పదోన్నతుల ద స్త్రంపై శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంతకం చేసినట్లు సమాచారం. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయు లు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వివి ధ సబ్జెక్టుల స్కూల్ అసిస్టెంట్ ఖాళీల్లో ప్రమోషన్లు ఉ పాధ్యాయులకు పదోన్నతులు లభించనున్నాయి. రెండు మూడు రోజుల్లో ఉపాధ్యాయుల పదోన్నతులకు సంబంధించిన షెడ్యూలు విడుదలయ్యే అవకాశం ఉంది.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించే అవకాశం ఉంది. స్కూల్ అసిస్టెంట్లకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి రావాల్సి ఉంది. గతేడాది సుమారు 1500 మంది స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతి కల్పించగా, వివిధ కారణాల వల్ల మల్టీజోన్-2లో పోస్టులు మిగిలిపోయాయి. అలాగే పదవీ విరమణ వల్ల సుమారు 750 గెజిటెడ్ హెచ్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతి ఇచ్చి ఈ పోస్టులను భర్తీ చేయాల్సి ఉంటుంది.
కొంతకాలంగా ఉపాధ్యాయులు దీనికోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా దీనికి సంబంధించిన ఫైల్ క్లియర్ అయ్యింది. అదేవిధంగా గెజిటెడ్ హెచ్ఎం పదోన్నతులతో ఖాళీ అయ్యే స్కూల్ అసిస్టెంట్ పోస్టులను ఎస్‌జిటిలతో భర్తీ చేయనున్నారు. డిఎస్‌సి -2012 తర్వాత పీఈటీ, భాష పండితులకు కూడా అప్‌గ్రేడ్ చేయాల్సి ఉంది. వీరు దాదాపు 800 మంది ఉన్నారు. వారి పదోన్నతికి కూడా ప్రభుత్వం అనుమతించినట్లు సమాచారం. జూన్ 30 వరకు ఉన్న ఖాళీలను పరిగణలోకి తీసుకుని పదోన్నతుల ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిసింది. ఇప్పటికే చాలా పాఠశాలల్లో రెగ్యులర్ హెచ్ఎంలు లేకపోవడం వల్ల.. ఈ కొరత తీర్చేందుకు ప్రభుత్వం వేగంగా టీచర్ల పదోన్నతుల ప్రక్రియను పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం.

**మరో 790 ప్రభుత్వ స్కూళ్లలో ప్రీ ప్రైమరీ**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మరో 790 ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే 210 పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు కొనసాగుతుండగా, తాజాగా మరికొన్ని సర్కారు బడుల్లో ప్రీ ప్రైమరీ ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో మొత్తం 1000 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుత విద్యాసంవత్సరం నుంచే ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభం కానున్నాయి.
ఈ మేరకు ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి చదువుకునే అవకాశం ఉండగా ప్రైవేట్ స్కూళ్లలో నర్సరీ, ఎల్‌కెజి, యుకెజి తరగతులు నడుస్తున్నాయి. పిల్లలకు మూడేళ్ల వయసు నిండగానే తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారని, దానివల్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఏటేటా విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని భావించిన రాష్ట్ర ప్రభుత్వం సర్కారు బడుల్లో ప్రైమరీ ప్రైమరీ ప్రారంభించాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వం పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతుల నిర్వహణకు మార్గదర్శకాలు జారీ చేసింది.

**నాలుగేళ్ల వయసులో అడ్మిషన్**

వచ్చే విద్యాసంవత్సరం ఒకటో తరగతిలో ప్రవేశం పొందే విద్యార్థులకు సర్కారు బడుల్లో నిర్వహించే ప్రీ ప్రైమరీ తరగతుల్లో ప్రవేశం కల్పిస్తారు. ప్రస్తుతం ఐదేళ్లు నిండిన పిల్లలకు ఒకటో తరగతిలో ప్రవేశం కల్పిస్తుండగా, ప్రీ ప్రైమరీలో నాలుగేళ్లు నిండిన పిల్లలకు ప్రవేశాలు ఇవ్వనున్నారు. పాఠశాల విద్యాశాఖ, మహిళా సంక్షేమ శాఖ, వైద్యారోగ్య శాఖ సమన్వయంతో ప్రై ప్రైమరీ స్కూళు కొనసాగనున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో ప్రాంగణంలో ప్రధానోపాధ్యాయులు ఒక తరగతి గదిని ప్రత్యేకంగా ప్రీ ప్రైమరీకి కేటాయించాలని మార్గదర్శకాలలో పేర్కొన్నారు. ప్రీ ప్రైమరీ తరగతి గదిని చైల్డ్ ఫ్రెండ్లీ ఫర్నీచర్, వెంటిలేషన్ ఉండేలా చూడటంతోపాటు ఆ క్లాస్‌ను పిల్లలు సురక్షింగా ఉండేలా సుందరంగా అలంకరించాలని తెలిపారు.

# అడుగడుగున ముప్పు



ఒకప్పుడు ధూమపానం, పరిశ్రమల్లో పని చేసేవాళ్లకే శ్వాసకోశ సమస్యలు ఎక్కువగా వచ్చేవి. కానీ ఇప్పుడు వాటితో సంబంధం లేకుండా యువత ఊపిరితిత్తులు ఇబ్బందుల్ని పీల్చుకుంటున్నాయి. అందుకు కారణాలు అనేకం..
నగరాల్లో కాలుష్యం: రోజురోజుకీ వాయు కాలుష్యం బాగా పెరుగుతున్నది. ముఖ్య పట్టణాల్లో వాహనాల వాడకం పెరగడం, పరిశ్రమలు పెరగడం వల్ల గాలి నాణ్యత తగ్గిపోతున్నది. కాలుష్యపూరితమైన గాలిని పీల్చడం.. రోజూ ఒక సిగరెట్ ప్యాకెట్ తాగడంతో సమానమని నిపుణులు చెబుతున్నారు. గాలి ద్వారా చిన్నచిన్న పార్టిక్యులేట్ మ్యాటర్ (పీఎం 2.5), వాహనాల వ్యర్థ వాయువులు మన ఊపిరితిత్తుల్లోకి వెళ్తాయి. దానిద్వారా దీర్ఘకాలిక ఇన్‌ఫ్లమేషన్, శ్వాసకోశ సమస్యలు వస్తున్నాయి.ఇంట్లోనూ కలుషిత గాలే: ఇంట్లోని గాలి కూడా అన్నిసార్లు సురక్షితం కాదు. రసాయనాలతో తయారు చేసిన క్లీనింగ్ ప్రొడక్ట్స్, దోమల బత్తీలు, అగర్బత్తీలు, సెంటెడ్ క్యాండిల్స్ లాంటివి శ్వాసకోశ వ్యాధులకు కారణమవుతున్నాయి. ఇంట్లో, ఆఫీసు గదుల్లో సరైన వెంటిలేషన్ లేకపోయినా ఈ సమస్యలు తప్పవు. ఇ-సిగరెట్స్: ధూమపానం కన్నా వేపింగ్ (ఇ-సిగరెట్స్) సురక్షితమని ప్రస్తుత యువత భావిస్తున్నది. కానీ ఇ-సిగరెట్లు కూడా ఊపిరితిత్తుల సమస్యలకు కారణం అవుతున్నాయని తాజా పరిశోధనలు రుజువు చేశాయి. చాలా కేసుల్లో వేపింగ్ వల్ల ఊపిరితిత్తుల ఆరోగ్యం క్షీణించి మరణించిన వారూ ఉన్నారు.
పనిచోట ప్రమాదం: నిర్మాణ పనులు, పరిశ్రమలు, బ్యూటీ పార్లర్లలో పని చేసేవారు రోజూ వివిధ రకాల రసాయనాల మధ్యే జీవిస్తుంటారు. చాలాచోట్ల రక్షణ పరికరాలు లేకుండా పనులు జరుగుతుంటాయి. దాంతో తీవ్ర ఊపిరితిత్తుల సమస్యల బారిన పడాల్సి వస్తున్నది.
ఆస్తమా నిర్ధారణలో ఆలస్యం: ఆస్తమా ఉన్నట్లు గుర్తించకపోవడం, తెలిసినా వైద్యం తీసుకోకపోవడం లాంటివి ఊపిరితిత్తుల సమస్యలకు కారణాలు అవుతున్నాయి. ధూమపానం చేయని వారు పెంపుడు జంతువులు, గాల్లోని పుప్పొడి, కాలుష్య కారకాల వల్ల శ్వాసకోశ సమస్యలు

## పాములు తోకలు లేపుక తిరుగుతున్నాయి జాగ్రత్త...!

- డప్పోల్ల రమేష్

పాముల్లో పాములు
పచ్చనైన పాములు
పచ్చ పచ్చ నాగు పాములు
ఏ రంగు పాములు ఆ రంగు పాములను
ఎప్పటికైనా చేరుకోవడమే వాటి ధర్మం కదా!
రుచుల మాట వాటి వాటి సొంతం
చెప్పుకోవుజ
బయటపడవు
పచ్చ పచ్చని గడ్డిలో దూరిపోయి
నీరెండలో భలే నిల్చుతుంటాయి
నివురుగప్పిన విషం వంట్లో పట్టుకుని
పాములు చక్కగా ముచ్చట్లాడుకుంటున్నాయి

ఏడ పచ్చ గడ్డి ఇగురిస్తే ఆడ
పాగా వేసి ఇష్టంగా పగను మేస్తాయి
పచ్చికలో మచ్చిక పలుకులు
పలుక్కుంటూ హాయిగా బతికేస్తాయి
భలే చలాకి వియ్యంకులు ఈ పాములు
పసిగట్టలేని పచార్లు చేస్తుంటాయి
కనపడకుండా పరిహాసాలాడుకుంటాయి



గడ్డి దాటి రాస్తల్లోకొచ్చినంక
పాములు కలెవడుతుంటాయి
భలే చూడాలనిపించేలా
సుడులు తిరుగుతాయి
ఒకదాని మీద ఒకటి మించి
బుసలు కొట్టి
పన్నుకుపన్ను తగలకుండా
చుంబించుకుంటాయి!

ప్రముఖ కవి, రచయిత - ప్రజావాగ్గేయకారులు
- డప్పోల్ల రమేష్

## ఆశల రైలు ప్రయాణం.... ఆచరణలోకి వచ్చేనా ?












అదిలాబాద్ జిల్లా జూలై 26 (సత్యమేవ జయతే న్యూస్) ఉత్తర-దక్షిణ భారతాన్ని అనుసంధానం చేసే ముఖ ద్వారమైన ఆదిలాబాద్ జిల్లా భౌగోళికంగానే కాకుండా ప్రకృతి సిద్ధమైన విశేషాలకు ప్రసిద్ధి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పుణ్య క్షేత్రాలకు, జలపాతాలకు, సహజ వనరులకు కొదవ లేదు. జిల్లాలో సున్నపురాయి, మాంగనీసు నిల్వలు పుష్కలంగా ఉన్నాయి. తెల్ల బంగారంగా పిలుచుకునే పత్తి పంటకు, అలాగే సోయాబీన్ పంటల సాగుకు ఆదిలాబాద్ జిల్లా ప్రసిద్ధి. జిల్లాలో లభించే ఖనిజాలను, పంట దిగుబడులను, పారిశ్రామిక ఉత్పత్తులను వేరే ప్రాంతాలకు ఎగుమతి చేయాలన్నా అలాగే వేరే ప్రాంతాలనుండి వివిధ వస్తు సామగ్రిని ఆదిలాబాద్ జిల్లాకు దిగుమతి చేసుకోవాలన్న సరైన రైలు మార్గం లేకపోవడం ఈ ప్రాంత ఆర్థిక అభివృద్ధికి ఆటంకంగా మారుతుందని ఈ ప్రాంత రైతులు, వ్యాపారులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెరుగైన వైద్య సేవలను పొందలనుకున్నా, అత్యాలంలో ఆసుపత్రులకు కోసం హైదరాబాద్ వెళ్లాలనుకున్న రైళ్లలో కాకుండా బస్సులు, ప్రైవేట్ వాహనాల్లో వెళ్లాల్సి రావడం ఆర్థికంగా పెను భారంగా మారుతుందని ఈ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత మూడు దశాబ్దాలుగా ఆదిలాబాద్-ఆర్మూర్ రైల్వే లైన్ నిర్మాణం చేపట్టాలని ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు, ప్రజలు కోరుతున్నప్పటికి పాలకుల పట్టింపు లేనితనంతో ఆదిలాబాద్ జిల్లా దశాబ్దాలుగా అభివృద్ధికి ఆమడ దూరంలో నిలుస్తోంది. ఆదిలాబాద్ జిల్లా వాసులు గత మూడు దశాబ్దాలుగా కోరుతున్న అదిలాబాద్-ఆర్మూర్ రైల్వే లైన్ నిర్మాణ పురోగతిపై తాజాగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ సమీక్షించారు. ఇప్పటికే సర్వే పనులు పూర్తి కావడంతో డీపీఆర్ (%జమీఖ్‌శ్రీవం ౧ాఠీశీఴవష్‌ =వజూశీఠీ%) ను రూపొందించి తమకు పంపాలని సంబంధిత అధికారులను రైల్వే శాఖ మంత్రి ఆదేశించారని, డీపీఆర్ అందగానే ఆర్థిక అనుమతులన్నీ మంజూరు చేయిస్తానని రైల్వే మంత్రి హామీ ఇచ్చినట్లు ఆయనను కలిసిన ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు చెపుతున్నారు. దీంతో గత దశాబ్దాలుగా ఈ రైల్వే మార్గాన్ని చేపట్టాలని కోరుకుంటున్న ప్రజల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నుండి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు రోడ్డు మార్గంలో సుమారు 300 కిలోమీటర్ల దూరాన్ని సుమారు ఐదు నుండి ఆరు గంటల్లో చేరుకోవచ్చు, అదే రైలు మార్గంలో ఆదిలాబాద్ నుండి మహారాష్ట్ర లోని కిన్వాట్, ముద్కేడ్ కు వెళ్లి తిరిగి తెలంగాణ లోని నిజామాబాద్ మీదుగా హైదరాబాద్ చేరుకోవాలంటే సుమారు 450 కిలోమీటర్లకు పైగా ప్రయాణించాల్సి ఉంటుంది. దీంతో దూరభారంతో పాటు సుమారు ఏడూ నుండి ఎనిమిది గంటల సమయం పడుతుంది. అయితే ఆదిలాబాద్ నుండి హైదరాబాద్ కు బస్ ద్వారా వెళ్తే 500 నుండి 600 రూపాయలు ఖర్చవుతుండగా అదే రైలు లో వెళ్తే కేవలం 150 నుండి 200 రూపాయలు మాత్రమే ఖర్చు అవుతుంది. బస్ ఛార్జీలతో పోలిస్తే రైలు చార్జీలు చాలా తక్కువ ఐనప్పటికీ రోడ్డు మార్గం గుండానే వెళ్ళడానికే ప్రజలు మొగ్గు చూపుతున్నారు కారణం రైలు మార్గంలో వెళ్తే అధిక సమయం తీసుకోవడమే. ఆదిలాబాద్ లో ప్రారంభమైన రైలు మహారాష్ట్ర లోని కిన్వాట్ - శాసర్ కుండ్- హిమాయత్ నగర్-ముదేడ్ ల మీదుగా మళ్ళీ తెలంగాణ లోని బాసర, నిజామాబాద్ ల మీదుగా సికింద్రాబాద్ వెళ్తుంది. దీంతో రోడ్డు మార్గంతో పోల్చినప్పుడు రైలు మార్గంలో అదనంగా సుమారు మూడు గంటల సమయం వృధా అవుతుంది. ఒకవేళ ఆదిలాబాద్ నిర్మల్ ఆర్మూర్ ల మీదుగా రైల్వే లైన్ ఉంటే సుమారు మూడు గంటల సమయం ఆదా అవడమే కాకుండా ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, గుడిహత్నూర్, ఇచ్చోడ, బోథ్, నేరడిగొండ, నిర్మల్, ఆర్మూర్ ప్రాంత ప్రజలకు రైల్వే సేవలు అందుబాటులోకి వస్తాయి. దీంతో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వ్యాపార, వాణిజ్య, విద్యా, వైద్యానికి అవకాశాలు మెరుగుపడతాయని ఈ ప్రాంత ప్రజల ఆశ. ఇప్పటికే ఆర్మూర్ వరకు ఏఉన్న రైల్వే లైన్ కు నిర్మల్ మీదుగా 110 కిలోమీటర్లు దూరంలోని ఆదిలాబాద్ రైల్వే లైన్ ను అనుసంధానం చేయాల్సి ఉంటుంది.

దీని కోసం ఈ ప్రాంత ప్రజలు దశాబ్దాలుగా పోరాటాలు చేస్తున్నప్పటికి పాలకులు పట్టించుకోవడం లేదని ఈ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆదిలాబాద్-ఆర్మూర్ రైల్వే సాధన కమిటీని ఏర్పాటు చేసుకొని రైల్వే లైన్ సాధన కోసం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో శిబిరాన్ని వేసుకొని నిరాహార దీక్షలు సైతం చేశారు. మూడు దశాబ్దాల పాటు సర్వేల పేరుతో కాలయాపన చేసిన కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు రైల్వే లైన్ నిర్మాణం కోసం వేగంగా అడుగులు వేస్తుండటం పట్ల ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**రైల్వే లైన్ ఏర్పాటుతో కలిగే ప్రయోజనాలు**

రైల్వే లైన్ ఏర్పాటుతో ఆర్థికాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, పర్యాటక రంగం అభివృద్ధి వంటి అనేక లాభాలు ఈ ప్రాంతానికి చేకూరుతాయి. రైల్వే మార్గాలు సాధారణంగా రవాణా ఖర్చులను తగ్గించడంతో పాటు సమయాన్ని ఆదా చేస్తాయి. పర్యావరణానికి సైతం మేలు చేస్తాయి. సరుకు రవాణాకు చౌకైన మార్గాలుగా రైల్వేలు ఉపయోగపడతాయి. రైల్వే లైన్ ల నిర్మాణం, మరియు నిర్వహణ వలన కొత్త ఉద్యోగాలు సృష్టించబడతాయి. రైల్వే మార్గం ఏర్పాటుతో ఈ మార్గం వెంబడి ఉన్న పర్యాటక ప్రాంతాల అభివృద్ధి జరుగుతుంది. హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర పర్యాటక సంబంధిత వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. రైల్వేలు రహదారి రద్దీని తగ్గిస్తాయి.

## భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




సత్యమేవ జయతే న్యూస్/ కొడిపల్లికొడిపల్లి మండల ప్రజలందరికీ గత మూడు రోజుల్లో కురుస్తున్న వర్షాలు మరల మూడు రోజుల వరకు ఇలాగే కొనసాగుతాయని వాతావరణ శాఖ తెలియజేసినందున కొడిపల్లి మండల ప్రజలందరూ తప్పనిసరిగా ఈ జాగ్రత్తలు పాటించండి మన మండలంలోని గ్రామాలలో ఎవరి ఇండ్లు అయినా శిథిలావస్థలో ఉంటే వాటిని విడిచి సురక్షితమైన ఇండ్లలోకి వెళ్ళాలి వర్షాలు పడే సమయంలో కరెంట్ స్తంభాలకు దూరంగా ఉండాలి మరియు బోరు మోటర్ వద్దకు వెళ్లేవారు తగిన జాగ్రత్తలు తీసుకొని ఫోర్ మోటర్ ని ఆన్ చేయాలి అలాగే మన గ్రామాల్లో చెరువులు కుంటల్లో గుంతలు ఉన్నందున చెరువుల కుంటల్లో చేపలు పట్టడానికి వెళ్లకూడదుఅలాగే చిన్న పిల్లలను చెరువులో కుంటలు లోతట్టు ప్రాంతాల వద్దకు పంపకూడదు మన ఇళ్లలో గోడలు తడిగా ఒక్కోసారి గోడలకు కరెంటు అచ్చే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అలాగే మన ఇళ్లలో కరెంటు వైర్లు తెగిపోయినట్లు ఉన్నవి లేదా అతికించి ఉన్న వైర్లను తీసివేసి కొత్తవి ఏర్పాటు చేసుకోవాలిఎట్టి వర్షాల సమయంలో వాగులు వంతెనలపై నుండి మీరు ప్రవహించే అవకాశం ఉన్నందున అట్టివంతెనలు దాటకుండా చూసుకోవాలి మరియు బైక్ పైన వెళ్లేవారు వర్షాల వల్ల రోడ్లు తడిగాయి స్కిడ్ అయ్యి పడిపోయే ప్రమాదం ఉంది కావున బైక్లను నెమ్మదిగా నడపాలిఏదైనా అత్యవసర సహాయం కొరకు 100 నెంబర్ కి సమాచారం ఇవ్వాలని కొడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు.

## జవాన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆదిలాబాద్ జిల్లా ఎం. పి నగేష్



ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ( సత్యమేవ జయతే న్యూస్ )కొర్డిరోజుల క్రితం అస్సాం రాష్ట్రం లో జరిగిన 20 కిలోమీటర్ల పరుగు లో భాగంగా వీర మరణం పొందిన అస్సాం రైఫిల్ విభాగని కి చెందిన జవాన్ నాలావుల ఆకాష్ కుటుంబ సభ్యులను ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆకాష్ చిత్ర పటానికి పూల తో నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు మృతి కి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లా వెళ్లాలా ఆదుకుంటామని తమ కుటుంబానికి ఏదైనా సమస్య ఉంటే తమ వద్దకు చెప్పాలని అదేవిధంగా ఆకాష్ కు సంబంధించిన అన్ని వివరాలు తెలుసుకొని కేంద్రం లో చర్చిస్తానని వారికి తగిన న్యాయం చేకూరేలా చేస్తానని హామీ ఇచ్చారు. వెంటనే ఆకాష్ కు సంబంధినా పూర్తి సమాచారం పంపాలని కార్యకర్తలకు సూచించారు. వారి వెంట మండల నాయకులు మాజీ జడ్పీటీసి కొత్త శంకర్, అల్లా గణేష్, నానం రమణ, న్యాయవాది ఎట్లం రాములు, మాజీ సర్పంచ్లు అల్లం రాజు, కుర్మే నరస్నా లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ మురళి, రాజేశ్వర్, , శ్రీనివాస్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి రమణ రెడ్డి, భూషణ్, భీంరావ్, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ఎరువులను అమ్మితే కఠిన చర్యలు.




### రైతులకు అందుబాటులో ఇబ్బందులు లేకుండా ఎరువులను అందించాలి.. ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి డా. శరత్




సత్యమేవ జయతే/హత్నూరా: జిల్లాలో రైతులకు ఎరువులను అధిక ధరలకు అమ్మితే, కల్తీ ఎరువులను సరఫరా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి,ప్రభుత్వ గిరిజన సంక్షేమ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి డా.శరత్ హెచ్చరించారు. సంగారెడ్డి నుండి మెదక్ వెళుతున్న మార్గమధ్యంలోని హత్నూర మండలం దౌల్తాబాద్ పట్టణంలోని మాచేట్టి చంద్రయ్య ఫర్టిలైజర్ ఎరువుల విత్తనాల డీలర్ యజమాని దుకాణంలో అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించారు. ఎరువుల షాపులోని లైసెన్సు. స్టాక్, రిజిస్టర్, బిల్ రిజిస్టర్, యూరియా, డి ఏ పి, ఇతర పురుగుల మందులు ఫర్టిలైజర్ స్టాక్ ను, సీడ్స్ డీలర్స్ పక్కగా మెయింటైన్స్ చేయాలన్నారు, ఫర్టిలైజర్ యజమానులు రైతులకు ఎరువులు అమ్మకాలపై రిజిస్టర్ స్టాక్ బోర్డ్ ను మరియు ఈపాస్ మిషన్ ద్వారా రైతులకు ఎరువులు విత్తనాలు అమ్మకాలపై సరిగా ఉన్నాయా లేవని తనిఖీలు చేశారు. అదేవిధంగా ఫర్టిలైజర్ యజమానులకు రోజువారీ ఎరువుల స్టాక్. మరియు ధరల పట్టికను నోటీస్ బోర్డ్ పై ఉండే విధంగా చూడాలని సూచించారు, రైతులకు ఇబ్బందులు లేకుండా ఎరువులు అందుబాటులో ఉండే విధంగా ఫర్టిలైజర్ యజమానులకు వ్యవసాయ అధికారులకు సూచించారు. ఆయన వెంట జిల్లా వ్యవసాయ అధికారి, శివ ప్రసాద్. డివిజన్ వ్యవసాయ అధికారి రమాదేవి. మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్. దౌల్తాబాద్ పంచాయతీ అధికారి మాజార్ అలీ. తదితరులున్నారు.

## సంగారెడ్డి జిల్లా ప్రజలు ప్రయాణించే కొత్త బస్టాండ్ అంటే ఇంత నిర్లక్ష్యమా...



సత్యమేవ జయతే – సంగారెడ్డిసంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా ఆర్టీసీ కొత్త బస్టాండ్ ఆవరణలో సమస్యలతో ,మరుగుదొడ్లు దుర్వాసనా వస్తున్న పట్టించుకోని ఆర్టీసీ అధికారులు సంగారెడ్డి జిల్లా ఆర్టీసీ బస్టాండ్ లో సమస్యల గురించి ఎన్ఐఎఫ్ జిల్లా కార్యదర్శి కన్న సాయి మాట్లాడుతూ జిల్లా కేంద్రమైనటువంటి కొత్త బస్టాండ్ లో ఇలాంటి దుస్థితి హెల్త్ మినిస్టర్ ఇలాకలో ఉన్నటువంటి పరిస్థితి ఇంతేనా కనీసం ప్రజల యోగ క్షేమాలు బస్టాండ్ లో ఎలా ఉంది ఎలా ప్రయాణం చేస్తున్నారు , అన్ని సౌకర్యాలు వాళ్ళకు ఉన్నాయా లేవా మరియు కనీసం ప్రయాణికులు వెళ్లి వస్తున్న వారి అత్యవసర కాలకృత్యాలను తీర్చుకునే విధంగా ఎలాంటి సౌకర్యాలు లేవు ఉన్నట్టే ఉంది పరిస్థితి దుర్వాసనతో , అలాగే మంచినీటి సదుపాయం కూడా లేకపోవడం దురదృష్టకరం క్యాంటీన్ ఉన్న అది లేనట్టే ఉంది సరైన ఫుడ్ అందించకపోవడం క్యాంటీన్లో పరిశుభ్రత లేకపోవడం ఇప్పుడు వర్షాకాలం కనీసం ప్రయాణికులు కూర్చుందాం అన్న వాళ్ళు వెయిట్ చేద్దాం అన్న ప్లేస్ సరిపోకపోవడం ఇకనైనా డిపో మేనేజర్ వారి సమస్యలు తెలుసుకొని ప్రజల సమస్యలు ఇవి నా సమస్యలే నేను కూడా ఇందులో ఒక్కడినే అనుకోని చేస్తేనే ఆరోగ్యకరంగా ఉంటారని అవసరమయ్యే విధంగా ఉండాలని వారి సమస్యలు వీలైన తొందర్లో పరిష్కించాలని అన్నారు ఆర్టీసీ యాజమాన్యం వెంటనే స్పందించకపోతే రాష్ట్రస్థాయిలో ప్రజలతో కలిసి ఆందోళన చేయబడతాం...

## కొత్త రేషన్ కార్డుదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల వర్తింపు.. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



సత్యమేవ జయతే – కరీంనగర్ కరీంనగర్ : ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన రేషన్ కార్డు లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, పెన్షన్ మంజూరు వంటి సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నట్లు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. పెగడపల్లి మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్లో మండలంలోని రేషన్ కార్డు లబ్ధిదారులకు కలెక్టర్ సత్యప్రసాద్‌తో కలిసి మంత్రి ప్రొసిడింగ్ పత్రాలు, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, రేషన్ కార్డు మంజూరైన వారికి వెంట వెంటనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. నియోజక వర్గ ప్రజలకు ఎల్లవేలలా అందుబాటులో ఉంటూ ప్రజలకు పూర్తి స్థాయిలో సేవలు అందిస్తానని, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి లక్ష్మణ్‌కుమార్ వివరించారు. కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ, జిల్లాలో రేషన్ కార్డుల కోసం 40 వేల దరఖాస్తుల రాగా, ఇప్పటి వరకు 35 వేల కార్డులు మంజూరు చేసినట్లు వివరించారు. పెగడపల్లి మండలానికి సంబందించి 1630 దరఖస్తులు రాగా, ఇప్పటి వరకు 1080 కార్డులు మంజూరు చేశామని, అర్హులకు త్వరలోనే మంజూరు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూధన్ గౌడ్, డీఆర్డీవో రఘువరన్, అడిషనల్ పీడీ సునీత, తహసీల్దార్ రవీందర్, ఎంపీడివో శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములగౌడ్, విండో చైర్మన్ భాస్కర్రెడ్డి, వైస్ చైర్మన్ సత్తిరెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్, ఏపీఎం సమత, నాయకులు శోభారాణి, శ్రీనివాస్, మల్లారెడ్డి, తిరుపతి, కిషన్, బాస్కర్, ప్రశాంత్, స్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ మల్లారెడ్డి, రాష్ట్ర ఓబీసీ మోర్చా నందనం దివాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి విగ్నేష్, గిరివర్ధన్, భరత్ సింహ రెడ్డి,కన్వీనర్ శేఖర్ యాదవ్,కార్పొరేటర్ శేషగిరి, డివిజన్ అధ్యక్షులు కేశవ్,మణికంత, రాజేష్, కృష్ణారెడ్డి, ప్రసాద్, ప్రశాంత్, సిద్దార్థ భీమ్ రాజు,గజానంద్, శ్రీరాములు, రమేష్, శ్రీనివాస్ బలరాం, మరియు మహిళా నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు..

### రామగుండంలో ప్రొటోకాల్ జాడేది..?.. 47వ డివిజన్ లో అధికారులు లేకుండానే యూజీడీ పనుల ప్రారంభం



సత్యమేవ జయతే – కరీంనగర్ కరీంనగర్ : రామగుండం నగర పాలక సంస్థలో అధికార పార్టీ నాయకులే ప్రొటోకాల్ పాటించడం లేదన్న విమర్శలు వెల్లువెత్తాయి. టీయూఎఫ్ఐడీసీ ద్వారా కార్పొరేషన్ పరిధిలో సుమారు రూ. 2 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) పనులు మంజూరయ్యాయి. ఈ క్రమంలో శనివారం నగరంలోని 47వ డివిజన్ (పూర్వ 26వ డివిజన్) శ్రీ దుర్గా కాలనీలో ప్రధాన రోడ్డు నుంచి ఆర్కే గార్డెన్ కల్వర్టు వరకు యూజీడీ పనులను కాంగ్రెస్ పార్టీకి చెందిన ద్వితీయ శ్రేణి నాయకులు కొబ్బరికాయలు కొట్టి భూమిపూజ చేయడంపై విమర్శలు తలెత్తాయి. అక్కడితో ఆగకుండా భూమిపూజ చేసిన చిత్రాలను సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో స్థానికులను నివ్వెరపరిచింది.

ఏ హెూదాలో భూమిపూజ చేస్తున్నారని పలువురు ప్రశ్నించారు. నగర పాలక సంస్థ నిధులతో చేపట్టబోయే భూగర్భ డ్రైనేజీ పనులను అధికారులు గానీ, స్థానిక ఎమ్మెల్యే గానీ అధికారికంగా భూమిపూజ చేయడం అనేది ఆనవాయితీ. కానీ, శనివారం నగర పాలక సంస్థ కమిషనర్ గానీ, ఇంజనీరింగ్ విభాగం అధికారులు గానీ లేకుండానే 47వ డివిజన్ లో యూజీడీ పనులకు భూమిపూజ చేసి జేసీబీతో ప్రారంభించారు. అక్కడ రోడ్డు కూడా కొద్దిగా డ్యామేజీ కలిగింది. గతంలో ఎన్టీపీసీ కృష్ణానగర్ లో రోడ్డుకు ఓ కాంట్రాక్టర్ డ్యామేజీ కలిగించాడని అతనిపై కేసు కూడా నమోదు చేయించారు. మరి 47వ డివిజన్లో అలాంటి నిబంధనలు వర్తించవా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. కాగా, ఈ విషయమై నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారిని వివరణ కోరగా, ఆ డివిజన్ లో యూజీడీ పనుల ప్రారంభంకు తమకు ఏలాంటి సంబంధం లేదనీ, మున్సిపల్ నుంచి వారికి ఏలాంటి ఆదేశాలు కూడా ఇవ్వలేదని స్పష్టం చేశారు.

## సంగారెడ్డి జిల్లా ప్రజలు ప్రయాణించే కొత్త బస్టాండ్ అంటే ఇంత నిర్లక్ష్యమా...

సత్యమేవ జయతే – సంగారెడ్డిసంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా ఆర్టీసీ కొత్త బస్టాండ్ ఆవరణలో సమస్యలతో ,మరుగుదొడ్లు దుర్వాసనా వస్తున్న పట్టించుకోని ఆర్టీసీ అధికారులు
సంగారెడ్డి జిల్లా ఆర్టీసీ బస్టాండ్ లో సమస్యల గురించి ఎన్ఐఎఫ్ జిల్లా కార్యదర్శి కన్న సాయి మాట్లాడుతూ జిల్లా కేంద్రమైనటువంటి కొత్త బస్టాండ్ లో ఇలాంటి దుస్థితి హెల్త్ మినిస్టర్ ఇలాకలో ఉన్నటువంటి పరిస్థితి ఇంతేనా కనీసం ప్రజల యోగ క్షేమాలు బస్టాండ్ లో ఎలా ఉంది ఎలా ప్రయాణం చేస్తున్నారు , అన్ని సౌకర్యాలు వాళ్ళకు ఉన్నాయా లేవా మరియు కనీసం ప్రయాణికులు వెళ్లి వస్తున్న వారి అత్యవసర కాలకృత్యాలను తీర్చుకునే విధంగా ఎలాంటి సౌకర్యాలు లేవు ఉన్నట్టే ఉంది పరిస్థితి దుర్వాసనతో , అలాగే మంచినీటి సదుపాయం కూడా లేకపోవడం దురదృష్టకరం క్యాంటీన్ ఉన్న అది లేనట్టే ఉంది సరైన ఫుడ్ అందించకపోవడం క్యాంటీన్లో పరిశుభ్రత లేకపోవడం ఇప్పుడు వర్షాకాలం కనీసం ప్రయాణికులు కూర్చుందాం అన్న వాళ్ళు వెయిట్ చేద్దాం అన్న ప్లేస్ సరిపోకపోవడం ఇకనైనా డిపో మేనేజర్ వారి సమస్యలు తెలుసుకొని ప్రజల సమస్యలు ఇవి నా సమస్యలే నేను కూడా



ఇందులో ఒక్కడినే అనుకోని చేస్తేనే ఆరోగ్యకరంగా ఉంటారని అవసరమయ్యే విధంగా ఉండాలని వారి సమస్యలు వీలైన తొందర్లో పరిష్కించాలని అన్నారు ఆర్టీసీ యాజమాన్యం వెంటనే స్పందించకపోతే రాష్ట్రస్థాయిలో ప్రజలతో కలిసి ఆందోళన చేయబడతాం...

## సామాజిక అంశాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

సత్యమేవ జయతే – జగిత్యాల

జగిత్యాల : సామాజిక అంశాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ట్రాఫిక్ ఎస్సై గౌతమ్ సూచించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆలోచన మేరకు ఆయన మోడల్ స్కూల్‌లో శనివారం పోలీస్ పాఠశాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చట్టాలు, సైబర్ నేరాలు, వ్యసనాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గౌతమ్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాల నివారణ, గంజాయి వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థుల్లో చిన్నప్పటి నుండే అవగాహన పెంపొందిస్తే, రాబోయే రోజుల్లో బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు.

పిల్లలకు సమాజం లో జరిగే సామాజిక అంశాలపై సరైన అవగాహన కల్పిస్తే, రేపటి సమాజం మరింత భద్రమవుతుందనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ట్రాఫిక్ నియమాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు సురక్షిత ప్రయాణ పద్ధతులు, రోడ్డు పై ఎలా సురక్షితంగా నడవాలి, రోడ్డు దాటేటపుడు పాటించాల్సిన నియమాలు, సైకిల్ నడిపేటప్పుడు, కుటుంబ సభ్యులతో కార్, బస్సుల్లో ప్రయాణించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, హెల్మెట్, సీటుబెల్ట్ వాడక ప్రాముఖ్యత,



రోడ్ల పై మొబైల్ వాడకం వల్ల జరిగే ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు జరిగినపుడు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలు అవగాహన కల్పించినట్లు చెప్పారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ సైబర్ నేరానికి గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి సమాచారమివ్వాలని అవగాహన కల్పించారు. ప్రస్తుత%శీ% డిజిటల్ అరెస్ట్ , జాబ్ ఫ్రాడ్ , సైబర్ స్లావేరి, సైబర్ స్టకింగ్, ఎపికే ఫైల్స్ ఓపెన్ చేయొద్దని, వాటివల్ల జరిగే మోసాలు ఎక్కువగా ఉన్నాయని, వీటి పైన జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సోషల్‌మీడియాపై జాగ్రత్తగా ఉంటూ కెరీర్‌పై దృష్టిపెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమాల ద్వారా నేర్చుకున్న విషయాలను తమ తల్లిదండ్రులకు ఇంటి దగ్గర ఉన్న చుట్టుపక్కల వారికి వివరించి రోడ్డు ప్రమాదాలు నివారించడానికి వారియర్స్ గా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరుంధతి, ట్రాఫిక్ సిబ్బంది సంతోష్, లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకుల పాఠశాలలో మాక్ ఎన్నికలు







### ఎన్నికల్లోఆరుగురు విద్యార్థులు పోటీ

### 147 ఓట్ల మెజార్టీతో గెలుపొందిన విద్యార్థి సుల్తాన్ అహ్మద్

సత్యమేవ జయతే/నర్సాపూర్: మున్సిపల్ పట్టణంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలుర(1) పాఠశాలలో పాఠశాల విద్యార్థి నాయకులు సహాయ నాయకులకు మాక్ పద్ధతిలో అట్టహాసంగా ఎన్నికలు నిర్వహించబడ్డాయి. పాఠశాలలో ఈ మాక్ ఎన్నికలు నిజమైన ఎన్నికల వాతావరణాన్ని తలపించేలా కొనసాగాయి.

ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఎన్నికల సిబ్బంది పాత్రను నిర్వహించటం విశేషం. పాఠశాల విద్యార్థి నాయకుడి బరిలో ఆరుగురు విద్యార్థులు పోటీ పడగా. అందులో 10వ. తరగతి విద్యార్థి సుల్తాన్ అహ్మద్ 147 ఓట్లు మెజారిటీతో పాఠశాల విద్యార్థి నాయకుడిగా గెలుపొందాడు. మరో విద్యార్థి జ్ఞానేశ్వర్ 107 ఓట్లతో సహాయ విద్యార్థి నాయకుడిగా ఎన్నికయ్యాడు. మెదక్ జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి జెమ్లా నాయక్. నర్సాపూర్ మైనారిటీ పాఠశాల1 ప్రిన్సిపల్ నసీమా షేక్ తో పాటు వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ మాక్ ఎన్నికలను సోషల్ ఉపాధ్యాయురాలు కె.రజని అధ్యక్షతన విజయవంతంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి జెమ్లా నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అన్ని విధాల వసతులతో పాటు అద్భుతమైన విద్యను మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడమే కాకుండా, పాఠశాల సిబ్బందిని అభినందించారు. ప్రజాస్వామ్య విలువలను నేర్పే విధంగా విద్యార్థులలో సామాజిక చైతన్యం కలిగించేలా చేయాలని సూచించారు. ఈ మాక్ ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో. పాఠశాల అధ్యాపకులు విద్యార్థులు. తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ సాయంతో లండన్ నుంచి స్వగ్రామానికి చేరిన నవీన్ మృతదేహం

సత్యమేవ జయతే – మహబూబాబాద్

మహబూబాబాద్ : ఉన్నత చదువుల కోసం లండన్ వెళ్లి అక్కడే ఆత్మహత్యకు పాల్పడిన నవీన్ మృతదేహం స్వగ్రామానికి చేరుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహాయంతో ఇవాళ ఇంటికి తీసుకొచ్చారు.

మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మునగలవీడు గ్రామానికి చెందిన నల్లాని భీంరావు కుమారుడు నల్లాని నవీన్ కుమార్ (29) ఉన్నత చదువుల కోసం కొంతకాలం కిందట లండన్ వెళ్లాడు. అయితే కొన్ని మనస్పర్థల కారణంగా తీవ్ర మనస్తాపానికి గురైన నవీన్.. ఈ నెల 3వ తేదీన లండన్‌లో ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే నవీన్ మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడంలో కుటుంబసభ్యులు తీవ్ర ఇబ్బందులు



ఎదుర్కొన్నారు. విదేశం నుండి స్వదేశానికి మృతదేహాన్ని తీసుకురావడం ఎంతో ఖర్చుతో కూడుకున్నది. కుటుంబం ఆర్థికంగా వెనుకబడిన నేపథ్యంలో ఈ విషయాన్ని వుసిరికపల్లి వాసుదేవరావు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారికి తెలియజేశారు. వెంటనే స్పందించిన కేటీఆర్, లండన్ బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ సెల్, అక్కడి ఇండియన్ ఎంబసీ అధికారులతో సంప్రదించి, అవసరమైన సాంకేతిక, ఆర్థిక సహాయంతో మృతదేహాన్ని భారత్‌కు తరలించే ఏర్పాట్లు చేయించారు. దీంతో ఇవాళ నవీన్ మృతదేహం స్వగ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా మునగలవీడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నల్లాని శోభ పాపారావు, మాజీ సర్పంచ్ నల్లాని నవీన్ తదితరులు కూడా సహకారం అందించారు. కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కేటీఆర్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# బీజేపీ లీగల్ సెల్ శివానంద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు




సత్యమేవ జయతే, జూలై 26, కుత్బుల్లాపూర్ ప్రతినిధి: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ లీగల్ సెల్ శివానంద్ మడపాటి జన్మదినం సందర్భంగా శనివారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్ర శివానందను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లారెడ్డి, రాష్ట్ర ఓబీసీ మోర్చా నందనం దివాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి విగ్నేష్, గిరివర్ధన్, భరత్ సింహ రెడ్డి,కన్వీనర్ శేఖర్ యాదవ్,కార్పొరేటర్ శేషగిరి, డివిజన్ అధ్యక్షులు కేశవ్,మణికంఠ, రాజేష్, కృష్ణారెడ్డి, ప్రసాద్, ప్రశాంత్, సిద్దార్థ భీమ్ రాజు,గజానంద్, శ్రీరాములు, రమేష్, శ్రీనివాస్ బలరాం, మరియు మహిళా నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు..

## పీహెచ్‌సీలలో డీపీటీ వ్యాక్సిన్ కొరత

**- నెల రోజులుగా అందుబాటులో లేని డీపీటీ వ్యాక్సిన్**

**- సబ్ సెంటర్ల చుట్టూ తిరుగుతున్న చిన్నారులు, తల్లిదండ్రులు**




సత్యమేవ జయతే - నల్గొండ నల్గొండ : గత నెల రోజులుగా వ్యాక్సిన్ కొరతతో అంగన్‌వాడీ సెంటర్లు, సబ్ సెంటర్ల చుట్టూ చిన్నారులు, తల్లిదండ్రులు తిరుగుతున్నారు. ఐదు సంవత్సరాలు పైబడిన చిన్నారులకు డీపీటీ ( డిఫ్తీరియా, పెర్టుస్సిస్ టెటానస్ ) అనే వ్యాక్సిన్ వేయాల్సి ఉన్నా గత నెల రోజులుగా వ్యాక్సిన్ కొరత కారణంగా టీకాను వైద్యులు అందించలేకపోతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఈ వ్యాక్సిన్ కొరత ఉన్నదని, సెంటర్లలో స్టాక్ లేనందున ఆరోగ్య కేంద్రాల్లో చిన్నారులకు టీకా వేయలేకపోతున్నామని ఆశా కార్యకర్తలు, ఏ ఎన్.ఎం లు తెలిపారు. కాగా వ్యాక్సిన్ అందుబాటులో ఉన్నది లేనిది సరైన సమాచారం లేక తల్లిదండ్రులు తమ పిల్లలను బడి మానిపించి సబ్ సెంటర్ల చుట్టూ తిరుగుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వ్యాక్సిన్ ఏర్పాటు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# గుట్ట పీహెచ్‌సీ సిబ్బంది తీరుపై కలెక్టర్ హనుమంతరావు సీరియస్



సత్యమేవ జయతే - యాదగిరిగుట్ట యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట పీహెచ్‌సీలో పనిచేసే వైద్య సిబ్బంది తీరుపై కలెక్టర్ హనుమంతరావు సీరియస్ అయ్యారు. ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండానే విధులకు గైర్హాజరైన ఉద్యోగులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. శనివారం పట్టణంలోని ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది రిజిస్టర్‌ను పరిశీలించారు. విధులకు సిబ్బంది హాజరవుతున్నారా, ఎంత మంది ఫీల్డ్‌లో ఉన్నారని ఆరా తీశారు.
ఈ క్రమంలో విధులకు హాజరు కాని సీనియర్ అసిస్టెంట్ వంశీ దీపక్, ల్యాబ్ టెక్నిషియన్ సుగుణ రాజుకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. సెలవులో వెళ్లిన సిబ్బంది తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. హాజరు రిజిస్టర్ క్రమశిక్షణ పద్ధతిని పాటించాలన్నారు. వైద్య సేవలకు వచ్చే రోగులకు పరీక్షలు నిర్వహించి మెరుగైన చికిత్స అందజేయాలన్నారు. వానాకాలం సీజన్ సందర్భంగా వైద్యులు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డిపై వీణవంక పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు



సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై నిరాధారమైన అరోపణలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డిపై కేసు నమోదు చేయాలని బీఆర్ఎస్ మండల నాయకులు ఎస్ఐ ఆవుల తిరుపతికి ఫిర్యాదు చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ తిరుపతికి శనివారం బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సీఎం రేవంత్రెడ్డి మీడియా సమావేశాలు, పబ్లిక్ ప్లాట్ఫామ్స్ కేటీఆర్‌పై చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, ప్రత్యేకంగా హీరోయిన్ల ఫోన్ ట్యాపింగ్ చేశారనే అసత్య వ్యాఖ్యలు పరువునష్టం కలిగించే విధంగా ఉన్నాయని మండిపడ్డారు.
రాజకీయపరమైన విమర్శలకన్నా వ్యక్తిగత జీవితంపై దాడి చేయడమేనని తెలిపారు. నిరాధారమైన ఆరోపణల వల్ల కేటీఆర్ ప్రతిష్ట దెబ్బతినడమే కాకుండా పార్టీ కార్యకర్తల్లో ఆందోళన నెలకొంటుందని, మహిళల ఆత్మాభిమానాన్ని కూడా దెబ్బతీసేవిధంగా ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అయిఉండి ఇలా బాధ్యతారహితంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య విలువలకు వ్యతిరేఖంగా ఉందని, ఈ విషయంపై విచారణ జరిపి సీఎం రేవంత్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, మాజీ జడ్పీటీసీ మాడ వనమాల-సాధవరెడ్డి, సింగిల్విండో చైర్మన్ మావురపు విజయభాస్కర్రెడ్డి, వైస్‌ఎంపీపీ రాయిశెట్టి లత-శ్రీనివాస్, వీణవంక గ్రామశాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి మహేశ్, నాయకులు కనకం అనిల్, దాసారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్టోరేజ్ నిల్ ఫ్లడ్ ఫుల్

**స్టోరేజ్ నిల్ ఫ్లడ్ ఫుల్**

**- పాలకుల నిర్లక్ష్యం.. ప్రజలకు శాపం**

**- జూరాలకు వరద వచ్చినా ఫలితం శూన్యం**

**- వచ్చిన నీళ్లు వచ్చినట్లు దిగువకు విడుదల**

**- ఇప్పటి వరకు 275 టీఎంసీలు రాక**

**- వినియోగం మాత్రం 10.65 టీఎంసీలే..**

**- అధికారుల ఉదాసీనతపై రైతుల ఆగ్రహం**



సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల్ జోగులాంబ గద్వాల్ : అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నచందంగా.. జూరాలకు వరద ఉధృతంగా వచ్చినా వాటిని నిల్వ చేసుకోలేని దుస్థితి నెలకొన్నది. పాలకుల నిర్లక్ష్యం.. అధికారుల ఉదాసీనత వెరసి రైతులకు శాపంగా మారింది. వర్షాకాలం ప్రారంభమైందంటే ఎగువ నుంచి జూరాలకు వరద వచ్చి చేరుతున్నది. కాగా, వచ్చిన నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోలేని పరిస్థితి నెలకొన్నది. గతంలో పాలించిన టీడీపీ, కాంగ్రెస్ పాలకుల నిర్లక్ష్యం కారణంగా కండ్ల ముందే వందల కొద్దీ టీఎంసీల నీరు దిగువకు వెళ్తుంటే ఏమీ చేయలేని పరిస్థితి నెలకొన్నది.
వరద వచ్చిన సమయంలోనైనా ఉన్న రిజర్వాయర్లను నీటితో నింపడంతోపాటు కాల్వల ద్వారా చెరువులను నింపితే రెండో పంటకు నీరు తీసుకునే అవకాశం ఉంది. కానీ ఆ దిశగా పాలకులు, అధికారులు కృషి చేయడం లేదు. జూరాల ప్రాజెక్టు ప్రారంభమై నేటికి 29సంవత్సరాలు
కావస్తున్నా పాలకుల నిర్లక్ష్యం కారణంగా జూరాల ప్రాజెక్టు పరిధిలో ఇప్పటికీ పూర్తి స్థాయిలో కాల్వల నిర్మాణం చేపట్టలేదు. పిల్ల కాల్వలు అస్త వ్యస్తంగా ఉండడంతో అను కున్న ఆయకట్టుకు నీటిని విడుదల చేయలేని పరిస్థితి నెల కొన్నది.
- ప్రాజెక్టు సాగునీటి సామర్థ్యం..
ప్రాజెక్టు ద్వారా సుమారు లక్షా 20వేల ఎకరాలకు సాగునీరు అందుతున్నది. ప్రాజెక్టుకు రెండు ప్రధాన కాల్వలను ఏర్పాటు చేశారు. కుడి కాల్వను సోమనాద్రి కాల్వగా పిలుస్తారు. ఈ కాల్వ సుమారు 51 కిలోమీటర్లు ప్రవహించి గద్వాల, అలంపూర్ నియోజకవర్గంలోని 37,700 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నది. ఈ ప్రాజెక్టు ఎడమ కాల్వ ద్వారా ఆత్మకూర్, వనపర్తి, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్ నియోజకవర్గాల్లోని 64,500 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నది.
ఈ ప్రాజెక్టు ఉమ్మడి పాలమూరు జిల్లాకు వరప్రదాయినిగా పిలుస్తారు. ఇంతటి ప్రాధాన్యత సంతరించుకున్న ప్రాజెక్టు ప్రస్తుతం నిర్లక్ష్యానికి గురవుతున్నది. ప్రాజెక్టు గేట్లు ఎత్తే రోప్‌లు తెగిపోవడం, ప్రాజెక్టులో షిల్ట్ పేరుకపోవడం వల్ల 11టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉన్నా ఈ ప్రాజెక్టులో ప్రస్తుతం 9.657 టీఎంసీల నీటిని మాత్రమే నిల్వ చేసుకునే పరిస్థితి నెలకొన్నది. ఈ ప్రాజెక్టు మరమ్మత్తుల కోసం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు అన్ని అరకొర నిధులు విడుదల చేయడం వల్ల ప్రాజెక్టు పెండింగ్ పనులు పూర్తి స్థాయిలో చేయడం లేదు.
- అదనపు రిజర్వాయర్లు అవసరం..
ఉమ్మడి పాలమూరు జిల్లా సస్యశ్యామలంగా ఉండాలంటే జూరాల ప్రాజెక్టు కింద అదనపు రిజర్వాయర్ల నిర్మాణం తప్పనిసరిగా మేధావులు అభిప్రాయపడుతున్నారు. వర్షాభావ పరిస్థితులు నెలకొన్న సమయంలో ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలతోపాటు రైతులు, సాగు, తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్నది. వర్షాభావ పరిస్థితుల నుంచి ఉపశమనం కలగాలంటే ఈ ప్రా జెక్టు పరిధిలో అదనపు రిజర్వాయర్లు తప్పనిసరిగా నిర్మా ణం చేయాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా పాలకులు ప్రయత్నాలు చేస్తే ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలు, రైతులకు ఎటువంటి సాగు,తాగు నీటికి ఢోకా ఉండదు.
- వినియోగించుకున్నది 10.65 టీఎంసీలు..
ఈ ఏడాది ముందస్తుగానే ఎగువన వర్షాలు కురువడంతో జూరాల ప్రాజెక్టుకు ముందుగానే వరద ప్రారంభమైంది. జూరాల ప్రాజెక్టుకు మే చివరి వారంలో వరదలు ప్రా రంభం కాగా, ఇప్పటి వరకు 275 టీఎంసీల వరద వచ్చింది. అందులో మనం వినియోగించుకున్న నీరు కేవ లం 10.65 టీఎంసీలు మాత్రమే. జూరాల ప్రాజెక్టు బ్యా క్ వాటర్ ద్వారా నెట్టెంపాడ్ ప్రాజెక్టు రూపొందించి, దీని కింద గుడ్డెందొడ్డి లిఫ్ట్‌తోపాటు ఆరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు ఏర్పాటు చేసినా వాటిని ఇప్పటి వరకు నింపుకొనే ప్రయత్నం మన పాలకులు, అధికారులు చేయలేదు.
దీంతో వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు విడుదల చేస్తున్నారు. నెట్టెంపాడ్ కాల్వకు 2.71 టీఎంసీలు, బీమా లిఫ్ట్-1, లిఫ్ట్-2కు 2.42 టీఎంసీలు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టుకు 1.29టీఎంసీలు, జూరాల ప్ర ధాన కుడికాల్వకు 1.06 టీఎంసీలు, ఎడ మ కాల్వ ద్వారా 1.87 టీఎంసీలు, విద్యుత్ ఉ త్పత్తికి 1.096 టీఎంసీల నీటిని మాత్రమే వినియోగించుకున్నట్లు అధికారులు చెప్పిన లెక్కల ద్వారా తెలుస్తున్నది. గేట్ల ద్వారా మొత్తం దిగువకు 255.36 టీఎంసీల నీటిని దిగువకు విడుదల చేసినట్లు అధికారుల ద్వారా తెలిసింది.
- కాల్వల ఎత్తు కాగితాలకే పరిమితం..
జూరాల కుడి, ఎడమ కాల్వల ఎత్తు పెంచితే ఎక్కువ ఆయకట్టుకు నీరు ఇవ్వడానికి అవకాశం ఉంటు ంది. అయితే ఈ ప్రతిపాదనను 2010లో అప్పటి ఇరిగేషన్ అధికారులు ప్రభుత్వం ఎదుట ప్రతిపాదన పెడితే ఇప్పటి వరకు ఎటువంటి స్పందన లేదు. కా ల్వల ఎత్తు పెంచితే చివరి ఆయ కట్టు వరకు ఎటువంటి ఇబ్బం దులు లేకుండా నీరు ఇవ్వొచ్చని అధికారులు ప్రతిపాదన చేసినట్లు తెలిసింది. జూరాల కాల్వల ఎత్తు పెంచితే ఎక్కువ ఆయ కట్టుకు నీరు ఇవ్వడానికి అవకాశం ఉన్నది.

# కొడంగల్ ప్రాజెక్టు నిర్వాసితుల ధర్నా.. భూ పరిహారంపై రైతుల మండిపాటు




సత్యమేవ జయతే - మహబూబానగర్
మహబూబానగర్ : నారాయణపేట %-% కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని భూ నిర్వాసితుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు జి. వెంకట్రామారెడ్డి ఆరోపించారు. నిర్వాసితుల సంఘం జిల్లా కమిటీ పిలుపుమేరకు శనివారం ఊట్కూర్ మండల కేంద్రంలో రైతులు తహసీల్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు.
స్థానిక మెయిన్ బజార్ నుంచి ప్ల కార్డుల ప్రదర్శనతో ర్యాలీగా వెళ్లిన రైతులను కార్యాలయం మెయిన్ గేట్ బయటనే పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రైతులు పోలీసుల నడుమ కొద్దిసేపు వాగ్వాదం చోటు చేసుకుంది. ప్రతిఘటించిన రైతులు కార్యాలయం కాంపౌండ్ వాల్ లోపలికి ప్రవేశించి ధర్నా నిర్వహించారు. నెల రోజులుగా భూ నిర్వాసితులు వివిధ రూపాల్లో తమ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని, అధికారులు సైతం తాము నిర్ణయించిన భూ పరిహారం తీసుకోవాలని రైతులను ప్రలోభాలకు గురిజేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.
సీఎం సొంత నియోజకవర్గం లగచర్ల ఇండస్ట్రీ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు రూ. 20 లక్షల పరిహారంతో పాటు కంపెనీ నుంచి మరో నాలుగు లక్షల పరిహారం, ఇతర సౌకర్యాలను ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులను ఆదుకోవడంలో మాత్రం మరో రకంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్వాసితులకు సరైన న్యాయం చేయకుండా ప్రాజెక్టు పనులు చేపట్టరాదని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ. 14 లక్షల పరిహారం రైతులకు ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు.
వాస్తవ పరిహార నిర్ధారణ కోసం ప్రజా ప్రతినిధులు, అధికారులు, మేధావులతో ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని, కమిషన్ నిర్ధారించిన బేసిక్ ధరకు 2013 చట్టాన్ని అన్వయించి భూ పరిహారం అందజేయాలని కోరారు. భూ నిర్వాసితులను ఆదుకునేందుకు మంత్రి వాకిటి శ్రీహరి స్పందించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దొబ్బలి హనుమంతు, పీఏసీఎస్ అధ్యక్షుడు బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి, మాజీ విండో చైర్మన్ నారాయణ రెడ్డి పాల్గొని రైతులకు సంఘీభావం తెలిపారు. వివిధ డిమాండ్లతో తహసిల్దార్ రవికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో భూ నిర్వాసితుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ధర్మరాజు గౌడ్, మండల అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, కోరం మహేశ్వర్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, సురేందర్ రెడ్డి, అనీల్ రెడ్డి, రాంరెడ్డి, బాల్ రాజ్, విజయ భాస్కర్ రెడ్డి, వడ్డే పెద్ద హనుమంతు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# మునుగోడు ఎంపీపీఎస్‌కు లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఎలైట్ చేయూత







సత్యమేవ జయతే – మునుగోడు మునుగోడు : మునుగోడు మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఎలైట్ నల్లగొండ ఆధ్వర్యంలో శనివారం షూస్, బెల్ట్, టై, ఐడి కార్డులు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఎలైట్ గవర్నర్ మదన్ మోహన్ రేపాల మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ఎలైట్ 200 దేశాల్లో పనిచేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు టీచర్లు, తల్లిదండ్రులు చెప్పింది విని మంచి స్థాయికి ఎదగాలని, ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎలైట్ సభ్యులను, అతిథులను పాఠశాల సిబ్బంది శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తలమల్ల మల్లేశం, పాఠశాల హెచ్ఎం, లయన్ సుంకరి భిక్షం గౌడ్, బాతరాజు అంజయ్య, పాల్వాయి హరిప్రసాద్, ఇంద్రకంటి ఇంద్రారెడ్డి, ఉప్పల రవికుమార్, అద్దంకి సునీల్, పీఆర్‌టీయూ మునుగోడు మండల అధ్యక్ష, కార్యదర్శులు యూసుఫ్ పాషా, మేకల అన్నపురెడ్డి, రాష్ట్ర నాయకులు వెంకన్న గౌడ్, కళావతి, ఎలైట్ సభ్యులు మల్వాల మల్లయ్య, గోవింద్ రెడ్డి, బోయపల్లి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, రాంరెడ్డి, రాంబాబు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొన్ని సంస్థలు మాత్రమే చరిత్రలో నిలుస్తాయి.. అదే జాగృతి : ఎమ్మెల్సీ కవిత



సత్యమేవ జయతే – కుత్బుల్లాపూర్‌కుత్బుల్లాపూర్ : తెలంగాణలో కొత్త నాయకత్వాన్ని తయారు చేయాలనేదే తెలంగాణ జాగృతి లక్ష్యమని జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. శనివారం కొంపల్లిలో రాష్ట్ర స్థాయి తెలంగాణ జాగృతి లీడర్ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గత 19 ఏండ్లుగా తెలంగాణ కోసం జాగృతి పని చేస్తుందన్నారు. ఆంధ్రా సినిమాలను అడ్డుకున్న చరిత్ర తెలంగాణ జాగృతికి ఉందన్నారు. ఉద్యమ సమయంలో తెలంగాణ యాసను కించపరిచిన క్యారెక్టర్‌కు నంది అవార్డును ప్రకటించారని, దీంతో నంది అవార్డుల ఫంక్షన్ దగ్గర నిరసన తెలిపామన్నారు. తెలంగాణ వాళ్ల డబ్బులతో సినిమాలు తీసి తెలంగాణకు వ్యతిరేకంగా పని చేశారన్నారు. ఆ సమయంలో ఆంధ్రా సినిమాలను అడ్డుకోవాలని జాగృతి పిలుపునిచ్చిందన్నారు. ఎంతటి వారికైనా ఎదురొడ్డి నిలబడిన సంస్థ తెలంగాణ జాగృతి అని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ వనరులకు నష్టం జరిగితే ఊరుకునే పరిస్థితి లేదన్నారు. తెలంగాణ వచ్చాక మూస ధోరణిలో పోలేదని, కేసీఆర్ నాయకత్వంలో స్కిల్ డెవలప్‌మెంట్ కోసం పని చేశామన్నారు. చాలా సంస్థలు పుట్టుకొస్తాయి.. పోతాయి కానీ కొన్ని మాత్రమే చరిత్రలో నిలుస్తాయని.. అదే జాగృతి అని కొనియాడారు. లీడర్ అంటే తెల్లబట్టలు వేసుకొని అద్దాలు పెట్టుకొని తిరిగే వాళ్లు కాదని, ప్రతి ఒక్కరు సంస్థాగతంగా.. ప్రజావసరాలకు అనుగుణంగా పని చేసేవాళ్లే లీడర్ గుర్తు చేశారు. లీడర్‌కు సమాజంపై కనీస స్పృహ ఉండాలని, మన ఇంట్లో ఉన్న చెత్తను పక్కింట్లో వేయకుండా ఉండడమే సామాజిక భాధ్యత అని అన్నారు. జాగృతి కార్యకర్తలు పదునైన సమాధానం ఇవ్వాలే తప్పా తిట్లు, వల్గర్ భాషకు తావివ్వద్దని.. గాంధీజీ చెప్పిన అహింస మార్గంలో జాగృతి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జాగృతి రాష్ట్ర, జిల్లాల భాద్యులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ తక్కువ ధరలో మంచి వైద్యాన్ని అందించాలి : ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

సత్యమేవ జయతే – కుత్బుల్లాపూర్‌కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి జాతీయ రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన 'జేడ్ స్పెషాలిటీ హాస్పిటల్' ను బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎంపీ ఈటెల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనుభవం గల డాక్టర్ల బృందంతో ఏర్పాటు చేసిన "జేడ్ స్పెషాలిటీ హాస్పిటల్" యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. అధునాతన రోబోటిక్స్ వైద్య చికిత్స ద్వారా ఖచ్చితమైన రోగనిర్ధారణ, చికిత్స చేయవచ్చని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. వేగంగా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా, విస్తరిస్తున్న నగరానికనుగుణంగా శివారు ప్రాంతాల్లోని ప్రజలకు రోబోటిక్స్ వంటి అత్యాధునిక సాంకేతికతో చికిత్సను అందించేందుకు ఏర్పాటైన 'జేడ్ స్పెషాలిటీ హాస్పిటల్' ప్రజలందరికీ తక్కువ ధరలో మంచి వైద్యాన్ని అందించి మంచి పేరును గడించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ కౌన్సిలర్లు చింతల దేవేందర్ యాదవ్, సువర్ణ, నాయకులు లక్ష్మణ్ గౌడ్, కృష్ణ సాగర్, ఎండీ. ఖాదర్ (షన్ను భాయ్), ఎర్రోళ్ల లక్ష్మణ్, డాక్టర్ శైలజ, డాక్టర్



శ్రీహర్ష, డాక్టర్ ప్రియదర్శిని, డాక్టర్ కౌసర్, ఇతర డాక్టర్ల బృందం తదితరులు పాల్గొన్నారు.

## భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం కార్యక్రమంలో హైదరాబాదులో పాల్గొన్న ఖేడ్ బిఆర్ఎస్వి యువ సైన్యం





సత్య మేవ జయతే. నారాయణ ఖేడ్ నారాయణఖేడ్ నియోజకవర్గం చెందిన బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు గౌరవ మాజీ ఎమ్మెల్యే శ్రీ మహారెడ్డి భూపాల్ రెడ్డి గారి సూచన మేరకు %దీ=నూ౦% రాష్ట్ర ప్రధానకార్యదర్శి మహారెడ్డి శ్రేయారెడ్డి తో కలిసి హైదరాబాదులోని ఉప్పల్ లో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు అలాగే మంత్రి హరీష్ రావు గారు ఆధ్వర్యంలో జరిగిన భారీ సంఖ్యలో నారాయణఖేడ్ నుండి %దీ=నూ౦% విద్యార్థి విభాగం నాయకులు కదిలి వెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బనకచర్ల ప్రాజెక్ట్ ఢిల్లీ వేదికగా హై లెవెల్ కమిటీ ఒప్పుకుంటూ సీఎం రేవంత్ పెట్టిన సంతకం తెలంగాణ రైతుల పాలిట మరణ శాసనం కానున్నదని తెలిపారు. ఇప్పుడు గనక మనం విద్యార్థులం మేల్కోకపోతే తెలంగాణ శాశ్వతంగా నష్టపోతుందని. కండ్ల ముందు సాధించిన తెలంగాణ రాష్ట్రం 10 సంవత్సరాలు కంటికి రెప్పల కాపాడిన కేసీఆర్ గరు. మీ కాంగ్రెస్ దద్దమ్మ ముఖ్యమంత్రి గారు మన హక్కులను నీళ్లు,నిధులు, నియామకాలను, టిడిపి నాయకుల కాళ్ళ కింద పెడుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు రేవంత్ ల చీకటి ఒప్పందాలను చరణ గీతం పాడుదాం అని హెచ్చరించారు. కనకచర్లకు పచ్చ జెండా ఊపి బిజెపి కాంగ్రెస్ నాయకులు బాగోతం బయటపెడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తాలూకాబిఆర్ఎస్వి అధ్యక్షుడు అంజా గౌడ్,ఎంబియర్ తాలూకా అధ్యక్షుడు కిరణ్ రావు, టిఆర్ఎస్వి నాయకులు ప్రశాంత్ సాగర్,ప్రమోద్ గౌడ్,శంకర్ నాయక్,బ్రహ్మం గౌడ్,నర్సాగౌడ్, నాందేవ్, జ్ఞానేశ్వర్ కురుమ,మల్లేష్ బాలరాజు. తదితరులు పాల్గొన్నారు...

## డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి : రవి నాయక్




సత్యమేవ జయతే – మునుగోడు
మునుగోడు : డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలని డీవైఎఫ్ఐ నల్లగొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రవి నాయక్, మల్లం మహేశ్ అన్నారు. గంజాయి, ఇతర డ్రగ్స్, ఆన్‌లైన్ బెట్టింగ్, లోన్ యాప్ లను అరికట్టాలని డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువ చైతన్య సైకిల్ యాత్ర శనివారం మునుగోడు మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా సత్య ఫంక్షన్ హాల్ లో కట్ట లింగస్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన స్వాగత సభలో వారు మాట్లాడారు. గంజాయి, డ్రగ్స్ బారిన పడి యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నట్లు తెలిపారు. రోజురోజుకు గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌ల ద్వారా లక్షల రూపాయలు పోగొట్టుకుని అనేక కుటుంబాలు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నట్లు తెలిపారు.
యువత ఎక్కువగా వీటికి బానిసలుగా మారుతున్నారు. కావున ప్రభుత్వాలు వీటిని పూర్తిగా అరికట్టాలన్నారు. గంజాయి, డ్రగ్స్ మనిషిని విచక్షణ కోల్పోయేలా చేస్తుందని, ఆ మైకంలో అనేక నేరాలు చేస్తున్నట్లు తెలిపారు. యువత చెడు దారి పట్టకుండా సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సైకిల్ యాత్ర సభ్యులు పుల్లెంల శ్రీకర్, వడ్డగాని మహేశ్, గుండాల నరేశ్, రాజేశ్, చంద్రశేఖర్, గోపి, నాయకులు బొడ్డుపల్లి నరేశ్, పంది నరేశ్, యాట శ్రీకాంత్, పగిళ్ల సాయి తేజ, చరణ్, ప్రభాస్ పాల్గొన్నారు.

## కాంప్లెక్స్ భవనంలోకి పోలీస్ స్టేషన్..!



సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : నిడమనూరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను మండల పరిషత్ కాంప్లెక్స్ భవనంలోకి తరలించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ప్రస్తుత పోలీస్ స్టేషన్ పక్కా భవనం దశాబ్దాల క్రితం నిర్మించడంతో శిథిలావస్థకు చేరింది. స్లాబ్ పెచ్చులు తరచూ ఊడి పడుతుండడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. భవనం దుస్థితిని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ దృష్టికి ఎస్ఐ ఉప్పు సురేశ్ తీసుకెళ్లడంతో పోలీస్ స్టేషన్‌ను తాత్కాలికంగా మండల పరిషత్ కాంప్లెక్స్ భవనంలోకి తరలించాలని సూచించారు.
ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అనుమతి తీసుకోవడంతో పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు కాంప్లెక్స్ భవనాన్ని అన్ని హంగులతో సిద్ధం చేస్తున్నారు. భవనం ఆవరణలోని పిచ్చి చెట్లను, అపరిశుభ్ర వాతావరణాన్ని తొలగిస్తున్నారు. సోమవారం నుంచి పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది విధులు కాంప్లెక్స్ భవనం నుండే కొనసాగనున్నాయి. కాంప్లెక్స్ భవనంలో 2016 నుంచి జూనియర్ సివిల్ జడ్జి కోర్టును నిర్వహించగా ఇటీవల నూతన పక్కా భవనంలోకి కోర్టును తరలించిన విషయం తెలిసిందే.

## నడిరోడ్డుపై గుంతలు.. వాహనదారులకు పొంచి ఉన్న ప్రమాదం



సత్యమేవ జయతే – సిద్దిపేట సిద్దిపేట : సిద్ధిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా వద్ద రోడ్డుపై గుంతలు పడి ప్రమాదం పొంచి ఉన్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. నిత్యం రద్దీగా ఉంటే ప్రాంతంలో నడిరోడ్డుపై గుంతలు ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. స్థానిక శివాజీ చౌరస్తా వద్ద గత కొన్ని గత సంవత్సరం నుంచి గుంతలు ఏర్పడినప్పటికీ అటువైపు వెళుతున్న అధికారులు మాత్రం చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు ఉన్నప్పుడు గుంతలు పూడ్చివేయాలని వేడుకున్నప్పటికీ ప్రయోజనం లేకపోయిందన్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో కూడా ఈ సమస్యకు పరిష్కారం లభించలేదు. అంబేద్కర్ విగ్రహం నుంచి శివాజీ విగ్రహం వరకు ఉన్న రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారింది. వర్షాలు కురిస్తే రోడ్డుపై వెళ్లాలంటే వాహనాదారులకు ఇబ్బందిగా మారింది. దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఎటు చూసినా రోడ్డుపై గుంతలు ఉన్నాయని ఈ విషయంలో అధికారులు వెంటనే స్పందించి గొంతులు పూడ్చివేసి చర్యలు తీసుకోవాలని దౌల్తాబాద్ మండల కేంద్ర వాసులు కోరుతున్నారు.

### సెల్‌ఫోన్లు పోగొట్టుకుంటే వెంటనే పీఎస్‌లో సంప్రదించాలి : ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్




సత్యమేవ జయతే – మెదక్ మెదక్ : సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు వాటిని రికవరీ చేసి వారికి అప్పగించినట్లు పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. బాధితుల నుంచి ఫిర్యాదు రావడంతో వారికి సంబంధించిన ఏడు సెల్ ఫోన్లు రికవరీ చేసి శనివారం వారికి అప్పగించారు.
ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. సెల్‌ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేశామన్నారు. ఇప్పటివరకు తాము 300 పైచిలుకు సెల్‌ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అప్పగించామన్నారు. అయితే ఎవరైనా సెల్ ఫోన్లు పోగొట్టుకుంటే వెంటనే పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ సూచించారు. తాము పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను ఎస్ఐ వెంటనే రికవరీ చేయడం పట్ల బాధితులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆరు నెలల్లో ఇస్తామన్న పీఆర్సీని వెంటనే ప్రకటించాలి : టీఎస్ యూటీఎఫ్



సత్యమేవ జయతే - మెదక్ మెదక్ : రాష్ట్రప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే పీఆర్సీని ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం పాపన్నపేట మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు.

ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కమిటీ సభ్యులు భీమ్లా, జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, భూషణం మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరు నెలల్లో ఇస్తామన్న పీఆర్సీని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.

పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని, రిటైర్ అవుతున్న ఉద్యోగులకు రిటైర్మెంట్ రోజునే అన్ని చెల్లింపులు చేయాలని, జీపీఎఫ్, టీఎస్‌జీఎల్ఐ బిల్లులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ నాయకులు శ్రవణ్, నాయుడు, రఫీక్, పవన్ పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో జోరు వాన..



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తున్నది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, మాసబ్‌ట్యాంక్, పంజాగుట్ట, ఖైరతాబాద్, లక్డీకాపుల్, నాంపల్లిలో వర్షం పడుతున్నది. అక్కడక్కడ రోడ్లపై వర్షపు నీరు నిలవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆఫీసులు, స్కూళ్లు, కాలేజీలకు వెళ్లే సమయంలో వాన కురుస్తుండటంతో ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నారు. కాగా, నగరంలోని పలు ప్రాంతాల్లో తెల్లవారుజాము నుంచే ముసురు కురుస్తున్నది.

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో శని, ఆదివారాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. శనివారం రోజంతా మేఘాలు, ముసురు వాతావరణం ఉంటుంది. చినుకులు రోజంతా పడతాయి. ఉత్తర తెలంగాణలో మోస్తరు నుంచి అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. మధ్య తెలంగాణలో మోస్తరు వర్షం రోజంతా కురుస్తుంది. దక్షిణ తెలంగాణలో జల్లులు కురిసే అవకాశం ఉంది.

## అద్భుత ఫలితాలు సాధించినవిద్యార్థులకు కలెక్టర్ సన్మానం



సత్య మేవ జయతే. నారాయణ ఖేడ్‌పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో సంగారెడ్డి జిల్లా ద్వితీయ స్థానం సాధించిన ఐఐటి బాసర %ం% మహబూబ్ నగర్ లలో అత్యధిక సీట్లు సాధించి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం లో నిలిచి సంగారెడ్డి జిల్లా ప్రత్యేకత చాటుకుంది. శనివారం కలెక్టరేట్ కార్యాలయం, సంగారెడ్డి నందు జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన 11 మంది విద్యార్థులను సన్మానించి వారికి వ్యక్తిత్వ వికాసం కు సంబంధించిన తొమ్మిది పుస్తకాల సెట్ ను అందించారు. విద్యార్థులు అందరూ భవిష్యత్తులో బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, వారి తల్లిదండ్రులకు, వారు చదువుకున్న పాఠశాలకు పేరు తేవాలని, సంగారెడ్డి జిల్లాను విద్యారంగంలో ముందు ఉంచాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్స్పైర్ నామినేషన్ సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు గారు , సీఎంఓ వెంకటేశం, ఏ ఎం ఓ బాలయ్య , డీఎస్ఓ పి.సిద్దారెడ్డి, మండల విద్యాధికారి జోగప్ప, ప్రధానోపాధ్యాయులు వెంకట రాజయ్య, యాదవ రెడ్డి, సోమశేఖర్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఫంక్షన్ హాల్‌ను సీజ్‌చేయడానికి వెళ్లి..

## తోపులాటలో హౌసింగ్ బోర్డు ఉద్యోగి మృతి




సత్యమేవ జయతే - మెహదీపట్నం మెహదీపట్నం : మెహదీపట్నం ఆర్టీసీ డిపో ముందు ఉన్న ఓ ఫంక్షన్ హాల్ యాజమాన్యంతో జరిగిన తోపులాటలో తెలంగాణ హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ ఉద్యోగి మృతిచెందారు. గత ఎనిమిదేండ్లుగా ఫంక్షన్‌హాల్ యాజమాన్యం హౌసింగ్ బోర్డుకు లీజు డబ్బులు చెల్లించడం లేదు. దీంతో దాదాపు రూ.1.50 కోట్ల బకాయి ఉండటంతో కోర్టు ఆదేశాలతో ఫంక్షన్ హాల్‌ను సీజ్ చేసేందుకు సిబ్బందితో కలిసి అధికారులు వెళ్లారు. ఈ క్రమంలో యాజమాన్యం, కార్పొరేషన్ అధికారుల మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది.అది తోపులాటకు దారితీయడంతో అసిస్టెంట్ ఎస్టేట్ ఆఫీసర్ ఆ జగదీశ్వర్ రావు స్పృహ తప్పి పడిపోయారు. దీంతో తోటి ఉద్యోగులు ఆయనను సమీపంలోని దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే పోలీసులు సరైన బందోబస్తు కల్పించకపోవడంతోనే తమ ఉద్యోగి చనిపోయారని హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# పాడి కౌశిక్ రెడ్డికి బీఆర్ఎస్ కార్యకర్తల హైసెక్యూరిటీ.. ఆయన ఇంటి వద్ద ఇదీ పరిస్థితి!

సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : ప్రైవేటు హ్యాకర్లతో హీరోయిన్ల ఫోన్లను సీఎం రేవంత్ రెడ్డి హ్యాక్ చేయిస్తున్నారని చేసిన ఆరోపణల నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నివాసం వద్ద ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు దాడి చేస్తారనే అనుమానంతో హైదరాబాద్ కొండాపూర్‌లోని కౌశిక్ రెడ్డి నివాసానికి బీఆర్ఎస్ కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు నాయకత్వంలో కౌశిక్ రెడ్డికి మద్దతుగా వెయ్యి మందికిపైగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు చేరుకున్నారు.

శుక్రవారం బీఆర్ఎస్ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో కౌశిక్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఫోన్ ట్యాపింగ్‌కి సంబంధించి సంచలన ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవడం సిగ్గుచేటు అని కార్యకర్తలు మండిపడ్డారు. కౌశిక్ రెడ్డి మాట్లాడిన విషయాల్లో తప్పేమీ లేదని వారు పేర్కొన్నారు. ఆయనపై దాడి జరిగితే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతాయని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు, అరెస్టులు, దాడులతోనే పరిపాలన కొనసాగిస్తున్నదని విమర్శించారు. ప్రజలు ఈ విధానాలను గమనిస్తున్నారని, భవిష్యత్‌లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

- భయంతో వెనక్కి తిరిగి వెళ్లిపోయిన కాంగ్రెస్ కార్యకర్తలు

కాగా, కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి కోసం బయల్దేరిన కాంగ్రెస్ కార్యకర్తలు మధ్యలోనే ఆగిపోయినట్లు తెలిసింది. కౌశిక్ రెడ్డికి మద్దతుగా ఆయన ఇంటికి బీఆర్ఎస్ కార్యకర్తలు తండోపతండాలుగా తరలివస్తున్నారనే సమాచారం తెలియడంతో వెనక్కి తిరిగి వెళ్లిపోయినట్లు సమాచారం.

- కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు

ఇదిలా ఉండగా రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదైంది. సీఎం రేవంత్ రెడ్డిపై అభ్యంతరకర వ్యాఖ్యలు





చేశారని రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయనపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

- పాడి కౌశిక్ రెడ్డి ఏమన్నారంటే..

ప్రైవేటు హ్యాకర్లతో హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ చేయిస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వారిని బ్లాక్‌మెయిల్ చేయిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డి ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నట్టు రేవంత్‌రెడ్డి స్వయంగా అంగీకరించారని, కాబట్టి దీనిపై సీబీఐ, ఈడీలతో విచారణ జరిపించాలని కేంద్రాన్ని డిమాం డ్ చేశారు. అర్ధరాత్రి వేళ సీఎం రేవంత్‌రెడ్డి 'మై హెూం భుజా'కు ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ అంటూ బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులపై రేవంత్‌రెడ్డి కావాలనే బుర దజల్లుతున్నారని మండిపడ్డారు. 118 మంది ఎమ్మెల్యేలు, 17 మంది ఎంపీలు, ఎమ్మెల్సీల ఫోన్లను రేవంత్ ట్యాప్ చేయిస్తున్నారని ఆరోపించారు. మిస్ వరల్డ్ పోటీలకు వచ్చిన వారి ఫోన్లను కూడా రేవంత్ ట్యాప్ చేయించారని పేర్కొన్నారు.

# మేరా భారత్ మహాన్ భారత్ జవాన్ కు సలాం..

### వికారాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి.....

సత్యమే వ జయతే వికారాబాద్ జిల్లా..అందరూ జీతం కోసం పని చేస్తే ఒక మిలిటరీ జవాన్ మాత్రమే దేశం కోసం పనిచేస్తూ ప్రాణాలర్పిస్తాడు.... శనివారం కార్గిల్ విజయ్ దివాస్ విజయోత్సవ సందర్భంగా దేశ రక్షణ కోసం అమరులైన వీర జవాన్లకు వికారాబాద్ భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయం నందు నివాళులర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా వికారాబాద్ బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మనమందరం క్షేమంగా ఉన్నామంటే దానికి కారణం భారత సరిహద్దుల్లో రాత్రి పగలు నిద్రాహారాలు మాని మనకు రక్షణ కల్పిస్తున్న భారత జవాన్ల త్యాగమని ఆయన కొనియాడారు. దేశ ప్రజలు, యువత ఎల్లప్పుడూ జాతీయత భావాలు కలిగి ఉండి దేశ సమగ్రతను కాపాడడానికి అవసరమైన ప్రతిసారి దేశ సైనికులకు, భద్రత దళాలకు అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద రెడ్డి, రాష్ట్ర %ంఓ% మోర్చా



కార్యదర్శి నవీన్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు ప్యాట శంకర్, వికారాబాద్ రూరల్ అధ్యక్షులు శివరాజ్ గౌడ్, మోహన్ రెడ్డి, రాఘవేందర్, ప్రవీణ్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రోడ్లువేయాలని బిజెపి రాస్తారోకో! రోడ్ల దుస్థితి పై రోడ్డెక్కిన బిజెపి!!..



. సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. నవాబుపేట మండల కేంద్రంలో మరియు మండల కేంద్రం నుంచి

జిల్లా కేంద్రంకు వెళ్లే రహదారి అధ్వాన స్థితిలో ఉందని మండల కేంద్రంలోని మెయిన్ రోడ్ కూడా అడుగడుగున గుంతల మయంగా మారిందని బిజెపి నాయకులు రాస్తారోకో నిర్వహించారు

ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా చెప్పుకునే గౌ'' కాలే యాదయ్య గారు రోడ్లను వెంటనే బాగు చేయాలని సంబంధిత అధికారులను మరియు కాంట్రాక్టర్లను సమీక్ష నిర్వహించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని లేదంటే పెద్ద ఎత్తున ప్రజా సమస్యల కోసం నిరాహార దీక్షలు, ధర్నాలు చేస్తామని, తన సొంత మండలం అయిన నవాబ్ పెట్ ను మూడు పర్యాయాలుగా ఏం అభివృద్ధి చేశారని, రోజు ఇదే రోడ్డుపై తిరిగే నాయకులకు రోడ్ల దుస్థితి కనిపించడం లేదా? అని బిజెపి నేతలు ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చంద్రకాంత్ మండల ప్రధాన కార్యదర్శులు ప్రభాకర్ రెడ్డి, శ్రీధర్ రావు రాష్ట్ర ఐటీ సెల్ కో కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కార్యదర్శి జగన్ ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి కార్యదర్శులు రవీందర్, మహేందర్ సీనియర్ నాయకులు మల్లేశం నరసింహులు రాములు, గోపాల్, పాండురంగారెడ్డి రామ్ రెడ్డి శివ ప్రభు, మణికంఠ శివ లక్ష్మణ్ శ్రీకాంత్ వెంకట్ సాయి మరియు వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# రైతు బజారా బురద బజారా!...వికారాబాద్ రైతు బజార్ ను పట్టించుకోవడం లేదని రైతుల ఆరోపణ....



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..
వికారాబాద్ రైతు బజార్ లో ఓ రైతు టమాటాలు ఆటోలు తీసుకురావడం జరిగింది ఆటో గేట్లోనే ఇలా బురదలో ఇరుక్కుపోయింది.ఇబ్బంది పడ్డ రైతు.
మార్కెట్ కిస్తు మాత్రం రైతుల దగ్గర ముక్కు పిండి వసూలు చేస్తారు రైతులకు సౌకర్యాలు చేయడంలో మొండి చేయి చూపిస్తారు అధికారులు
రైతులపై దొంగ ప్రేమ వలకపోస్తారు
మీ ఇండ్లలో తినే కూడు కూడా ప్రతి కరి ఈ మార్కెట్ నుండే వస్తుంది బురద ఈగలు గలీజ్ ఉన్న జాగాలో నుండి మీరు కొనిక్కెళ్లి తింటారని కూడా ఆలోచించరా సారు
కొంతలో కొంతమంది రైతుల గురించి ఆలోచించండి డబ్బులు మాత్రం వసూలు చేస్తున్నారు కదా ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నారు
కొంచెం వృత్తికి ధర్మం చేయండి రైతు ఆనందపడతారు
ఓ జిల్లా కలెక్టర్ సారు జరా ఒకసారి ఈ మార్కెట్ వైపు చూడు సారు
అయినా అధికారులు సూపర్ మార్కెట్లో కొంటారులే రైతుల దగ్గర ఎందుకు కొంటారు.

# గూగుల్ పే, ఫోన్‌పే యూజర్లకు బిగ్ షాక్.. ఛార్జీలు కట్టాల్సిందే.. ఆర్బీఐ గవర్నర్ కీలక వ్యాఖ్యలు

ప్రస్తుతం జనాలు క్యాష్ వాడడం మానేశారు. ఇప్పుడు ఎక్కడ చూసిన యూపీఐ పేమెంట్స్ చేయడం కామన్‌గా మారింది. డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచానికే ఇండియా ఆదర్శంగా నిలుస్తోంది. ఇప్పటివరకు యూపీఐ పేమెంట్స్‌పై ఎటువంటి ఛార్జీలు లేవు. కానీ ఇకపై అలా ఉండదంటూ ఆర్బీఐ గవర్నర్ కీలక వ్యాఖ్యలు చేశారు. %ఖూ×%: గూగుల్ పే, ఫోన్‌పే యూజర్లకు బిగ్ షాక్.. ఛార్జీలు కట్టాల్సిందే.. ఆర్బీఐ గవర్నర్ కీలక వ్యాఖ్యలు

డిజిటల్ పేమెంట్స్‌లో భారత్ ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోంది. ప్రస్తుతం కూరగాయల నుంచి మొదలు షాపింగ్‌ల వరకు ఎక్కడ చూసిన యూపీఐ పేమెంట్స్ చేస్తున్నారు. క్యాష్ అనేదే జనాలు క్యారీ చేయడం లేదు. అందుకే చాలా ఏటీమ్స్‌ను బ్యాంకులు మూసివేస్తున్నాయి. అయితే ఇప్పటివరకు యూపీఐ పేమెంట్స్‌కు ఆర్బీఐ ఎటువంటి ఛార్జీలు వేయడం లేదు. ఇది మొత్తం ఫ్రీ. గతంలో యూపీఐ పేమెంట్స్‌కు ఛార్జీలు వేస్తారని ప్రచారం జరిగినా.. అటువంటిది ఏమి లేదని కేంద్రం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా యూపీఐ పేమెంట్స్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఫ్రీ యూపీఐ పేమెంట్స్‌కు త్వరలో ఎండ్ కార్డ్ పడొచ్చని తెలిపారు. యూపీఐ వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) నిరంతరం కొత్త రికార్డులను సృష్టిస్తున్న తరుణంలో ఆర్బీఐ ఈ కీలక నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

యూపీఐ చెల్లింపుల వ్యవస్థలో బ్యాంకులు, థర్డ్ పార్టీ సంస్థలకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని సంజయ్ మల్హోత్ర తెలిపారు. యూపీఐ చెల్లింపులకు సంబంధించిన ఖర్చులను కేంద్రమే భరిస్తుందన్నారు. పేమెంట్స్, నగదు అనేది ఆర్థికవ్యవస్థకు జీవనాడి లాంటిదని వ్యాఖ్యానించారు. యూపీఐ వ్యవస్థ స్థిరంగా ఉండాలంటే కస్టమర్లు కొన్ని ఛార్జీలను భరించాలని చెప్పారు. యూపీఐ సేవలు నిరంతరాయంగా అందించేందుకు ప్రత్యేకంగా ఓ వ్యవస్థను బ్యాంకులు, థర్డ్ పార్టీ సంస్థలు నిర్వహిస్తున్నాయని చెప్పారు. అయితే ఆదాయం ఆశించకుండా ఏ సంస్థ కూడా ముందుకు సాగడం అసాధ్యమని.. కాబట్టి కస్టమర్లు కొన్ని ఛార్జీలు భరించాల్సి ఉంటుందని తెలిపారు. ఇప్పటికిప్పుడు ఈ విషయంలో ఎటువంటి మార్పు ఉండదని.. యూపీఐ సేవలను ఫ్రీగానే అందించాలనే యోచనలోనే కేంద్రం ఉందని స్పష్టం చేశారు.

గత రెండేళ్లలో యూపీఐ లావాదేవీలు రెట్టింపయ్యాయని ఆర్బీఐ గవర్నర్ తెలిపారు. గతంలో ప్రతిరోజు 30 కోట్ల లావాదేవీలు జరిగితే.. ఇప్పుడు 60 కోట్లకు పైగా జరుగుతున్నాయని తెలిపారు. ఎన్ని లావాదేవీలు జరిగినా బ్యాంకులు, ఫోన్ పే, గూగుల్ పే వంటి సంస్థలకు పెద్దగా ఆదాయం ఉండదు. ఈ నేపథ్యంలో ఛార్జీలను ప్రవేశపెట్టాలని గతంలోనే బ్యాంకులు, థర్డ్ పార్టీ సంస్థలు కేంద్రానికి రిక్వెస్ట్ చేసినా.. కేంద్రం అందుకు ఒప్పుకోలేదు. ఈ క్రమంలో ఆర్బీఐ గవర్నర్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# 18 నెలల కాపురానికి రూ.12 కోట్ల భరణం కోరిన భార్య మహిళకు షాకిచ్చిన సుప్రీంకోర్టు



ఆధునిక సమాజంలో భార్యభర్తల సంబంధం ఎప్పుడు నిలబడుతుందో.. ఎప్పుడు విడిపోతుందో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. ఏడు జన్మల వరకు ఒకరికి ఒకరం అంటూ ఏడడుగులు వేసే బంధం ఏడు రోజుల్లోనే తుంచేసుకుంటున్నారు. కోర్టు మెట్లు ఎక్కుతూ భరణం కోసం బాహాబాహికి దిగుతున్నారు. ఇటీవల సుప్రీంకోర్టుకు చేరిన...

%ఆధునిక సమాజంలో భార్యభర్తల సంబంధం ఎప్పుడు నిలబడుతుందో.. ఎప్పుడు విడిపోతుందో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. ఏడు జన్మల వరకు ఒకరికి ఒకరం అంటూ ఏడడుగులు వేసే బంధం ఏడు రోజుల్లోనే తుంచేసుకుంటున్నారు. కోర్టు మెట్లు ఎక్కుతూ భరణం కోసం బాహాబాహికి దిగుతున్నారు. ఇటీవల సుప్రీంకోర్టుకు చేరిన ఇలాంటి కేసు ఒకటి దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. భర్తతో చేసిన 18 నెలల కాపురానికి రూ.12 కోట్ల భరణం కోరింది ఓ భార్య. అంతే కాదు భరణంతో పాటు బీఎండబ్ల్యూ కారు, ఖరీదైన ఫ్లాట్‌ను అదనంగా ఇవ్వాలని ఆమె కోర్టును మొరపెట్టుకుంది. అయితే ఈ కేసులో సుప్రీంకోర్టు ఇటీవల ఓ చరిత్రాత్మక తీర్పు ఇస్తూ.. సమాజానికి, విడాకుల తర్వాత భరణాన్ని కోరే ఉద్యోగినులకు ఓ గొప్ప సందేశాన్నిఇచ్చింది. ఆర్థికంగా స్వతంత్రంగా జీవించే సామర్థ్యం ఉన్న మహిళలు, అధిక మొత్తంలో భర్త నుంచి భరణం కోరడం కన్నా, సొంతంగా సంపాదించుకోవాలని కోర్టు కుండబద్దలు కొట్టినట్లు తీర్పు చెప్పింది. ఒక హైప్రొఫైల్ భరణం కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.

ఎంబీఏ చదివిన ఓ యువతి ఐటీ ఉద్యోగం కూడా చేస్తోంది. ఒక యువకుడిని పెళ్లి చేసుకుంది. కేవలం 18 నెలల్లోనే వారి వివాహ బంధం తెగిపోయింది. మనస్పర్థల కారణంగా విడాకులు తీసుకోవాలని నిర్ణయానికొచ్చారు. దీంతో, తన భర్త నుంచి ముంబైలో ఖరీదైన అపార్ట్మెంట్, రూ.12 కోట్లు భరణం, విలాసవంతమైన బీఎండబ్ల్యూ కారును ఆమె భరణంగా కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీంతో ఆమె చేసిన ఈ డిమాండ్లతో సుప్రీంకోర్టు న్యాయమూర్తులే ఆశ్చర్యపోయారు.

ఈ కేసును భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి, న్యాయమూర్తులు జస్టిస్ కె.వినోద్ చంద్రన్, జస్టిస్ ఎన్వీ అంజారియాతో కూడిన బెంచ్ విచారించింది. విచారణ సమయంలో, ప్రధాన న్యాయమూర్తి ఆ మహిళ విద్యార్హతలు, వృత్తి అనుభవాన్ని ప్రస్తావిస్తూ ప్రశ్నలు వేశారు. "మీరు ఐటీ రంగంలో ఉన్నారు. ఎంబీఏ చేశారు. బెంగళూరు, హైదరాబాద్ లాంటి నగరాల్లో మీకు డిమాండ్ ఉంటుంది%ఔ% మీరు ఎందుకు పని చేయకూడదు?" అంటూ సూటిగా ప్రశ్నించారు.

"కేవలం 18 నెలలపాటే వివాహ బంధాన్ని కొనసాగించారు. మీరు ఇంత భరణం కోరుతున్నారా?" అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆర్థిక స్వాతంత్ర్యంతో జీవించగలిగే సామర్థ్యం ఉన్నప్పటికీ, ఈ స్థాయిలో ఆశించడం న్యాయసమ్మతమా అనే ప్రశ్నను కూడా లేవనెత్తారు.దీనికి ఆమె తన భర్త ధనవంతుడని, మానసిక ఆరోగ్య సమస్యల (శిజోఫ్రేనియా వంటివి) ఆధారంగా వివాహ రద్దు కోసం దరఖాస్తు చేశారని సమాధానమిచ్చారు.దీంతె కోర్టు చివరకు రెండు ఆప్షన్లను ఇచ్చింది. ఎటువంటి చట్టపరమైన చిక్కులు లేని అపార్ట్మెంట్‌ను భరణంగా తీసుకోండి లేదా రూ.4 కోట్లు ఒకేసారి పరిష్కారంగా తీసుకోండి అని అన్నారు.

"మీరు చదువుకున్నవారు. మీకు మీరు సంపాదించుకోండి దయచేసి దీనితో (లభించిన ఆస్తి/డబ్బుతో) గౌరవంగా జీవించండి. ఎవరిపైనా ఆధారపడకండి" అని %జజీ×% గవాయి ఆమెకు స్పష్టంగా చెప్పారు.

వారు నాపై అభియోగాలు మోపారు..%ఖీ×=% కూడా నమోదు చేశారు. అలాంటప్పుడు ఏ ఉద్యోగం వస్తుంది? అని మహిళ వాపోయింది. దానికి సీజేఐ సమాధానం ఇస్తూ మేం దానిని కూడా రద్దు చేస్తాం. కానీ జీవితాన్ని మీరు కూడా నిలబెట్టుకోవాలని చెప్పారు.

ఇలా చాలా ఆసక్తికరంగా సాగింది సుప్రీంకోర్టులో విచారణ. పిటిషనర్ అయిన మహిళ డిమాండ్లను విని అవాక్కయిన చీఫ్ జస్టిస్.. చివరికి ఆమె కోరికలకు కళ్లెం వేస్తూ..భర్త ఇచ్చే భరణంతోపాటు తన పోషణకు తాను కూడా పనిచేయాలని ఆ మహిళను ఆదేశించారు.

## కరోనా బాధితులకు ముందే ముసలితనం వస్తుందా? సంచలనం రేపుతున్న లెటెస్ట్ అధ్యయనం



ఒక్కసారి కరోనా సోకితే శరీరంలో దీర్ఘకాలం ఉంటుందా? ఇటీవల యువకుల్లో హఠాత్తుగా సంభవించే గుండెపోటు మరణాలకు గతంలో సోకిన కరోనా వైరస్సే కారణమా? కరోనా తగ్గినా కూడా వైరస్ మాత్రం శరీరాన్ని విడిచిపెట్టి వెళ్లడం లేదా? ఇలాంటి అనుమానాలు ఈ మధ్య ఎక్కువగా వినిపిస్తున్నాయి. నిపుణులు మాత్రం ఆ అనుమానాలను...%ఒక్కసారి కరోనా సోకితే శరీరంలో దీర్ఘకాలం ఉంటుందా? ఇటీవల యువకుల్లో హఠాత్తుగా సంభవించే గుండెపోటు మరణాలకు గతంలో సోకిన కరోనా వైరస్సే కారణమా? కరోనా తగ్గినా కూడా వైరస్ మాత్రం శరీరాన్ని విడిచిపెట్టి వెళ్లడం లేదా? ఇలాంటి అనుమానాలు ఈ మధ్య ఎక్కువగా వినిపిస్తున్నాయి. నిపుణులు మాత్రం ఆ అనుమానాలను కొట్టిపడేస్తున్నారు. అయితే ఇటీవల నిర్వహించిన ఓ అధ్యయనం మాత్రం విస్తుపోయే రిపోర్ట్ వెల్లడించింది. కరోనా ఇన్‌ఫెక్షన్ ఏ స్థాయిలో ఉందన్న విషయంతో ప్రమేయం లేకుండా కరోనా బారిన పడిన వ్యక్తుల మెదళ్లు వేగంగా ముసలితనానికి గురయ్యే ప్రమాదం ఉందని ఆ రిపోర్ట్ సారాంశం.

కరోనా బారిన పడిన వ్యక్తుల మెదళ్లు ఉండాల్సిన దానికన్నా ఎక్కువ వార్ధక్యంతో ఉన్నాయని ఒక అధ్యయనంలో గుర్తించారు. కరోనా సోకిన 432 మంది వ్యక్తుల మెదడు స్కాన్‌లు మహమ్మారికి ముందు, తర్వాత ఈ అధ్యయనం కోసం తీసుకున్నారు. 996 మంది ఆరోగ్యవంతుల స్కాన్‌లనూ పరిశీలించారు. వీరితో పోలిస్తే వ్యాధిబారిన పడినవారి మెదళ్లు ఐదున్నర నెలలు ఎక్కువగా వృద్ధాప్యానికి గురైనట్టు గుర్తించారు.

కరోనా బాధితులు ఏకాంతంలో గడపాల్సిరావడం, అనిశ్చిత పరిస్థితి ఎదుర్కోవాల్సిరావడం ఇందుకు కారణాలు కావచ్చని నిపుణులు అంటున్నారు. మహమ్మారికి గురైన వయోవృద్ధులు, పురుషులు, నిరుద్యోగులు, తక్కువ ఆదాయం కలిగినవారు, తగినంతగా చదువుకోనివారు, ఇతర బలహీన నేపథ్యం కలిగినవారి మెదళ్లలో కీలక మార్పులు సంభవించినట్లు అధ్యయనంలో కనుగొన్నారు.

మెదడు వృద్ధాప్యానికి చేరువైనప్పుడు వ్యక్తుల ఆలోచనలు మసకబారడం, సమాచార విశ్లేషణ, సేకరణ, అవగాహన శక్తి కోల్పోవడం, ఏకాగ్రత సన్నగిల్లడం వంటి లక్షణాలు కనిపిస్తాయని నిపుణులు వెల్లడించారు. కరోనా సోకినవారిలో ఈ లక్షణాలు ఎక్కువగా గుర్తించినట్లు అధ్యయనం రిపోర్టులో వెల్లడించారు.

## కొత్తగా ఉద్యోగంలో చేరితే రూ.15వేలు ఇస్తున్న కేంద్రం.. అగస్టు 1 నుంచే అమలు




కొత్తగా ఉద్యోగాల్లో చేరేవారికి కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. వారిని ప్రోత్సహించేందుకు రూ.15వేలు ఇవ్వనుంది. రెండు విడతలుగా దీనిని అందించనుంది. అటు కంపెనీలకు సైతం ఇన్సెంటీవ్స్ ఇవ్వనుంది. ఉద్యోగాలను సృష్టించడం, తయారీ రంగాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా కేంద్రం ఈ స్కీమ్ తీసుకొచ్చింది.%కొత్తగా ఉద్యోగాల్లో చేరిన వారికి కేంద్రం ప్రోత్సాహకాలు ఇవ్వనుంది. దీనికి సంబంధించి గతంలోనే నిర్ణయం తీసుకోగా.. అగస్టు 1 నుంచి ఇది అమల్లోకి వస్తుంది. అదే పీఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన స్కీమ్. పీఎఫ్‌లో ఫస్ట్ టైమ్ రిజస్టర్ చేసుకున్న ఉద్యోగులు ఈ స్కీమ్ కింద రూ.15వేలు వరకు అందుకోనున్నారు. ఈ పథకం దేశంలో స్థిరమైన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే ప్రభుత్వ నిబద్ధతను ప్రతిబింబిస్తుందని కేంద్రం తెలిపింది. గతంలో ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ ఈ పథకాన్ని ఆమోదించింది. రూ. 99,446 కోట్ల వ్యయంతో దేశంలో 2ఏళ్లలో 3.5 కోట్లకు పైగా ఉద్యోగాలను సృష్టించడమే లక్ష్యంగా పెట్టుకుంది. వీటిలో 1.92 కోట్ల మంది లబ్ధిదారులు తొలిసారిగా ఉద్యోగ రంగంలోకి ప్రవేశించనున్నారు. ఈ పథకం 2025 ఆగస్టు 01 నుంచి 2027 జూలై 31 వరకు అమల్లో ఉంటుంది.పీఎఫ్‌లో తొలిసారి చేసుకున్న మొదటిసారి ఉద్యోగులకు రెండు విడతలుగా రూ.15వేలను అందజేయనున్నారు. రూ. లక్ష వరకు జీతాలు ఉన్న ఉద్యోగులు దీనికి అర్హులు. 6 నెలల సర్వీస్ తర్వాత తొలి విడత, 12 నెలల సర్వీస్ తర్వాత రెండో విడ డబ్బులు చెల్లిస్తారు. సేవింగ్స్‌ను ప్రోత్సహించడానికి.. ఇందులోని కొంత డబ్బును ఫిక్స్‌డ్ డిపాజిట్ అకౌంట్‌లో వేస్తారు. తరువాత ఉద్యోగి దానిని విత్ డ్రా చేసుకోవచ్చు.

కంపెనీలు సైతం ప్రభుత్వం నుంచి ప్రోత్సహకాలను అందుకుంటాయి. కనీసం ఆరు నెలల పాటు పనిచేసిన ఉద్యోగికి కంపెనీ నెలకు రూ. 3000 వరకు ఇన్సెంటివ్‌ను అందుకుంటుంది. అయితే దీనికి సంబంధించి కంపెనీలు కొన్ని రూల్స్ ఫాలో కావాల్సి ఉంటుంది. కంపెనీలో 50కంటే తక్కువ మంది ఉద్యోగులు ఉంటే కనీసం ఇద్దరినీ ఎక్స్‌ట్రా వర్కర్స్‌గా తీసుకోవాలి. 50 కంటే ఎక్కువ మంది ఉంటే ఐదుగురిని తీసుకోవాలి. అంతేకాకుండా వారికి 6 నెలల పాటు ఉపాధి కల్పించాల్సి ఉంటుంది.

## గ్రామ పరిపాలన అధికారి, లైసెన్సుడ్ సర్వేయర్ల పరీక్ష నిర్వహణకు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్...



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.. శనివారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం 27న గ్రామ పరిపాలన అధికారి, లైసెన్సుడ్ సర్వేయర్ల పరీక్ష నిర్వహించే కేంద్రాన్ని అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ సందర్శించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండాలని ఆయన అధికారులకు సూచించారు.. పరీక్ష కేంద్ర సందర్శనలో ఆర్డీవో వాచ్ చంద్ర, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామిరెడ్డి, డిఎండబ్ల్యూఓ రాజేశ్వరి, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ నేమత్ అలీ లు ఉన్నారు..

## వికారాబాద్ కంపు కొడుతున్న..పాత కూరగాయల

### మార్కెట్. పట్టించుకోని అధికారులు ...



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా... వికారాబాద్ లో ఉన్న పాత కూరగాయలమార్కెట్ లో పారిశుద్ధం పూర్తిగా అస్తవ్యస్తం బురదలోనే కూరగాయల విక్రయాలు ప్రభుత్వాలు మారుతున్న పాలకులు మారుతున్నారు. మారిపోతున్నారు. ఇటువంటి సమస్యలు కండ్ల కు కనిపించవు. వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ అధికారులు ఉన్నారో లేరో తెలియదు. వికారాబాద్ పట్టణంలోని ఓల్డ్ కూరగాయల మార్కెట్ పరిస్థితి ఇట్లా. కొని తినే వస్తువులు అమ్మే స్థలాలు చూడండి ఎలా ఉన్నాయని వ్యాపారం చేసుకొని వారు అన్నారు.వికారాబాద్ జిల్లా కలెక్టర్ స్పందించి పాత కూరగాయల మార్కెట్ సమస్య పరిష్కారం చేయాలి అన్ని డిమాండ్ చేశారు..

## మీ బ్యాంకు ఖాతాలో పరిమితికి మించి డిపాజిట్ చేస్తే ఏమవుతుంది? ఇవి తప్పకుండా తెలుసుకోండి



ఈ రోజుల్లో ప్రతి ఒక్కరికి బ్యాంకు అకౌంట్ ఉంటుంది. కొందరు డబ్బులను దాచుకోవాలంటే పొదుపు ఖాతాలో డిపాజిట్ చేస్తుంటారు. మరి కొందరేమో ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ఇతర మార్గాలలో డిపాజిట్స్ చేస్తుంటారు. పొదుపు ఖాతాలో పరిమితికి మించి డిపాజిట్ చేస్తే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది.%నేటి కాలంలో ప్రతి ఒక్కరికీ బ్యాంకులో పొదుపు ఖాతా అవసరం. ప్రభుత్వ పథకాలన్నీ సద్వినియోగం చేసుకోవాలంటే బ్యాంకు ఖాతా తప్పనిసరి. అయితే అది లేకుండా డిజిటల్ లావాదేవీలు జరగవు. భారతదేశంలో బ్యాంకు ఖాతా తెరవడానికి ఎటువంటి పరిమితి లేదు. దీని కారణంగా ప్రతి వ్యక్తికి రెండు లేదా అంతకంటే ఎక్కువ బ్యాంకు ఖాతాలు ఉంటాయి. పొదుపు ఖాతాలో మీ డబ్బు కూడా సురక్షితంగా ఉంటుంది. ఎప్పటికప్పుడు బ్యాంకు ఈ డిపాజిట్ చేసిన మొత్తానికి వడ్డీని కూడా ఇస్తుంది. నిబంధనల ప్రకారం.. జీరో బ్యాలెన్స్ ఖాతా మినహా అన్ని ఖాతాలలో మినిమమ్ బ్యాలెన్స్ ఉంచడం అవసరం. లేకపోతే బ్యాంక్ మీకు పెనాల్టీని వసూలు చేస్తుంది. అయితే ఈ మధ్య కాలంలో కొన్ని బ్యాంకులు నిబంధనలు మార్చాయి. ఎలాంటి మినిమమ్ బ్యాలెన్స్ లేకున్నా ఎలాంటి పెనాల్టీ వేయడం లేదు.

నిబంధనల ప్రకారం, మీరు మీ సేవింగ్స్ ఖాతాలో ఎంత డబ్బునైనా ఉంచుకోవచ్చు. దీనికి పరిమితి లేదు. అయితే మీ ఖాతాలో జమ చేసిన మొత్తం ఎక్కువై అది ఆదాయపు పన్ను పరిధిలోకి వస్తే, ఆ ఆదాయ మూలాన్ని మీరు చెప్పాల్సి ఉంటుంది. ఇది కాకుండా, బ్యాంకు శాఖకు వెళ్లి నగదు డిపాజిట్ చేయడానికి, నగదు ఉపసంహరించుకోవడానికి పరిమితి ఉంది. కానీ చెక్కు లేదా ఆన్‌లైన్ మాధ్యమం ద్వారా మీరు సేవింగ్స్ ఖాతాలో రూ. 1 నుండి వేల, లక్షలు, కోట్ల వరకు ఎంత మొత్తాన్ని అయినా డిపాజిట్ చేయవచ్చు.

రూ.50,000 లేదా అంతకంటే ఎక్కువ నగదును బ్యాంకులో డిపాజిట్ చేస్తే, దానితో పాటు మీ పాన్ నంబర్‌ను కూడా అందించాలని నిబంధన చెబుతోంది. మీరు ఒక రోజులో రూ. 1 లక్ష వరకు నగదు డిపాజిట్ చేయవచ్చు. అలాగే, మీరు మీ ఖాతాలో క్రమం తప్పకుండా నగదు జమ చేయకపోతే ఈ పరిమితి రూ. 2.50 లక్షల వరకు ఉంటుంది. ఇది కాకుండా ఒక వ్యక్తి తన ఖాతాలో ఒక ఆర్థిక సంవత్సరంలో గరిష్టంగా రూ.10 లక్షల నగదు జమ చేయవచ్చు. ఈ పరిమితి మొత్తం ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ఖాతాలతో పన్ను చెల్లింపుదారులకు వర్తిస్తుంది

# బాల్యం కోసం.. రోబోటిక్స్!








సాంకేతికత ముద్దుబిడ్డలు రోబోలు. రెస్టారెంట్, సినిమా థియేటర్, ఆఫీస్, ఫ్యాక్టరీ ప్రతిచోటా రోబోలదే రాజ్యం. సరిహద్దులలోనూ వాటిదే పహారా. సాంకేతిక రంగంలో వస్తున్న ఈ పెనుమార్పులను పదేండ్ల క్రితమే గుర్తించారు హైదరాబాద్‌కు చెందిన దేవులపల్లి ప్రసూన. 'టిక్స్ రోబోటిక్స్' అనే సంస్థను స్థాపించి బాల్యానికి సాంకేతిక శిక్షణ అందిస్తున్నారు.

సాంకేతికత ముద్దుబిడ్డలు రోబోలు. రెస్టారెంట్, సినిమా థియేటర్, ఆఫీస్, ఫ్యాక్టరీ ప్రతిచోటా రోబోలదే రాజ్యం. సరిహద్దులలోనూ వాటిదే పహారా. సాంకేతిక రంగంలో వస్తున్న ఈ పెనుమార్పులను పదేండ్ల క్రితమే గుర్తించారు హైదరాబాద్‌కు చెందిన దేవులపల్లి ప్రసూన. 'టిక్స్ రోబోటిక్స్' అనే సంస్థను స్థాపించి బాల్యానికి సాంకేతిక శిక్షణ అందిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులనూ రోబో విద్యలో రాటుదేలుస్తున్నారు.

**ఆ అనుభవాలు ఆమె మాటల్లోనే..**

మాది హనుమకొండ. కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి మైక్రో బయాలజీలో పీజీ చేశాను. పెండ్లి తర్వాత మా ఆయన రవికుమార్ అమెరికా వెళ్లారు. ఆయనతోపాటు నేనూ బయల్దేరాను. నాలుగేండ్లపాటు అక్కడే ఉన్నాం. మా పిల్లలు.. సుహాస్, ఆర్ణవ్ చదువుకుంటున్న స్కూల్‌లోనే వలంటీర్‌గా చేశాను. అక్కడి విద్యార్థులు రోబోటిక్స్‌లో చాలా ముందుంటారు. ఆ స్థాయి పరిజ్ఞానాన్ని మన పిల్లలకూ అందించాలనిపించింది. స్వదేశంపై మమకారంతో 2011లో భారత్ తిరిగొచ్చేశాం. హైదరాబాద్‌లోని మియాపూర్‌లో ఉంటున్నాం. అమెరికా నుంచి వస్తూ ఓ రోబో తీసుకొచ్చాను. రోబోటిక్స్ నిపుణుల సహకారంతో ఏడాదిపాటు రోబోల పనితీరు అధ్యయనం చేశాను. నా పిల్లలకు రోబోటిక్స్‌పై అవగాహన కలిగించేందుకు మంచి సంస్థల కోసం చాలా ప్రయత్నించారు. ఎక్కడా కనిపించలేదు. దీంతో ఆ బాధ్యత నేనే తీసుకున్నాను. వాళ్లకు గురువుగా మారాను. కొద్దిరోజులకే ఆ శాస్త్రం మీద వాళ్లు పూర్తి పట్టు సాధించారు. అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటారు. ఓ ఎగ్జిబిషన్‌లో ఐటీ మంత్రి కేటీఆర్ కూడా నన్ను ప్రశంసించారు. రోబోటిక్స్‌ను పదిమందికీ చేరువ చేయమని ప్రోత్సహించారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితో 2016లో 'టిక్స్ రోబోటిక్స్' పేరుతో శిక్షణ సంస్థను ప్రారంభించాను.

**ఇరవై వేలమందికి పైగా..**

ప్రతి చిన్నారిలో నిగూఢంగా ఉన్న ప్రతిభను వెలికితీసి.. రోబోటిక్స్‌పై లోతైన పరిజ్ఞానాన్ని పెంపొందించడమే మా సంస్థ లక్ష్యం. ఇందులో భాగంగా వినూత్నమైన రోబోలకు ప్రాణం పోశాం. ఇక్కడ రూపుదిద్దుకున్న ప్రతి రోబో ప్రత్యేకమైందే. ఆరేండ్లు పైబడిన ఎవరైనా మా దగ్గర శిక్షణ తీసుకోవచ్చు. సొంతంగా రోబోలను ఆవిష్కరించవచ్చు.

ఈ ఏడేండ్లలో 20వేల మందికిపైగా శిక్షణ ఇచ్చాం. స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లోనూ రోబోటిక్స్‌పై అవగాహన పెంచుతున్నాం. వివిధ పోటీల కోసం పిల్లలతో ఇప్పటివరకూ రెండొందలకు పైగా రోబోలను తయారు చేయించాం. 'టిక్స్ రోబోటిక్స్'లో శిక్షణ పొందిన ఎంతోమంది పిల్లలు అంతర్జాతీయ వేదికలపై ప్రతిభ చూపుతున్నారు. అమెరికా, యూకే తదితర దేశాలలో శిక్షణ తీసుకున్న వారితో పోటీపడి మరీ, మనవాళ్లు గెలవడం సంతోషంగా అనిపిస్తున్నది. కార్పొరేట్ స్కూళ్ల పిల్లలను వెనక్కి నెట్టి మియాపూర్, మదీనాగూడ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు జాతీయ స్థాయిలో పతకాలు సాధిస్తున్నారు. ఇది ఎంతో మంచి పరిణామం. ఈ మార్పు గ్రామాల వరకూ విస్తరించాలి. పల్లెలు సైతం రోబోలను ఆవిష్కరించే రోజు రావాలి.

**వీహబ్ మద్దతు ..**

మా ప్రయత్నానికి వీహబ్ పూర్తి మద్దతు పలికింది. నెట్‌వర్కింగ్, మెంటర్‌షిప్ నా వ్యాపార విస్తరణకు దోహదపడ్డాయి. అనేక ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, ఐటీ కంపెనీలలో సెమినార్‌లు నిర్వహించే అవకాశాలనూ కల్పించింది. ఇక్కడితో ఆగకుండా.. విదేశాలకు విస్తరించాలన్నది నా సంకల్పం. మహిళ కెరీర్‌ను, కుటుంబ బాధ్యతలను వేరువేరుగా చూడాలి. రెండిటికీ సమన్యాయం చేయాలి. ఇదే నా సలహా.

## రామ్మా చిలుకమ్మా..





చిలుక పలుకులు, అతివ కులుకులు.. దేనికదే ముచ్చటగా ఉంటాయి. ఆ చిలుకమ్మ అందాలను కలికి ఆభరణాలుగా మారుస్తున్నారు నేటి డిజైనర్లు. అందుకు తగ్గట్టు అమ్మాయిలు కూడా.. రామ్మా చిలుకమ్మా అంటూ ఆ నగల పట్ల ప్రేమ మొలకల్ని మొలిపిస్తున్నారు. చిలుక పలుకులు, అతివ కులుకులు.. దేనికదే ముచ్చటగా ఉంటాయి. ఆ చిలుకమ్మ అందాలను కలికి ఆభరణాలుగా మారుస్తున్నారు నేటి డిజైనర్లు. అందుకు తగ్గట్టు అమ్మాయిలు కూడా.. రామ్మా చిలుకమ్మా అంటూ ఆ నగల పట్ల ప్రేమ మొలకల్ని మొలిపిస్తున్నారు. అంతేకాదు, చిటారుకొమ్మన గుసగుసలాడే గువ్వల జంటలు, చిగురుటాకుల మీద సందడి చేసే చిట్టిపిట్టలు.. ఇప్పుడు సొమ్ముల్లో అమరిపోతున్నాయి. 'బర్డ్ ఇన్‌స్పైర్డ్ జువెలరీ' రామచిలుకంత రమ్యంగా అగుపిస్తున్నాయి. చిలుక జోస్యం.. రేపటిని తెలిపే ఓ నమ్మిక. చిలుక కొరికిన జాంపండు.. ఇష్టమైన వారికి తియ్యని కానుక. ఇక, చిలుకమ్మ నగలు కలికి చిలుకల కొలికికి అందమైన జోడీ. అతివ ముస్తాబులో ఇన్నాళ్లూ అగ్రతాంబూలం అందుకున్న నెమలి సొగసుల్ని తోసిరాజని, చిలుకలూ, గువ్వలూ ఆమె కంఠసీమలో కువకువలాడు తున్నాయి. నాజూకు వేళ్లమీద నాట్యమాడుతున్నాయి. కర్ణాభరణాలుగా కనువిందు చేస్తున్నాయి. రంగురంగుల పక్షిరాజ్యానికి ఇప్పుడామె రారాణి. పంచవన్నెల చిలుకలన్నీ ఆమె చెలికత్తెలు. వాటి చిన్నెలన్నీ చిత్రికబట్టి ఆమెను అలంకరించే పనిలో డిజైనర్లు మునిగిపోయారు. 'ప్యారట్ జువెలరీ', 'బర్డ్ ఇన్‌స్పైర్డ్ జువెలరీ' పేరిట వస్తున్న ఆభరణాలన్నీ అలా ఆమె కోసం ఆవిష్కరించినవే. ఈ తరహా నగల్లో నెక్లెస్‌లు, గొలుసులు మొదలు చెవిదుద్దులు, లాకెట్లు, ఉంగరాలు, బ్రూచ్‌లు.. ఇలా ఎన్నో రకాలు ఉంటున్నాయి. బంగారంతో చేసినవీ, వజ్రాలు పొదిగిన వాటితో పాటు రంగురంగుల ఎనామిల్‌తో రూపొందించిన ఫ్యాన్సీ నగలూ, స్వరోవ్‌స్కీలాంటి విల ువైన రాళ్లతో చేసిన ముచ్చటైన సొమ్ములూ తయారవుతున్నాయి. నల్లపూసల్లోనూ విహంగాల సోకు విందుచేస్తున్నది. మొత్తానికి చిటారు కొమ్మన చిలుకమ్మా అమ్మాయి నగలో కులుకమ్మా అన్న చందంగా అందాల నగలు ముస్తాబవుతున్నాయి.



## సాహసమే ఆమె పంథా..

%మహిళలు సైన్యంలో తమను తాము నిరూపించుకునే అవకాశాలను దాదాపు పదేళ్ల న్యాయపోరాటం తర్వాత దక్కించుకున్నారు. ఇటీవల సుప్రీంకోర్టు మహిళలకు పర్మినెంట్ కమిషన్ పొందే అవకాశం కల్పించాలని చరిత్రాత్మక తీర్పును వెలువరించింది. మహిళా అధికారులకు అనుకూలంగా ఈ తీర్పు రావడం వెనుక ఒక ప్రతిభావంతురాలి కృషి ఉంది. ఆమే ఐశ్వర్యా భాటి. న్యాయవిద్యలో బంగారు పతక గ్రహీత కూడా.. న్యాయస్థానంలో మరో లాయర్ మీనాక్షి లేఖితో కలిసి ఆమె ఈ కేసును వాదించారు. తాజాగా వచ్చిన తీర్పుతో మహిళలు ఆయా విభాగాల్లో కమాండ్ హోదా పొందేందుకు పోటీపడే అవకాశం కూడా లభించింది. దాదాపు 2003 నుంచి మొదలైన ఈ న్యాయపోరాటంలో మహిళలు ఎక్కడా తగ్గలేదు. ఫలితంగా వారు సైన్యంలో శాశ్వత ఉద్యోగాలు పొందేందుకు అవకాశం లభించింది. ఒకప్పుడు షార్ట్ సర్వీస్ కమిషన్ ద్వారా 14 సంవత్సరాలు ఉద్యోగం చేసి సైన్యం నుంచి బయటకు వచ్చాక మరో ఉద్యోగం కోసం వెతుక్కోవాల్సిన పరిస్థితి ఉండేది. కానీ తాజాగా వచ్చిన తీరు అమలైతే పర్మినెంట్ కమిషన్ మానసికంగా, శారీరకంగా సిద్ధమై అవకాశాలను అందిపుచ్చుకుని శాశ్వత ఉద్యోగం పొందవచ్చు. మహిళా అధికారుల తరఫున ఆమె వాదనలో దిట్ట..సంప్రదాయ రాజ్‌పుత్ కుటుంబానికి చెందిన ఐశ్వర్యకు వివాహం తర్వాత కూడా అత్తింటి నుంచి ప్రోత్సాహం లభించింది. దీంతో ఆమె ఇద్దరు పిల్లల ఆలనాపాలనా చూసుకుంటూనే ప్రాక్టీస్ కొనసాగిస్తోంది. ఇరవై సంవత్సరాల న్యాయవాద వృత్తిలో ఆమె 'ఆధార్ చట్టబద్ధత', వాయుసేనలో మహిళలకు సమానహక్కులు వంటి ప్రతిష్టాత్మక కేసులను వాదించింది. లక్ష్యశుద్ధి ఉంటేనే.. గమ్యాన్ని చేరుకోగలం.. ఎగరడానికి రెక్కలు ఒక్కటే సరిపోవు.. తగిన సాహసం కూడా ఉండాలి.. అని ప్రముఖ న్యాయవాది ఐశ్వర్యా భాటి సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన తరువాత చెప్పిన మాటలు. ఆమె పేరు సుప్రీం కోర్టులో తరచూ మార్మోగిపోతుంటుంది.



న్యాయవాద వృత్తిలో మహిళలు పెద్దగా రాణించలేరని ఎవరైనా అనుకుంటే గనుక ఈమె వాదించేటప్పుడు చూస్తే ఆ అపోహలు పటాపంచలైపోతాయి.

భాటి మాటల్లోనే ఆత్మవిశ్వాసం తొణికసలాడుతుంది. నిర్మాణాత్మకంగా ఆమె వాదనలకు ఎవరైనా ఫిదా అయిపోతారు. అంతర్జాతీయ న్యాయస్థానంలో కులభూషణ్ జాదవ్ కేసు వాదించే ప్యానల్‌లో కూడా భాటి సభ్యురాలు. సైనిక దళాల ప్రత్యేక అధికారాల చట్టంపై అభ్యంతరం చెబుతూ దాఖలైన కేసులోనూ దళాల తరఫున ఆమే వాదించారు. తాజాగా మహిళా ఎన్‌ఎస్‌సీ అధికారులకు పర్మినెంట్ కమిషన్ ఇవ్వాలంటే దిల్లీ హైకోర్టు 2010లో ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ కేంద్రం దాఖలు చేసిన పిటిషన్‌పై మహిళా అధికారులకు అనుకూలంగా వాదించారు. ఈ కేసులో మహిళా అధికారులకు అనుకూలంగా సుప్రీం తీర్పు వెలువరించింది. దీంతో సైనిక దళాల్లో నిర్దేశించిన విభాగాల్లో 'కమాండ్ హోదా' పోస్టుల్లో నియామకానికి వీలు కల్పించడం వల్ల పురుష అధికారుల తరహాలో మహిళా అధికారులూ కంపెనీ, బెటాలియన్ వంటి విభాగాలకు నాయకత్వం వహించడానికి వీలవుతుంది.

ఐశ్వర్య చిన్న వయస్సుల్లోనే మంచి పేరు తెచ్చుకున్నారు. జోధ్‌పూర్‌లో ఓ న్యాయవాదుల కుటుంబంలో జన్మించింది ఐశ్వర్య. తండ్రి సుప్రీంకోర్టులో న్యాయవాది. ఆమె సోదరుడు పుష్పేందర్ సింగ్ రాజస్థాన్ హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేస్తున్నారు. దీంతో ఐశ్వర్య కూడా న్యాయవిద్య వైపే మళ్లారు. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో క్యాంపస్ లా సెంటర్ నిర్వహించిన 'ఆల్ ఇండియా మూట్ కోర్ట్' పోటీలో 'బెస్ట్ స్టూడెంట్ అడ్వకేట్'గా నిలిచింది ఐశ్వర్య. జై నారాని వ్యాస్ విశ్వవిద్యాలయంలో న్యాయవిద్యలో బంగారు పతకం సాధించింది. 1999లో ఢిల్లీ హైకోర్టులో ప్రాక్టీస్ ప్రారంభించింది. గతేడాది మార్చిలో సుప్రీంకోర్టు ఈమెను సీనియర్ అడ్వకేట్‌గా ప్రమోట్ చేసింది. రాజస్థాన్ నుంచి ఈ ఘనత సాధించిన తొలి మహిళ ఈమే కావడం విశేషం. అప్పటికే 2017 నుంచి ఉత్తరప్రదేశ్ అడ్వకేట్ జనరల్‌గా పనిచేస్తున్నారు. అంతేకాదు సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ సెక్రటరీగా కూడా రెండు పర్యాయాలు పనిచేసింది. 'న్యాయవాద వృత్తిలో విజయాన్ని ఎప్పుడూ డబ్బుతో కొలవకూడదు. ప్రజల జీవితాల్లో వారు తెచ్చిన మార్పుతో కొలవాలి' అని చెబుతోంది ఐశ్వర్య.

## పోలీస్ టైలర్స్!




రండి.. వచ్చి చూడండి. చూసి నేర్చుకోండి. కత్తిరించడం కష్టం కాదు. నేర్చుకుంటే రానిది లేదు. కుట్టు మెషీన్ మీద కాలు పెట్టండి. మీ కాళ్ల మీద మీరు నిలబడండి. పైసలు సంపాదించండి. పదింతలు సంతోషంగా జీవించండి.. అంటూ పేదింటి ఆడబిడ్డల్ని ఆహ్వానిస్తున్నారు రాచకొండ పోలీసులు. పోలీస్ స్టేషన్ ఆవరణలో కుట్టుపని నేర్పుతున్నారు. చదువు లేదు. పని నైపుణ్యం తెలియదు. ఇంట్లో ప్రోత్సాహం అంతంతమాత్రమే. స్థానికంగా అవకాశాలూ లేవు. ఇలాంటి పరిస్థితుల్లో నాలుగు గోడల మధ్య బతుకీడ్చే మహిళల జీవితాల్ని అధ్యయనం చేయడానికి రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ (ఆర్‌కేఎస్‌కే) సభ్యులు పహాడీషరీఫ్, బాలాపూర్‌లో ఇల్లిల్లూ తిరిగారు. సర్వే చేశారు. సలీమా (షీ టీమ్స్ డీసీపీ), లతా రామసుబ్రహ్మణ్యం (ఇన్ఫోసిస్), పోలీసు అధికారులు నిఖత్, సావిత్రి, వలంటీర్లు జయప్రకాశ్ రాజు, నందిత, కమల్, అమిత్ మరికొందరు ఆ గణాంకాలను విశ్లేషించారు. ఫలితాలు హృదయాలను కదిలించేలా ఉన్నాయి. దాదాపు 1200 కుటుంబాల్లో దారిద్ర్యం తాండవిస్తున్నది. ఏ ఇంటికి వెళ్లినా నలుగురు, అయిదుగురు పిల్లలు. సంపాదించేది మాత్రం ఒక్కరే. చిన్న గదిలో గంపెడు కుటుంబం. ఆ పేదింటిలో మగ్గే తల్లులకు ఉపాధి చూపిస్తామని రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ భరోసా ఇచ్చింది.

**సంకల్పానికి పరీక్ష**

ఒక అడుగు ముందుకుపడింది. మరో అడుగు ముందుకేస్తే వాళ్ల జీవితాలూ వేగంగా మారిపోతాయని (అప్పటి) రాచకొండ పోలీస్ కమిషనర్ మహేశ్ భగవత్ భావించారు. అందుకు అవసరమైన బడ్జెట్ కేటాయించారు. అమలు బాధ్యత సలీమా (డీసీపీ, షీటీమ్స్), కరుణాకర్ రెడ్డి (షీ టీమ్స్, ఎస్ఐ)కి అప్పగించారు. పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో రేకుల షెడ్డు వెలిసింది. అందులో పది కుట్టు మెషీన్లు, కుర్చీలు, లైట్లు, ఫ్యాన్లతో 'ఉమెన్ ఎంపవరింగ్ రూరల్ యాస్పిరెంట్స్ (షీఎరా)' కుట్టుపని శిక్షణ కేంద్రం సిద్ధమైంది. 4 అక్టోబరు 2022న శిక్షణ మొదలైంది. కుట్టుపని నేర్చుకునేందుకు 36 మంది వచ్చారు.

కానీ ఎవరు బోధిస్తారు? శిక్షణ కోసం ఇద్దరు ఇన్‌స్ట్రక్టర్లను నియమించారు. 'నాలుగు రోజుల్లోనే ఒక రకం దుస్తులు కుట్టడం నేర్పిస్తాం' అని చెబుతారు ఇన్‌స్ట్రక్టర్ అమీనా బేగం. 'మొదటి రెండు రోజులు మార్కింగ్ నేర్పిస్తాం. తర్వాత కత్తిరించడం ప్రాక్టీస్ చేయిస్తాం. ఇక కుట్టడం అనేది మెషీన్ తొక్కినంత సులభం! చక్రం ఎంత స్పీడ్‌గా తిరిగితే డ్రెస్ అంత తొందరగా రెడీ అయిపోతుంది! ఆ తర్వాత మరో డ్రెస్ కోసం మార్కింగ్ నేర్పిస్తాం. ఇలా కుర్తా, పైజమా, పటియాలా, అంబ్రెల్లా టాప్, జాకెట్లు, పరికిణీలు, గౌన్లు, ఫ్రాక్‌లు కుట్టడం అలవాటు చేస్తాం. చివర్లో డీఆర్‌డీఏ అధికారులు టైలరింగ్ టెస్ట్ పెట్టారు. అందరూ పాసయ్యారు!' అని మొదటి బ్యాచ్ ముచ్చట్లు చెప్పారు అమీనా బేగం. ఉత్తీర్ణులకు సర్టిఫికెట్‌తోపాటు ప్రభుత్వమే ఉచితంగా కుట్టు మెషీన్లు ఇచ్చింది! వాళ్లంతా ఇప్పుడు ఇంటి దగ్గరే నాలుగు రూపాయలు వెనకేసుకుంటున్నారు.

**చిన్న కుటుంబం..**

కుట్టుపని శిక్షణ కోసం వచ్చే యువతుల కుటుంబాల్లో.. ఆటోడ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు, పెయింటర్లుగా పనిచేస్తున్నవారే ఎక్కువ. కొంతమంది వీధి వ్యాపారులూ ఉన్నారు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్న 16 మందిలో అఫ్రీన్ బేగం ఒకరు. ఆమె పహాడీ షరీఫ్‌లో ఉంటున్నది. పదో తరగతి పాసైంది. పెళ్లి తర్వాత చదువు ఆగిపోయింది. భర్త సంపాదన కుటుంబ ఖర్చులు, పిల్లల స్కూల్ ఫీజులకే సరిపోతుంది. ఇరుకిరుకు గదిలో ఉంటున్నారు. ఇంటి దగ్గరే టైలరింగ్ పని చేసుకోవడానికి వాళ్లాయన ఒప్పుకొన్నాడు. క్లాసులకూ పంపిస్తున్నాడు. ఇప్పుడామె సంతోషానికి హద్దుల్లేవ్! 'మా బంధువుల్లో ఆడవాళ్లెవరూ సంపాదనా పరులు కాదు. నాతోనే మొదలు. నేను కూడా సంపాదిస్తాను కాబట్టి పిల్లల్ని బాగా చదివించు కుంటా. మంచి ఇల్లు కట్టుకుంటా. నన్ను చూసి మా ఆడబిడ్డ కూడా నేర్చుకోవాలనుకుంటున్నది.

వచ్చే బ్యాచ్‌లో చేరతానని చెప్పింది. మా పిల్లకు టైలర్ పని వచ్చని మా అమ్మ అందరితో సంతోషంగా చెప్పుకొంటున్నది. రేపు నా పిల్లలు కూడా అంతే సంతోషంగా ఉంటారు' అంటూ అఫ్రీన్ బేగం మురిసిపోతున్నది! ఆడవాళ్లూ పని చేస్తే వేడినీళ్లకు చన్నీళ్లు తోడైనట్టు పేదింటి కష్టాలు తీరిపోతాయని మగవాళ్లూ ప్రోత్సహిస్తున్నారు. కారు చీకట్లలో కాంతి రేఖలాంటి 'షీ ఎరా' ప్రభావం మొదలైంది! వేయి మైళ్ల ప్రయాణమైనా ఒక్క అడుగుతో మొదలవుతుందన్నట్టు.. నస్రీన్ బేగం గడప దాటి కుట్టు మెషీన్ మీద కాలుపెట్టింది. 'కుట్టు పని నేర్చుకున్న తర్వాత.. మళ్లీ కాలేజీకి వెళ్తాను. బాగా చదువుకుని డాక్టర్ అవుతా' అంటున్నది. ఇక్కడికి వచ్చినప్పటి నుంచీ జీవితంలో ఎదగాలనిపించిందట. పది పాస్ అయింది. ఆమె అన్నయ్య ఈ మధ్యే దుబాయ్ నుంచి వచ్చాడు. తన సాయంతో కాలేజీకి వెళ్లి చదువుకుంటానని నస్రీన్ చెప్పింది. తొలి బ్యాచ్ కొన్ని జీవితాలను మార్చింది, రెండో బ్యాచ్ కూడా అనేక జీవితాల్లో వెలుగులు నింపింది. ఇక మూడో బ్యాచ్ వంతు. కుట్టుపని, పట్టుదల.. రెండూ ఉంటే ఇక తిరుగేముంది. ఆర్థిక విజయం దిశగా తొలి అడుగే.

# సరి కొత్త రకం సీతాఫలంతో మంచి లాభాలు..




సీతాఫలం పండ్లు అందరికి బాగా తెలిసిన పండు. ఈ పండ్లు ఎక్కువగా గుట్ట ప్రాంతాల్లో , కొండల్లో, రోడ్ల పక్కన , పొలం గట్లలో ఉండేవి. ఈ పండ్లు కేవలం చలికాలంలో మాత్రమే వస్తాయి. ఇప్పుడు రియల్ ఎస్టేట్ వచ్చాక ఈ చెట్లు పెద్దగా కనిపించడం లేదు. ఈ పంట ద్వారా కూడా ప్రస్తుతం రైతులకి మంచి లాభాలు వస్తున్నాయి. సీతాఫలం పండ్ల చెట్లల్లో రెండు కొత్త రకాలు ఉన్నాయి. ఈ రకాలని గ్రాఫ్టింగ్ ద్వారా తయారు చేశారు.ఈ రెండు రకాలని బాలానగర్, సూపర్ గోల్డ్ అని పిలుస్తున్నారు. బాలానగర్ వెరైటీ మొక్కలో చిన్న చిన్న ఆకులు ఉంటాయి. ఈ మొక్క గ్రాఫ్టింగ్ పద్దతిలో సాగు చేశారు. ఈ రకం మొక్కని నాటిన రెండు సంవత్సరాల తర్వాత పంట దిగుబడి వస్తుంది. ఈ మొక్క జూన్ లేదా జులై నెలలో పూతకు వస్తుంది. సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెలలో కోతలు కోసుకోవచ్చు.%రెండో రకం సూపర్ గోల్డ్ రకం. ఈ మొక్క కూడా గ్రాఫ్టింగ్ పద్దతిలో సాగు చేశారు. ఈ రకం మొక్కలను నర్సరీలో ఆరు నెలలు పెంచి రైతులకి ఇస్తారు. మొక్క నాటిన తర్వాత రెండు సంవత్సరాలు రెగ్యులర్గా ట్యూనింగ్ చేయాలి. ఈ మొక్కలని ఏపుగా పెరిగేలా పెంచాలి. ఎక్కువ కొమ్మలు వస్తాయి ఈ రకం మొక్కలో. రెండు సంవత్సరాలు పూర్తి అయ్యాక ఈ చెట్ల నుంచి దిగుబడి రావడం మొదలు అవుతుంది.

రైతుల ప్రాణాలకి ముప్పుగా మారిన టమాట ధర.!%మూడో సంవత్సరం నుంచి ఈ మొక్కలకి నీటిని ఇవ్వకూడదు. ఎండాకాలంలో ఈ మొక్కలు పూర్తిగా రెస్టింగ్ మోడ్లోకి వెళ్తాయి. ఈ కాలంలో ఎక్కువగా ఆకులు రాలిపోతాయి. మే నెలలో ఆకులని కత్తరించాలి. జూన్ నెలలో వర్షాలు రావడంతో ఆకులు చిగురించి మళ్ళీ పూత రావడం మొదలు అవుతుంది. ఈ రకం చెట్లులో స్వీయ పరాగసంపర్కం జరుగుతాయి.

సూపర్ గోల్డ్ రకంలో నవంబర్ నెలలో కోతలు మొదలు అవుతాయి. జనవరి నెల ఆకరిలో కోతలు పూర్తి అవుతాయి. ఈ రెండు రకాలకు కేవలం పూత వచ్చే సమయంలో మాత్రమే నీటిని ఇవ్వాలి. ఆ తర్వాత ఈ పంటకి ఎలాంటి నిర్వహణ పనులు ఉండవు. ఈ చెట్లకి పిండి నల్లి బెడద ఎపుడైనా ఉంటే ఒక లీటర్ నీటిలో 5 గ్రాముల సున్నం కలిపి చెట్లకి పిచికారీ చేయాలి. ఇలా చేస్తే పిండి నల్లి పూర్తిగా తొలగిపోతుంది.

సీతాఫలం పండ్లని పొలం దగ్గరే కొనుకుంటే రైతులు కిలో 50 రూపాయలకి అమ్ముతున్నారు. వ్యాపారులు పొలం దగ్గర కొనుగోలు చేసి మార్కెట్లో ఎక్కువ ధరకి అమ్ముతున్నారు. మార్కెట్లో కిలో 100–150 రూపాయలకి అమ్ముతున్నారు. ఈ చెట్లకి కేవలం నాలుగు నెలలు నీళ్లు, ఎరువులు ఇస్తే చాలు, ఆ తర్వాత ఈ చెట్లకి నీళ్లు కూడా ఇవ్వాల్సిన అవసరం ఉండదు. ఒక ఎకరంలో ఈ పండ్లను సాగు చేస్తే ఒక సీజన్లో 2–3 లక్షల లాభాలు వస్తాయి.

## మొక్కలో హార్మోన్ల ఉత్పత్తి వల్ల కలిగే లాభాలు ఏంటి.?



మనుషులు, జంతువులలో మాదిరిగానే మొక్కలలో హార్మోన్లు ఉత్పత్తి అవుతాయి. ఇవి మొక్కలలో కొన్ని భాగాల్లో సూక్ష్మ పరిమాణంలో తయారై ఇతర భాగాలకు ప్రయాణం చేసి మొక్క పెరుగుదల, అభివృద్ధిని ప్రభావితం చేస్తాయి. విత్తనం మొలకెత్తటం దగ్గర నుండి చెట్టు పుష్పించి, పిందె, కాయ అభివృద్ధి వరకు ఈ హార్మోన్ల ప్రభావం ఉంటుంది. విత్తనం తయారీ వరకు హార్మోన్లలు ఎక్కువ ప్రభావంగా ఉపయోగపడ్తాయి.

మొక్కలలో తయారయ్యే సహజ హార్మోన్లు 5 రకాలు:

1. ఆక్సిన్లు
2. జిబ్బరిన్లు
3. సైటోకైనిన్లు
4. పెరుగుదల నియంత్రించేవి
5. ఇథలీన్

1. ఆక్సిన్లు : ఇవి ముఖ్యంగా కొత్తగా విభజన చెందిన కణాల పరిమాణం పెరగడానికి ఉపయోగపడ్తాయి. మొక్కలలో సహజంగా తయారయ్యేది ఇండోల్ ఎసిటిక్ ఆమ్లం. విత్తనాలు మొలకెత్తడంలోను, చెట్టు పెరుగుదలకు, పూలు, కాయలు రాలిపోకుండా, వేర్లు పెరగడానికి తోడ్పడుతాయి.

–2023: పీజేటీఎస్ఏయూ లో ఘనంగా ముగిసిన అగ్రి యూత్ సమ్మిట్ –2023

ఆక్సిన్ల 3 రకాలు:

నాఫ్తలీన్ గ్రూపు : నాఫ్తలీన్ ఎసిటిక్ ఆమ్లం, బీటానేఫ్లాక్సీ ఎసిటిక్ ఆమ్లం, మిథైల్ ఎస్టర్ ఆఫ్ ఎన్.ఎ.ఎ.

ఫినాక్సీ గ్రూపు : 2,4 డైక్లోరో ఫినాక్సీ ఎసిటిక్ ఆమ్లం, 2,4,5 %––% ట్రైక్లోరో ఫినాక్సీ.

2. జిబ్బరిలెన్లు : మొక్క కణాలు బాగా పొడవుగా పెరగడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. మొక్కలలో దాదాపు 50 రకాల జిబ్బరిన్లు తయారు అవుతాయి. ఇందులో ముఖ్యమైనది జి.ఎ–3 ఉంటుంది. మొక్కలు పొడవుగా ఎదగటానికి, విత్తనం మొలకెత్తటానికి, గింజలు లేకుండా కాయల అభివృద్ధి వీటిని వాడుతారు.

3. సైటోకైనిన్లు: ఇవి కణ విభజనకు అవసరం అవుతుంది. జియాటిన్ అనబడే సహజమైన సైటోకైనిన్ మొదటిసారిగా మొక్కజొన్న గింజలలో కనుగొన్నారు.

4. పెరుగుదల నియంత్రించే హార్మోన్లు : ఇవి ఆక్సిన్లకు వ్యతిరేకంగా పని చేస్తాయి. మొక్క పెరుగుదలను తగ్గించి త్వరగా పూత రావటానికి వాడుతారు. మొక్కల్లో సహజంగా తయారయ్యే ఇటటరు ఆబ్సిసిక్ , మాలిక్ హైడ్రజైడ్ , ట్రై–అయిదో బెంజాయిక్ ఆమ్లం. ఆలుగడ్డ, ఉల్లిపాయలు నిలువలో మొలకెత్తకుండా చేయడానికి, గింజలు మొలకెత్తకుండాను, మొక్కల ఎత్తును తగ్గించి, గుబురుగా పెరగడానికి, త్వరగా పూత రావటానికి వాడుతారు.

5. ఇథలీన్: ఇది గాలి రూపంలో పని చేస్తుంది. కాయలు త్వరగా పండటానికి, మంచి రంగు రావడానికి తోడ్పడుతుంది. మామిడి, అనాస మొక్కలలో పూత రావటానికి తోడ్పడుతుంది.

## లిల్లీ పంటను ఇలాంటి నేలలో వేస్తేనే దిగుబడులు వస్తాయి..

లిల్లీ మురిపిస్తుంది. సువాసన లాభాలతో రైతుల మనస్సును మైమరిపిస్తోంది. పెద్దగా చీడపీడల బెడద లేకపోవడంతో సంప్రదాయ పంటలను వదిలిపెట్టి ఉద్యాన పంటలను ఎంచుకుంటున్నారు యువరైతులు. ముఖ్యంగా చీడపీడల లేని లిల్లీ సాగును ఎంచుకుంటున్నారు. దీంతో కొంతమంది రైతులు లిల్లీ పంటతో మంచి దిగుబడులను సాధిస్తు మార్కెట్లో లాభాలను అర్జిస్తున్నారు. అసలు లిల్లీ పంటకు ఎలాంటి నేలలు అవసరం, దానికి ఎలాంటి సస్యరక్షణ చర్యలు చేపట్టాలనే వివరాలు మనం ఇప్పుడు ఏరువాకలో తెలుసుకుందాం

**రోజు వారి ఆదాయాన్ని పొందవచ్చు**

లిల్లీ పంటను ఒకసారి నాటితే.. మూడేళ్ల వరకు పూల ద్వారా రోజు వారి ఆదాయాన్ని పోందవచ్చు.. ఈపంటకు ఇతర ఉద్యాన పంటల లాగా నర్సీరిలపై ఆధారపడే అవసరం లేదు.. ఎందుకంటే ఈపంట సాగుకు అవసరమైన దుంపలను తోటి రైతుల నుంచి సేకరించుకునే సౌలభ్యం ఉంది. మూడేళ్ల వయసున్న తోటల నుంచి సేకరించిన దుంపలను నాటేందుకు వినియోగించాలి. ఈపంటను అన్ని రకాల నేలల్లో సాగు చేయవచ్చు అయితే తేలికపాటి ఇసుక నేలలు, ఒండ్రు నేలల, ఎర్ర గరప నేలలు, వీటి సాగుకు చక్కటి అనుకూలంగా ఉంటాయి. పంట వేసిన పొలంలో నీరు నిల్వ ఉండకుండా మురుగు నీటి వసతి కల్పించాలి. లేకుంటే అనేక రకాల వ్యాధులు వ్యాపించి దిగుబడులు తగ్గే ప్రమాదం ఉంది.

సంవత్సరం పొడవునా ఆదాయాన్ని అందించే లిల్లీ పూల సాగు రైతులకు మంచి లాభాల బాట పట్టిస్తోంది. . పరిమళాలు వెదజల్లే లిల్లీ



పూలను అలంకరణలోను, బొకేలు, సుగంధ తైలాలు ఉత్పత్తిలోనూ అధికంగా వినియోగిస్తారు.

దాంతో లిల్లీ పూలు వాణిజ్యపరంగా ప్రపంచ మార్కెట్లో సైతం అన్ని కాలాల్లో నిలకడైన ధర లభిస్తుండడం వల్ల చాలా మంది రైతులు ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. లిల్లీ పూలు సమశీతోష్ణ స్థితి కలిగిన వాతావరణ పరిస్థితుల్లో పెరిగి అధిక దిగుబడులను ఇస్తాయి. ఎకరానికి 60వేల నుంచి 70వేల దిగుబడి వస్తుంది. లిల్లీ పూలను తామర పురుగులు, పేనుబంక, మొగ్గ తొలుచు పురుగు, నెమటోడులు ఆశించే అవకాశం ఎక్కువగా ఉంది.. కాబట్టి ఎప్పటికప్పుడు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



గతంలో కంటే ఇప్పుడు పెట్టుబడులు బాగా పెరిగిపోయాయి. మారుతున్న పరిస్థితులు కాలానుగునంగా హెచ్చుతగ్గులు అవుతున్నాయి. కనీస మద్దతు ధర లేక రైతులు విలవిల లాడుతున్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా రాక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నాకు. ఇక కౌలురైతులు పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఇలాంటి పరిస్థితులో లిల్లీ పూలసాగు రైతులకు మరింత చేరువగా ఉంటుది. ఒక్కసారి నాటితే మూడు సంవత్సరాల పాటు దిగుబడులు పోందవచ్చు. పెట్టిన పెట్టుబడులు కంటే ఎక్కువ లాభాలను అర్జించవచ్చు.. పూలకు మార్కెటు అన్ని వేళ్లలా ఉంటుది. మరీ ఇంకెందుకు అలస్యం మరీ స్టాట్ చేద్దామా..

## కొబ్బరిలో అంతర పంటగా కర్పూర రకం అరటి - రూ.18 లక్షల ఆదాయం






ఓ స్ఫూర్తి మనిషిని ఋషిని చేస్తుంది. ఓ ప్రోత్సహం ఉన్నత శిఖరాలకు చేరుకుంటుంది. ఓ ప్రేరణ ఎందరికో మార్గదర్శకం ఆవుతుంది%ొా%కంప్యూటర్ వదిలి నాగలి పట్టాడు.. వ్యవసాయం దండగ కాదు పండగ అని నిరూపిస్తున్నాడు నెల్లూరుకు చెందిన రైతు ప్రసాద్. ఉన్నతమైన చదువు, అమెరికాలో మంచి ఉద్యోగం. లక్షలలో జీతం అయినా ఎదో ఆసంతృప్తి, ఎదో సాధించాలని తపన. వ్యవసాయంపై ఇష్టంతో సొంత ఊరుకు చేరుకున్నాడు. ఆ యువరైతు గురించి మనం ఇప్పుడు ఏరువాకలో తెలుసుకుందాంపలువురికి ఆదర్శప్రాయం: నెల్లూరు జిల్లా, కె కోట మండలం, సాగిపాడు మండలంలో అతనికి 25 ఎకరాల మెట్ట భూమి ఉంది. ఎలాగైనా ప్రకృతి వ్యవసాయం చేసి పలువురికి ఆదర్శప్రాయం అవ్వాలని అనుకున్నాడు. అంతే ఉద్యోగం మానేసి కొన్ని రోజులు పాలేకర్ వద్ద శిక్షణ పొందాడు. ప్రకృతి వ్యవసాయం చేయడం నేర్చుకున్నారు. ఇక ఆలస్యం చేయకుండా వెంటనే పొలంలో దిగిపోయాడు.

ఇప్పుడు ఆఇంజనీర్ చేసిన అద్భుతాలను చూసేందుకు చాలా ప్రాంతాల నుంచి రోజుకు వంద మంది దాకా రైతులు వస్తున్నారు.

అంతర పంటగా కర్పూరం రకం అరటి: ప్రసాద్ వ్యవసాయంతో పాటు వాటి అనుబంధ వ్యాపకాలపై కూడా ఆసక్తి ఏర్పడింది. ముందుగా తనకున్న పొలంలో కొబ్బరి, అందులో అంతర పంటగా కర్పూరం రకం అరటి మొక్కలను నాటాడు. వీటికి తోడు కోకో, పశు గ్రాసం సాగును కూడా ప్రారంభించాడు. యంత్రాలకు బదులు చిన్నపాటి టిల్లర్ ను రంగంలోకి దింపాడు. కూలీల సమస్యలను కూడా తగ్గించుకున్నాడు. ఇలా రసాయనాలు తగ్గించుకుంటూ పొలం మొత్తం గో ఆధారిత వ్యవసాయం మొదలు పెట్టాడు. రసాయన ఎరువులను బదులుగా మొక్కల వద్ద ఆవు పేడతో నింపడం ప్రారంభించాడు. మొక్కల్ల మొదళ్ల వద్ద 9 అంగుళాల లోతు గుంతలు తీసి వర్షపు నీరు ఇంకేలా చేశారు.. కొబ్బరి ఆకులను కూడా సేంద్రీయ ఎరువుగా తయారు చేసుకుని వాడటం ప్రారంభించాడు. పొలంలో నాటిన మొక్కలు మొత్తానికి మల్చింగ్ చేయడంతో నీటి వాడకం కూడా గణనీయంగా తగ్గింది.

రూ.18 లక్షల ఆదాయం: ప్రసాద్ వ్యవసాయం ప్రారంభించినప్పుడు అతని పొలంలో సాగునీటి సమస్య తీవ్రంగా ఉండేది. నేల పరిస్థితులను గమనించి తక్కువ నీటితో ఎక్కువ ఫలసాయం వచ్చేలా పాలేకర్ విధానాలు అమలు చేశారు. జీరోబడ్జెట్ సాగు ప్రారంభించారు. ఆవుపేడ, ఆవు మూత్రంతో తయారు చేసిన జీవామృతంతో రసాయనక ఎరువుల ఖర్చు తగ్గించుకున్నాడు. మల్చింగ్ విధానాలు అమలు చేసాడు. బహుళ పంటలు పండించడం ద్వారా రూ.18 లక్షల ఆదాయం సంపాదిస్తున్నాడు. విజయవాడలో సేంద్రీయ ఉత్పత్తులను విక్రయించడానికి రిటైల్ అవుట్లెట్ తెరవడం ద్వారా కూడా మంచి ఆదాయం వస్తోందని ప్రసాద్ సగర్వంగా చెబుతున్నారు. సాగు ఖర్చులు పెరిగిపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్న నేటి రోజుల్లో వ్యవసాయం దండగ కాదు పండగ అని నిరూపించారు. మనిషి తలుచుకుంటే ఏదైనా సాధించగలడు అని నిరూపించాడు ఇంజనీర్, రైతురాజు అని నిరూపించాడు ఆ యువరైతు, వ్యవసాయంలో ఎలాంటి ఒత్తిడి ఉండదన ఈరైతు ఆరోగ్యకరమైన జీవితం గడుపుతూ, ప్రకృతితో మమేకం కావచ్చు అంటున్నాడు ప్రసాద్. అందుకే యువత వ్యవసాయంలోకి రావాలని పిలుపు నిస్తున్నారు.

# వేగం... ఓ వ్యసనం! వీడితేనే... పదిలం!!

**చేతిలో స్టీరింగ్... కాలి కింద యాక్సిలేటర్... నరాల్లోకి మైకం మత్తులా కమ్మేస్తుంది... రోడ్డుపై వాహనం వందమైళ్ల వేగంతో దూసుకెళ్తుంది... ఆ అంతులేని వేగం అదుపు తప్పినవేళ... కారు, బైక్ తలకిందులవుతుంది... దేన్నైనా బలంగా ఢీకొడుతుంది... పడుచు ప్రాయానికి నూరేళ్లు నిండుతాయి... ఒకటా.. రెండా.. ఎక్కడో ఒకచోట నిత్యం ఇలాంటి ఘోరాలు జరుగుతూనే ఉన్నాయి... అయినా కుర్రకారు వాటి నుంచి పాఠాలు నేర్వరే! ఇంతకీ వీళ్లిలా రెచ్చిపోతూ కన్నవాళ్లకు గర్భశోకం మిగల్చడానికి దారితీసే కారణాలేంటి? యువతని ప్రమాదాలవైపు డ్రైవ్ చేసే అంశాలేంటి? తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? మానసిక నిపుణులతో చర్చించాం. వారిచ్చిన సలహాలు.. అభిప్రాయాలు ఇవిగో.**

బైక్‌పై వేగంగా వెళ్తూ అదుపుతప్పి ఇద్దరు బీటెక్ కుర్రాళ్లు మృత్యువాత గుండెను మెలిపెట్టే ఇలాంటి సంఘటనలు రోజూ చూస్తున్నాం, వింటున్నాం. యువతకి థ్రిల్ కలిగించే వేగం ఎన్నో ప్రాణాల్ని కబళిస్తూనే ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం ప్రతి నాలుగు మరణాల్లో ఒకటి రోడ్డు ప్రమాదాల కారణంగానే సంభవిస్తోంది. అందులోనూ 15నుంచి 30 ఏళ్ల వయసువారే అత్యధికులవడం విషాదం. భారత్‌లో అయితే రోడ్డుప్రమాదం కారణంగా ప్రతి నాలుగు నిమిషాలకు ఒకరు చనిపోతున్నారు. అసలే కుర్రతనం... ఆపై యవ్వనాన్ని కవ్వించేలా క్షణాల్లో వంద కిమీల వేగం అందుకునే అత్యాధునిక కార్లు, బైక్‌లు. థ్రిల్, ఉత్సుకత, సాహసం పేరేదైతేనేం... దూసుకెళ్లడం షురూ. వంద కిలోమీటర్ల వేగంతో వెళ్తూ సడెన్‌గా బ్రేక్ కొట్టడం, సైడ్ పార్కింగ్ రాడ్‌ని రోడ్డుకి రాపాడిస్తూ నిప్పురవ్వలు రాజేయడం, అర్ధరాత్రి రేసింగ్‌లు... మద్యం, మత్తుపదార్థాలు తీసుకొని రోడ్డెక్కడాలు. వీటిలో అంతులేని ఆనందం వెతుక్కోవాలని చూస్తున్నారే తప్ప క్షణం ఏమరపాటులో పరలోకం చేరతామనే ప్రమాదాన్ని గుర్తించలేకపోతున్నారు యువత.



**స్టీరింగ్ ముందు :** ద్విచక్రవాహనం ఎక్కిన, స్టీరింగ్ పట్టుకున్న ప్రతి ఒక్కరూ ప్రమాదానికి గురవుతారా? వందమైళ్ల వేగంతో దూసుకెళ్తారా? 'కానేకాదు కాదు.. ఇంపల్సివ్ నేచర్ (దుందుడుకు స్వభావం) ఉన్నవారు మాత్రమే ఈ తరహా దుస్సాహసానికి ఒడిగట్టి ప్రమాదాల బారిన పడతారు' అంటారు సైకాలజిస్టు డా. టీఎస్‌రావు. వాళ్లకు ముందూ వెనకా ఆలోచన ఉండదు. వాహనం వేగంగా నడిపితే ఒకరకమైన థ్రిల్‌కి గురవుతారు. తర్వాత పరిణామాల గురించి అస్సలు ఆలోచించరు. సహజంగా మనిషిలో ఆలోచనల మెదడు, భావోద్వేగాల మెదడు ఉంటుంది. ఫీలింగ్ బ్రెయిన్ పాళ్లు ఎక్కువగా ఉన్నవారు అత్యుత్సాహాన్ని మాత్రమే కోరుకుంటారు. దీనికితోడు మద్యం, మత్తుపదార్థాలు తీసుకుంటే మనసు, శరీరం రెండూ నియంత్రణ కోల్పోతాయి.

**ఎందుకిలా? :** 'తాగుడు, పేకాటలాగే ర్యాష్ డ్రైవింగ్ కూడా వ్యసనమే' అంటారు మరో మానసిక నిపుణురాలు గీతా చల్లా. ఈ వ్యసనానికి లోనైన వాళ్లలో భయం, భక్తి ఏమీ ఉండదు. కారు పోతే కొత్త కారు వస్తుంది. డబ్బుతో దేన్నైనా మేనేజ్ చేయొచ్చనే అతి ఆత్మవిశ్వాసం. దాంతో తాగి డ్రైవ్ చేయడం, పొద్దంతా నిద్రపోయి రాత్రుళ్లు జల్సాలు చేయడం.. స్పీడ్ డ్రైవింగ్, రేసింగ్‌లో పాల్గొనడం తప్పు కాదనే భ్రమలో ఉంటారు. ఒకవేళ ఏదైనా పెద్ద ప్రమాదం జరిగి.. ప్రసార మాధ్యమాల్లో విపరీతమైన ప్రచారం జరిగినా వీళ్లలో చిన్నపాటి మార్పు రాదు అంటారు గీతా. వ్యక్తిగతంగా ఎలాంటి బరువు బాధ్యతలు లేకపోవడం.. కన్నవాళ్ల అతిగారాబం. ఇంకొందరు పిల్లలు నయానోభయానో తల్లిదండ్రులను ఒప్పించి కార్లు, బైక్ కొనేలా చేస్తుంటారు. డబ్బున్నవాళ్లే కాదు.. పేదవారిలో సైతం ఈ తరహా స్వభావం ఉన్న కుర్రకారు లేకపోలేదు. స్నేహితులు, సహాధ్యాయుల ప్రభావం వీరిపై బలంగా పనిచేస్తుంది. వాహనాల్ని వేగంగా నడిపిస్తేనే మజా అనుకుంటారు. స్పీడ్ డ్రైవింగ్ ఇష్టం లేకపోయినా స్నేహితుల ఒత్తిడికి తలొగ్గి వారితో జత కూడి ప్రాణాలు కోల్పోతున్నవారెందరో. 'యవ్వనంలో శారీరకంగా సంభవించే మార్పులు సైతం ఈ ధోరణికి కారణం అవుతాయి. శరీరంలోని కీలక హార్మోన్లలో ఎడ్రినలిన్ ఒకటి. దీన్నే 'ఫైట్ ఆఫ్ ఫ్లైట్ హార్మోన్' అంటారు. శరీరానికి ఉద్రేకం కలిగినపుడు ఈ హార్మోను విడుదలవుతుంది. కండరాలు బిగుసుకుంటాయి. రక్తప్రసరణ పెరుగుతుంది. శరీరం నొప్పులు నీరసం, బాధల్ని తాత్కాలికంగా విదుల్చుకుంటుంది. దీనివల్ల ఒక ప్రశాంతత, హాయి కలుగుతుంది.. ఈ హాయికి అలవాటుపడితే రాష్ డ్రైవింగ్ వ్యసనం ముదురుతుంది' అని మరో కోణం వివరిస్తారు టీఎస్ రావు.

**ఏం చేయాలి?**

ఒక ప్రమాదంలో ఒకరు చనిపోతే మొత్తం కుటుంబమే విషాదంలో మునిగిపోతుంది. పిల్లలపైనే ప్రాణాలు పెట్టుకున్న తల్లిదండ్రుల బాధైతే వర్ణనాతీతం. ఈ ప్రమాదాల్ని అరికట్టాలంటే ఏం చేయాలి? బాల్యం నుంచే పిల్లలకు డ్రైవింగ్, నిబంధనల పట్ల అవగాహన కల్పించాలి. 12 నుంచి 18 ఏళ్ల డ్రైవింగ్‌కి సరైన వయసు. తల్లిదండ్రులు, స్నేహితులు, గురువులు..వారిని ఉత్తమ చోదకులుగా తీర్చిదిద్దాలి. రవాణాశాఖ, పోలీసులు రోడ్డుభద్రతా వారోత్సవాలు, కౌన్సిలింగ్‌లు నిర్వహిస్తుంటారు. ఇలాంటివి పాఠాలుగా మార్చి తరగతి గదుల్లోనే బోధించాలి. ఎవరైనా ర్యాష్ డ్రైవింగ్ చేసినా, తాగి పట్టుబడ్డా ఇంకోసారలా చేయకుండా వారిలో పశ్చాత్తాపం కలిగేలా చేయాలి. వెబ్‌సైట్లలో, రోడ్డు కూడళ్లలో వారి ఫొటోలు పెడుతుండాలి. తప్పు చేస్తే శిక్ష వెంటనే అమలు చేయాలి. ఇంటికి చలానాలు పంపిస్తాం, తర్వాత చూస్తాం.. అంటే తప్పు చేసే వారిలో ఒకరకమైన నిర్లిప్తత, తేలికభావం వస్తుంది. సమ వయస్కులు, సినిమా తారలు.. సమాజంపై అత్యధిక ప్రభావం చూపిస్తారు. దుందుడుకు స్వభావం ఉన్నవాళ్లకు వీరితో పాఠాలు చెప్పించాలి. తాగితే రోడ్డుమీదకు రావొద్దు. రోడ్డుమీదికొచ్చినా వేగాన్ని నియంత్రించేలా కారు, బైక్ ఏర్పాట్లుండాలి. దానికన్నా ముందు వాహనం తాళంచెవి ఇచ్చేముందే కన్నవాళ్లు తమ పిల్లలు ఏం చేస్తున్నారో గమనించాలి. రాత్రి 11 నుంచి తెల్లవారు జామున 4 ప్రమాదాలు అత్యధికంగా జరిగే కాలం. అత్యవసరమైతే తప్ప ఈ సమయంలో వాహనాలు బయటికి తీయొద్దు. అతివేగం ఇష్టపడేవారు సాధ్యమైనంతగా వాటిని నడపకుండా దూరంగా ఉండాలి. స్పీడోమీటరుపై కుటుంబసభ్యుల ఫొటోలు అతికించుకోవాలి.

# గెలవడానికి... ఫెయిల్యూర్ సీవీ

డిగ్రీలు చేతికొచ్చింది మొదలు.. అర్హత, అనుభవాలతో చక్కని రెజ్యూమ్ క్రియేట్ చేసుకుంటారు. కానీ, మీరెప్పుడైనా ఫెయిల్యూర్ సీవీ (కర్యులమ్ వీటా) క్రియేట్ చేసుకున్నారా? 'ఏంటిది.. ఉద్యోగాల వేటలో ఉన్నప్పుడు శుభం పలకకుండా.. ఓటములతో కూడిన ఫెయిల్యూర్ సీవీ గురించి మాట్లాడతారేంటి?' అనేగా మీ సందేహం. అయితే, మీకు ఫెయిల్యూర్ సీవీ గురించి తెలియదన్నమాట. ఇప్పటికైనా తెలుసుకుని రాసేయండి. చేజిక్కించుకోవాల్సిన మరెన్నో విజయాలకు ఈ సీవీ దారి చూపిస్తుంది. ఈ ఫెయిల్యూర్ సీవీ మీ కోసం మీరు రాసుకునేది. ఒకటి రెండు పేజీల రెజ్యూమ్ మీ కెరీర్‌కి ముందు మాట అయితే.. ఫెయిల్యూర్ సీవీ మిమ్మల్ని మీరు తర్కించుకుని రాసుకునే పుస్తకం అన్నమాట.

**ఎలా క్రియేట్ చేయాలి?**

రెజ్యూమ్‌లో అర్హతలు, వర్క్ ఎక్స్‌పీరియన్స్, మీకు ఉన్న అదనపు అర్హతల గురించి చూడ చక్కగా రాస్తారు. అది చదివిన వారు మీరు రాసిన వాక్యాల మధ్యే ఆలోచించొచ్చు. కానీ, మీకు తెలుసు రెజ్యూమ్ వెనుక జర్నీ గురించి. వాటికి అక్షర రూపం ఇస్తే మీ ఫెయిల్యూర్ సీవీ రూపుదిద్దుకుంటుంది. మీకు ఇంజినీరింగ్‌లో 70 శాతమే ఎందుకు వచ్చింది? ఏడాదిగా ఉద్యోగాల వేటలో ఉన్నా ఎందుకు ఉద్యోగం సాధించలేకపోతున్నారు? ఇంటర్వ్యూల్లో అడిగే ప్రశ్నలకు ఎందుకు తడబడుతున్నారు? లోపం ఎక్కడుంది?.. లాంటి ప్రశ్నలకు సమాధానం దొరకాలంటే మీకు ఫెయిల్యూర్ సీవీ ఉండాల్సిందే. కాస్త ఓపికతో మీ లోపాల్ని గ్రహించి రాసుకోండి. ఇతరులకు సమర్పించే పత్రం కాదు. మీకు మీరు ఇచ్చుకొనే ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇది. నిజాయితీగా నిశిత పరిశీలనతో రాసుకోండి. మీ పరాజయాలు, పరిధుల్ని రాసుకుని, వాటి పక్కనే మీలోని పాజిటివ్ అంశాల్ని జోడించండి. ఎక్కడ లోపం ఉందో విశ్లేషించండి. దీంతో ఉద్యోగాల వేటలో చేసిన తప్పులే మళ్లీ చేయడానికి ఆస్కారం ఉండదు.

**ఏం నేర్చుకోవాలి?**

ఇంటర్వ్యూకి డైనమిక్‌గా రెడీ అయ్యి వెళ్లడానికి ముందే మీరెంత వరకూ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నారో తెలుసుకునేందుకు వీలుంటుంది. బలహీనతల్ని వెతికి పట్టుకునేందుకు రాసుకునే పత్రమే ఫెయిల్యూర్ సీవీ. పొందాలనుకునే ఉద్యోగం పట్ల మీరెంత నిబద్ధతతో ఉన్నారో ఇంటర్వ్యూ చేసేవారి కంటే ముందే మీకే తెలుస్తుంది. అంతేకాదు.. గతంలో మీరు చేసిన తప్పుల్ని ఒప్పుకొంటూ.. అవి పునరావృతం కాకుండా జాగ్రత్త పడొచ్చు. మీతో మీరు సెల్ఫ్‌చెక్ చేసుకోవడంతో.. గుర్తుంచుకోవాల్సిన అంశాలు మదిలో బలంగా నాటుకుంటాయి. అప్పటి వరకూ అత్యంత ఎక్కువ ఒత్తిడికి గురి చేసిన ఓటమిపై విజయం మీదవుతుంది.

**అందుకో సమాధానమే!**

ఇంటర్వ్యూల్లో మీరు సాధించిన విజయాలే కాదు. మీకు ఎదురైన ఓటముల గురించీ అడగొచ్చు. వాటిని మీరెలా స్వీకరిస్తారో తెలుసుకునే ప్రయత్నం చేస్తారు. అలాంటప్పుడు మీ నుంచి వచ్చే సమాధానంలో మానసికంగా మీరెంత బలమైన వ్యక్తో తెలుస్తుంది. మీ కంటూ ఓ ఫెయిల్యూర్ సీవీ ఉంటే.. తడుముకోరు. సూటిగా వారి కళ్లలోకి చూస్తూ సమాధానం చెబుతారు. మీరు చేపట్టిన ప్రాజెక్టు ఎందుకు సక్సెస్ కాలేదో వివరిస్తారు. చేసిన పొరపాట్ల నుంచి మీరేం నేర్చుకున్నారో ఆత్మవిశ్వాసంతో చెబుతారు. ఎదుటివారిని నిందించడం మానేసి మీరు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటే బాగుండేదో వివరిస్తారు. దీంతో మీలోని నాయకత్వ లక్షణాలు స్పష్టంగా కనిపిస్తాయి. అంతే.. యూ విల్ విన్.

**'రివ్యూ' రాయడమే**

ఓడిపోతున్నామంటే గెలవడానికి ప్రయత్నిస్తున్నట్టే. ఎప్పటికైనా గెలవాలంటే? ఎందుకు ఓడిపోతున్నామో తెలుసుకోవాలి. ఉదాహరణకు చదువుకి తగిన ఉద్యోగం చేయాలనేది మీ కోరిక. ఇంటర్వ్యూల్లో పదే పదే ఫెయిల్ అవుతున్నారంటే.. ఎక్కడో మీరు పసిగట్టలేని లోపం మిమ్మల్ని ఇంటర్వ్యూ గేటు దాటనివ్వడం లేదు. అప్పుడు నిత్యం మీరు ఫార్వర్డ్ చేసే రెజ్యూమ్‌తో పాటు 'సెల్ఫ్ రెజ్యూమ్' క్రియేట్ చేసుకోండి. అది మీ సినిమాకి మీరు రాసుకునే రివ్యూ అన్నమాట. నిజాయితీగా రాస్తే లోపాలు ఎక్కడున్నాయో తెలుస్తాయ్. ఒకవేళ మీ సెల్ఫ్ రెజ్యూమ్‌లో మీకు తప్పులు దొరకకుంటే.. అమ్మకో.. నాన్నకో ఫార్వర్డ్ చేయండి. లేదంటే.. మీ ప్రియ మిత్రులకు పంపండి. సూచనలు కోరండి.



# ఉడుకురక్తానికి గుండెపోటా?



యువత చాలావరకు ఎక్కువసేపు కూర్చొని ఉండే ఉద్యోగాలు చేస్తున్నది. అయితే ఎక్కువ సేపు కూర్చుని ఉండే యువతను వైద్యులు హెచ్చరిస్తున్నారు. రోజుకు 9 గంటలకు పైగా కూర్చుండే ఉద్యోగం గనుక చేస్తే తప్పనిసరిగా కొన్ని అలవాట్లు చేసుకోవాలని చెప్తున్నారు.

ఇటీవల నార్వేజియన్ స్పోర్ట్స్ స్కూల్‌కు చెందిన పరిశోధకులు ఓ అధ్యయనం నిర్వహించారు. ఇందులో కూర్చుని 9 గంటలు పనిచేసే వారికి గుండెపోటు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. వీరు కనీసం రోజుకు 30 నిమిషాలు వ్యాయామం చేయాలని పేర్కొన్నారు. గుండెకు మేలు చేసే ఆహారాన్ని తీసుకోవాలని చెబుతున్నారు. రోజుకు తొమ్మిది గంటలు పనిచేసే 36 వేల మంది యువతపై అధ్యయనం చేశారు. వీరిలో శారీరక శ్రమ చేయని వారి గుండె పనితీరు మందగించిందని పేర్కొన్నారు. ఎక్కువ సేపు కూర్చొని ఉండేవారు కచ్చితంగా ప్రతిరోజూ వ్యాయామం చేయాలని వైద్యులు సూచిస్తున్నారు.

# వాట్సాప్ థీమ్ మార్చుకోవచ్చు




రోజురోజుకూ కొత్త అప్‌డేట్స్‌తో యూజర్లను మరింత మెప్పిస్తున్నది వాట్సాప్. తాజాగా మరో సరికొత్త అప్‌డేట్ ఇవ్వనుంది. గ్రీన్ కలర్‌లో ఎప్పుడూ కనిపించే వాట్సాప్ కలర్‌ను ఈ ఫీచర్‌తో మార్చుకోవచ్చు.

ఇన్నాళ్లు వాట్సాప్‌లో వాల్‌పేపర్ మాత్రమే మార్చుకునే సదుపాయం ఉంది. దానికి బదులు ఇప్పుడు థీమ్ కూడా మార్చుకోవచ్చు. వాల్ పేపర్ మార్చుకుంటే చాటింగ్ డిస్‌ప్లే స్క్రీన్ మాత్రమే కనిపిస్తుంది. దీని కోసం ఫొటో అయినా కలర్ బ్యాక్‌గ్రౌండ్ అయినా పెట్టుకోవచ్చు. ఇప్పుడు థీమ్ చేంజ్ వస్తే థీమ్‌ను బట్టి ఐకాన్‌లలోనూ మార్పును గమనించవచ్చు. అంతేకాదు, దీంతోపాటు వాట్సాప్ స్టిక్కర్లను యాప్‌లోనే ఉండేలా.. అంటే ఈమోజీలలాగే వాడుకునేందుకు వీలుంది. ఇప్పటికే టెస్ట్ వెర్షన్‌లా గ్రీన్ కలర్ థీమ్‌ను విడుదల చేసింది వాట్సాప్.

స్పందనను బట్టి ఆండ్రాయిడ్ వెర్షన్లలోనూ అందించేందుకు కృషి చేస్తున్నది. సోషల్‌మీడియాకు అనుగుణంగా అప్‌డేట్ అవ్వాలనే ఉద్దేశంతో ఇలా థీమ్స్ మార్చుకునే సౌకర్యం కల్పిస్తున్నట్లు వాట్సాప్ వెల్లడించింది.

# ఎగిరే జింక-1

**మధిర సుబ్బన్న దీక్షితులు 1930వ దశకంలో రచించిన కాశీమజిలీ కథలు అప్పట్లో ఆబాలగోపాలాన్ని అలరించాయి. తెలుగు సాహిత్యంలో తప్పకుండా చదవాల్సిన గొప్ప గ్రంథాల్లో కాశీమజిలీ కథలు ముఖ్య స్థానాన్ని ఆక్రమించాయి. పన్నెండు భాగాలుగా వెలువడిన ఈ గ్రంథంలోని మూడోభాగం కథలు ప్రస్తుతం మీరు చదువుతున్నారు.**



కుంభకోణం పట్టణాన్ని విజయకేతుడనే రాజు పాలిస్తున్నాడు. ఆయన ఒక్కగానొక్క కొడుకు కందర్పుడు. పేరులోనూ, రూపంలోనూ మన్మథుడే. అతనికి చిన్నతనం నుంచి దేశవిదేశాల్లోని వింతలు చూడాలని కోరిక. కానీ దేశాటనం అంటే మాటలతో పని కాదు.

'తల్లిదండ్రులతో చెబితే వెళ్లనివ్వరు. ఒకవేళ వారు ఒప్పుకొన్నా తక్కువ వ్యవధిలో దేశాలన్నీ చూసిరావడం అసాధ్యం. గట్టిగా ప్రయత్నిస్తే భరతఖండంలోని యాభై ఆరు దేశాలనూ చూడొచ్చు. మిగిలిన వాటిమాటేమిటి?! ఆకాశంలో ప్రయాణిస్తేకానీ చేరుకోలేని ద్వీపాలు, దేశాలెన్నో ఈ భూమండలంలో ఉన్నాయని చెప్పుకొంటారు. వాటిని చూడటం ఎలా?' అనే ఆలోచనలే అనుక్షణమూ కందర్పుడిని బాధించేవి. యుక్తవయసు వచ్చిన తరువాత తన మనసులోని భావాలను ఒక ఉపాధ్యాయునితో పంచుకున్నాడు. కానీ ఆయన సైతం..

"వత్సా! నీ తండ్రి వృద్ధుడు. నువ్వు ఆయనకు సహకరించాలి. రాజ్యభారాన్ని పంచుకుని ప్రజలను న్యాయంగా పాలించాలి. అంతేకానీ వెర్రి ఊహలు చేయకు" అని హితవు పలికాడు.

**కందర్పుడు ఆ మాటలకు అంగీకరించలేదు.**

"ఆచార్యా! విస్తారమైన ఈ భూమిపై మన రాజ్యం ఏపాటిది? మావంటి రాజులు ఎందరు లేరు? మీ ఇంటిలో మాత్రం ప్రజలు లేరా? వారికి మీరు మాత్రం ప్రభువులు కాదా? నా ప్రజలమీద నాకుమాత్రం అంతకంటే అధికారాలేం ఉంటాయి? వీటిపైన నాకు ఆసక్తి లేదు. మనుచరిత్రలో ప్రవరాఖ్యుని చరిత్ర చదివిన కొద్దీ నాకు దేశాటన పట్ల ఆసక్తి పెరిగిపోతున్నది. ఔషధాల వల్ల, యంత్రాలవల్ల మన పూర్వికులు ఇతరులకు సాధ్యంకాని దూరతీరాలకు ప్రయాణించారని కావ్యాలు వర్ణిస్తున్నాయి కదా?! దయచేసి అటువంటి విశేషాలేమైనా మీకు తెలిస్తే చెప్పండి" అని పదేపదే అడిగాడు.

**అందుకు ఆ ఉపాధ్యాయుడు..**

"రాకుమారా! మన నగరంలో మణివర్మ ఉన్నాడు. వారు వంశపారంపర్యంగా యంత్రాలు చేయడంలో, తంత్రాలు పన్ని రూపాలు మార్చడంలో ఆరితేరినవారు. మణివర్మ ముత్తాతకైతే సాక్షాత్తూ విశ్వకర్మ అని పేరుండేది. ఆయన స్వయంగా ఒక కీలుజింకను తయారుచేసుకుని, దానిమీద దేశాలన్నీ తిరిగేవాడట. నా అంచనా నిజమైతే ఆ జింక ఇప్పటికీ మణివర్మ ఇంట్లోనే ఉండి ఉంటుంది" అని చెప్పాడు.

"అయితే పదండి. మణివర్మ ఇంటికి వెళ్దాం" ఆసక్తిగా అడిగాడు కందర్పుడు.

**ఉపాధ్యాయుడు పెదవి విరిచి..**

"మణివర్మ మహామూరుడు. అనుమతిలేనిదే చీమనైనా తన ఇంట్లోకి రానీయడు. తాను ఇల్లు వదిలి బయటికి రాడు. అటువంటివాడి వద్ద నేర్పుగా పని సాధించుకోవాలి" అని చెప్పాడు.

ఆ నిమిషం నుంచి కందర్పుడు అదే పనిలో ఉన్నాడు. ఒకనాడు సామాన్య పౌరునిలా వేషం వేసుకుని బయల్దేరాడు. కంచుకోటలా ఎత్తయిన ప్రహరీ, పటిష్టమైన సింహద్వారం కలిగిన మణివర్మ ఇంటికి కొద్దిదూరంలో నిలబడి వచ్చేపోయేవారిని గమనించసాగాడు. కొంతసేపటికి మణివర్మ ఇంట్లోంచి ఒక వృద్ధుడు బయటికి వచ్చాడు. కందర్పుడు అతనితో మెల్లిగా మాట కలిపాడు. మణివర్మ ఇంటి సంగతులు కొన్ని రాబట్టాడు.

"మణివర్మ కోపదారి మనిషి. భార్యను చీటికిమాటికి కొడుతుంటాడు. మనుమరాలైన సుభద్రను మాత్రమే ప్రేమగా చూస్తాడు. ఎప్పుడూ తన గదిలో ఒంటరిగా ఉండి, శక్తిపూజ చేసుకుంటూ ఉంటాడు. సుభద్ర చక్కటి పూలతోట ఒకటి పెంచుకుంటున్నది. నేను తోటమాలిగా పనిచేస్తున్నాను" అని వృద్ధుడు చెప్పుకొచ్చాడు.

ఆ విషయాలన్నీ పదేపదే తర్కించుకున్న తరువాత, "తాతా! నువ్వు నాకో సాయం చేసిపెట్టాలి. ఆరోగ్యం సరిగాలేదని వంకపెట్టి, నీకు సహాయకునిగా నీతోపాటు నన్ను కూడా పనికి తీసుకెళ్లు" అని కందర్పుడు బతిమాలాడు.

"ఈ సంగతి మణివర్మకు తెలిస్తే తోలు ఒలిచేస్తాడు. ఆయన అనుమతి లేకుండా పురుగైనా ఆ ఇంట్లో కాలుపెట్టలేదు" అని భయపెట్టాడు వృద్ధుడు. అతని చేతిలో వరహాలమూట పెట్టాడు కందర్పుడు. వృద్ధుడి కళ్లు మెరిశాయి. మరునాడు ఇద్దరూ కలిసి మణివర్మ ఇంటికి వెళ్లారు. సుభద్ర తలుపు తీసింది. ముసలాయనతోపాటు కందర్పుడు కూడా లోపలికి ప్రవేశించడం ఆమె గమనించలేదు. కానీ, కందర్పుడు తేరిపార చూశాడు. ఆమె ముఖ కవళికలను

**మనసులో ముద్రించుకున్నాడు.**

వృద్ధుడు మొక్కలకు నీళ్లు తోడుతుంటే.. కందర్పుడు ఓ చెట్టుకింద మట్టిలో పుల్లతో గీస్తూ ఆడసాగాడు. కొంతసేపటికి సుభద్ర వచ్చింది.

"ఏమయ్యా! ఆ ముసలాయన అంతలా కష్టపడుతుంటే నువ్వు మాత్రం సోమరిపోతులా కూర్చున్నావేం?! కూలి తీసుకోవడం లేదా?" అని నిలదీసింది.

"ఏం చేయను మరి.. నాకీ మోటుపని అలవాటు లేదు. తోడుగా ఉండమని తాత పిలిస్తే వచ్చాను. నాకు తెలిసిన పని ఇదొక్కటే" అని కందర్పుడు ఆమె చేతికి ఒక చిత్రపటాన్ని చూపించాడు. అందులో ఒక సుందరమైన ఉద్యానంలో ఆలుమగలు విహరిస్తున్నట్లు గీశాడు.

"ఈ అమ్మాయి బొమ్మ నా పోలికలో గీశావేం?!" అడిగింది సుభద్ర. కందర్పుడు నవ్వి ఊరుకున్నాడు.

"అబ్బాయి బొమ్మ నీ పోలికలో ఉన్నట్లుందేం?!" అని కోపం ప్రదర్శించింది. "అవునా! నాకు తెలియదే.." అమాయకత్వాన్ని నటించాడు కందర్పుడు. ఆమె కోపమూ, అతని అమాయకత్వమూ రెండూ నిజమైనవి కావు. ఆ తరువాత వాళ్లిద్దరి మధ్య చాలా సుదీర్ఘమైన సంభాషణ నడిచింది. కానీ ఆ మాటలేవీ అక్షరాల్లో ఒదగవు. అదంతా ఒట్టి కళ్ల భాష మాత్రమే.

**ఆ భాషకు ముగింపుగా సుభద్ర..**

"నాకు చిత్రలేఖనం నేర్చుకోవాలని చాలాకాలం నుంచి ఆశ. నేర్పించగలవా?" అని అడిగింది.

అందుకు కందర్పుడు ఒప్పుకొని.. అప్పటికప్పుడే ఆమెకు బోధన ప్రారంభించాడు. బొమ్మగీస్తున్న సమయంలో అతని వేళ్లకేసి ఆదమరుపుగా చూసే సరికి రత్నపుటుంగరం తళుక్కున మెరిసింది.

"ఎవరు నువ్వు? ఇంత డబ్బున్న వాడివి కూలిపనికి ఎందుకు వచ్చావు?!" అని నిలదీసింది. "చల్లకు వచ్చి ముంతదాచిపెట్టడం ఎందుకు?! నేను యువరాజు కందర్పుడను" అని చెప్పాడు.

**ఆ మాటలతో నిలువెల్లా కంపించిపోయింది సుభద్ర.**

"యువరాజులవారా? మా ఇంటికి వేంచేశారా?! ఇంతసేపూ నేను మిమ్మల్ని మామూలు కూలివాడిలా పరిగణించానా?!" అని అస్థిమితంగా అటూ ఇటూ తిరుగుతూ తన మనసులోని కలవరపాటును ప్రదర్శించింది. ఉన్నట్లుండి అతని పాదాలకు నమస్కరించింది.

**ఆమెను లేవనెత్తి..**

"అమ్మాణీ! మరేమీ పరవాలేదు. నేను నీ సహాయం కోరి వచ్చాను. మీ తాత సాక్షాత్తూ విశ్వకర్మ అవతారమేనని చెప్పుకొంటారు. మీ ఇంటిలో ఎన్నెన్నో వింత వస్తువులు ఉన్నాయని విన్నాను. వాటిని చూడాలని నా కోరిక. చూపగలవా?!" అడిగాడు కందర్పుడు.

**గుండెల మీద చేయి వేసుకుని..**

"మా తాతకు తెలిస్తే నా తల తీస్తాడు" అని చెప్పింది.

"మనసుంటే మార్గముండదా?! ఇంత దయగల దానివి ఈమాత్రం సాయం చేయలేవా" అంటూ కన్ను గిలిపాడు కందర్పుడు.

**దాంతో మరింత తబ్బిబ్బుపడింది సుభద్ర.**

"ఒక పనిచేయండి. రాత్రి పొద్దుపోయేదాకా ఓపిక పట్టండి. ఆ తరువాత మనం తాత గదిలోకి వెళ్లవచ్చు" అని చెప్పి, కందర్పుణ్ని తన గదిలోకి తీసుకుపోయింది.

అన్ని పనులూ పూర్తిచేసి, తాళపుచెవులు దొంగతనంగా తీసుకువచ్చింది. కందర్పుని తీసుకుని, వింత వస్తువులున్న గదిలో ప్రవేశించింది.

"నేను, మా తాత కాకుండా ఈ గదిలోకి వచ్చిన మూడోవ్యక్తి మీరే" అన్నది సుభద్ర.

"నిజమా!" అంటూ ఆమె భుజాలమీద చేయివేసి, అక్కడున్న విశేషాలన్నీ ఒక్కటొక్కటిగా చూడసాగాడు కందర్పుడు. చివరగా అతడు అన్వేషిస్తున్న తోలుజింక కనిపించింది. దీపపు వెలుగులో పరిశీలించి చూడగా దానిపై ఒక శాసనం ఉంది. అందులో..

'ఈ తోలుజింక కుడిచెవిలోఉన్న బిరడా తీసి, నోటితో గాలి పూరించాలి. అప్పుడిది గుర్రంలా లేచి నిలబడుతుంది. మళ్లీ బిరడా బిగించి, దీనిని అధిరోహించాలి. కుడి, ఎడమలకు ప్రయాణించడానికి దీని చెవులే మీటలుగా పనిచేస్తాయి. నెత్తిమీద ఉన్న సీలను కుడికి, ఎడమకు తిప్పడం ద్వారా పైకి, కిందికి కూడా ప్రయాణించవచ్చు..' అని రాసి ఉంది.

జింకను తిరిగి అక్కడే పెట్టేసి, సుభద్రవైపు తిరిగాడు కందర్పుడు. ఆమె చిబుకాన్ని కుడిచేతి చూపుడువేలితో ఎత్తిపట్టుకుని, చూపులో చూపు నిలిపి..

"నీకు నామీద ఎంత అనురాగం లేకపోతే.. ఇంత విలువైన వస్తువులను నాకు చూపిస్తావు?! దీనికి ప్రతిఫలంగా నీకేం ఇవ్వగలను?! నా ప్రియపత్నిగా చేసుకుంటానని బాస చేస్తున్నాను. నన్ను అంగీకరిస్తావు కదూ!" అన్నాడు.

ఆమె సిగ్గుపడి కన్నులు వాల్చింది. అతడామె అధరాన్ని చుంబించాడు. మరో అడుగు ముందుకు పడకముందే ఇద్దరూ విడివడ్డారు.

"సుభద్రా! మా తల్లిదండ్రులను ఒప్పించి కానీ, నిన్ను చేపట్టలేను. ప్రస్తుతానికి మన ప్రేమచిహ్నంగా ఈ తోలుజింకను నాతో తీసుకుపోతున్నాను. మీ తాతకు అనుమానం రాకుండా ఉండేందుకు అచ్చంగా దీనిలాగే ఉండే మరోజింక తయారుచేయించి పంపిస్తాను" అని చెప్పాడు కందర్పుడు.

ఏదో మత్తు జల్లిన దానిలా ఏమీ మాట్లాడలేక పోయింది సుభద్ర. ఆమె చూస్తుండగానే జింకను పూరించి, గాలిలోకి ఎగిరి చీకట్లో కలిసిపోయాడు. ఎవరికీ తెలియకుండా, ఒక శిల్పిచేత ఆ జింకకు నకలు తయారుచేయించి, సుభద్రకు అందేలా చేశాడు. అనంతరం తన ఉపాధ్యాయునికి ఆ జింకను చూపించి..

"ఆర్యా! మీ అనుగ్రహం వల్ల నేను తలపెట్టిన కార్యం సఫలమైంది. హిమాలయాలకు ఆవల ఉన్న దేశాలను చూసి రావాలని అనుకుంటున్నాను. ఒక్కమాసంలోగా తిరిగివస్తాను. నేను వెళ్లిన తరువాత మా తల్లి దండ్రులు బెంగపెట్టుకోకుండా మీరే చూసుకోవాలి" అని కోరాడు.

మరునాడే చీకటిపొద్దున కొన్ని ఆహార పదార్థాలను మూటగట్టుకుని తోలుజింకను పూరించాడు.

దానిని అధిరోహించి.. 'జయ పరమేశ్వరా!' అంటూ మర తిప్పాడు. వెంటనే జింక ఆకాశంలోకి ఎగిరింది. కందర్పుడు ఉత్తరాభిముఖంగా ప్రయాణించసాగాడు. గరుత్మంతుని కంటే వేగంగా జింక ఎగురుతున్నది. చిన్న కుదుపుకానీ, ప్రయాణపు బడలిక గానీ లేవు. మధ్యాహ్నా వేళకు హిమాలయాలకు చేరి, అక్కడ కొంతసేపు విశ్రమించాడు. మళ్లీ జింకనెక్కి మరింత ఉత్తరానికి పోయాడు. హిమాలయాలకు ఆవలివైపు అనేక పర్వతాలు, అడవులు దాటాడు.

మరొక్క జాములో సాయంత్రం కానుందనగా, అశేష జనవాహినితో నిండిన మహాపట్టణాన్ని గగనతలం నుంచి చూశాడు. ఊరి బయటనే కిందికి దిగి, తోలుజింక ఎడమచెవి బిరడా తీయగానే.. గాలిపోయి, కుంచించుకు పోయింది. దానిని చుట్టచుట్టి చంకలో పెట్టుకుని పట్టణంలో ప్రవేశించాడు. పది అడుగులు నడిచాడో లేదో రక్షకభటులు అడ్డం వచ్చారు.

"ఎవరు నువ్వు? ఏ దేశం వాడివి? సుంకం చెల్లించకుండా పట్టణంలోకి రావడానికి వీల్లేదు" అన్నారు.

కందర్పునికి వాళ్ల భాష అర్థం కాలేదు. అతడేదో చెప్పబోయాడు. అంతలోనే.. "వీడు తోలు కూడా తీసుకు వస్తున్నాడు. దీనికి వేరుగా సుంకం కట్టాలి. పదవయ్యా! కొత్వాల్ వద్దకు" అంటూ తోలుజింకను లాక్కుని, మెడమీద చెయ్యివేసి ముందుకు తోశారు.



## ఇకమతులోడి దగ్గర పైసలు కొట్టేయబోయి ఈపు సాపు చేసుకున్న దొంగోడు

ఎ ఒక ఊర్లె ఒక ఇకమతులోడు ఉంటుండె. బమ్మిని తిమ్మిజేసుట్ల.. తిమ్మిని బమ్మిజేసుట్ల ఆనసోంటోడు ఆ సుట్టుపక్కల నూరు మైళ్ల దాంక బాణమేశినా కనిపియ్యడు. ఆల్లింట్ల దేవుని పండుగుందని అత్తగారిని, సుట్టాలను అందరిని విలిశి.. పండుక్కు మ్యాకపిల్లను కొనుక్కద్దమని పక్కూరు సంతకు వోయిండు. ఆడ ఏమి దెల్వనోని లెక్క ఎడ్డెడ్డిగ మాట్లాడుకుంట.. మంచి మ్యాకపిల్లను అగ్వసగ్వకు గొన్నడు. ఈని ఎడ్డీర్కం జూసి.. పాపమని తక్వ ధరకే మ్యాకపిల్లను అమ్మిండు సావుకారి. ఈడు అంగట్లకు అచ్చినప్పటి సంది.. మర్లివోయెదాంక, ఈని కావలే గాశిండు ఓ దొంగోడు. అగ్వల మ్యాకపిల్ల దొర్కిందన్న మురిపెంల ఆడీడ దిరిగి ఆల్శం జేసిండు. ఇంటికి మర్లెవారకు పొద్దుగూక వట్టింది. అడివిలకెల్లి వోవాలె! దొంగలుగిట్ల ఉంటరని జెల్దిజెల్దిన నడువ వట్టిండు. నట్టనడిమిట్లకు వోంగనే, ఈని కోసమే సూత్తున్న దొంగోడు శెట్టు సాటుకెల్లి అచ్చి ఎదురంగ నిలుసున్నడు. నడుముకు బెల్టు, డబ్బాల్‌డబ్బాల లుంగీ, శేతుల గుత్పకట్టె.. ఆన్ని సూడంగనే ఇకమతులోనికి ఇషయం అర్తమయ్యింది. ఇకమతుతోని ఎట్లనన్న తప్పిచ్చుకోవాలని.. "ఏందన్న.. ఈ అడివిల ఏం జేత్తున్నవన్న?" అంట ఎడ్డిఎడ్డిగ అడిగిండు. దానికి ఆ దొంగోడు.. "కనిపిత్తలేదారా? నేను గజదొంగ గంగులును. నక్రాల్ జెయ్యకుంట నీకాడున్న పైసలు, మ్యాకపిల్ల, మెడలున్న కంటె, పెయ్యిమీదున్న బట్టలు అన్ని దీశి ఆడవెట్టి.. ఎన్కకు మర్లకుంటవో! లేదంటె గుత్పకట్టె జూశినవ్ గదా! ఇయ్యరమయ్యర జోపుత" అనుకుంట.. సుట్ట ముట్టిచ్చుకొని నిలుసున్నడు. దొంగోడు శేరైతే మనోడు సవశేరాయె.. ఆడు జెప్పినట్టే మ్యాకపిల్లను దించి శెట్టుకు గట్టేశిండు. కీసలకెల్లి ఆయిన్ని పైసలు దీశి కింద వోశిండు. పెయ్యిమీదున్న కంటె.. ఎండి కడెం దీశి ఆని కాళ్లకాడ వెట్టిండు. "అన్నా! సలి వెడ్తాంది.. ఇంట్ల అత్తగారోల్లున్నరు. పెయ్యిమీద బట్టల్లేకుంట వోతె పురాత ఇజ్జత్ వోతది. జర బట్టలుండనియ్యరాదు" అంట బతిమిలాడిండు. 'పుక్యానికె బంగారం, ఎండి, మ్యాక అచ్చినయి.. పాత బట్టలుంటేంది? లేకుంటేంది?' అనుకొని.. "గట్లనే తియ్యి" అని.. అన్ని సదురుకొని ముల్లె గట్టుకోవట్టిండు. అంతట్లకే మన ఇకమతులోడు.. "అన్నా! నువ్వు సూత్తె మంచోని లెక్క గొడుతున్నవ్. సంతకచ్చి ఏం దీస్కపోకుంటె ఎడ్డోడనుకుంటరు. నీ గుత్పకట్టె కొత్తగనె ఉంది గద. నాకియ్యరాదే" అంట ఎడ్డెడ్డిగ అడిగిండు. ఎడ్డోనితోని ఏమైతదని.. "ఇగవటు" అని గుత్పను ఇసిరేశిండు. కట్టె అందుకోంగనే.. మర్లేశి దొంగోన్ని ఇయ్యరమయ్యర జోపుడు వెట్టిండు. "అయ్యా.. అవ్వా.. సత్తిన్రో!" అనుకుంట.. అన్ని ఆన్నే వారేశి, చెంగోబిల్ల అనుకుంట ఉరికిండు తెలివితక్వ దొంగోడు. ఈని ముల్లెనే గాక దొంగోని ముల్లెగూడ సదుర్కోని ఇకమతులోడు అత్తగారోళ్ల ముంగట రుబాబుతోని ఇంటికి జేరిండు.



## ప్రతీ పూట.. అదే పాట!

ఎ అన్ని రుతువుల్లోనూ చలికాలమంటే ఇష్టం. వణికించే వాతావరణంలోనూ అలవాటు ప్రకారం ఉదయం ఆరు గంటలకే నిద్రలేచే వాళ్లం. పుష్య మాసపు చలిగాలి ఒంటికి తాకి, చెవులకు సోకి వెళ్తుంటే.. ఒక్కోసారి హాయిగా అనిపించినా, ఎక్కువసార్లు భయపెట్టేది. మార్గశిరంలో అమ్మ ధనుర్మాస వ్రతాన్ని పాటించేది. తెల్లవారుజామున మూడున్నరకే నిద్రలేచి వెళ్తూ, తను కప్పుకొన్న దుప్పటి తీసి నాకూ, ఇంకొకటి అక్కకూ కప్పేది. పరిచితమైన అమ్మ స్పర్శతో, మరింత వెచ్చగా, హాయిగా.. అమ్మకు దగ్గరగా జరిగి, తన పొట్టలో ముడుచుకుని పడుకున్న అనుభూతి కలిగేది. పదేళ్ల వయసులోనూ మాకు స్వెటర్స్ ఉన్న జ్ఞాపకం లేదు. తల పైనుంచి చెవుల మీదుగా నడుము కిందిదాకా వేలాడేట్టు మెడ దగ్గర ముడివేసి హరికంఠం కట్టేవారు. తెల్లవారుజామునే అన్ని పనులు పూర్తిచేసినా కూడా.. అమ్మలో అలసట కనిపించేది కాదు. నేను, అక్క బడికి వెళ్లేటప్పుడు ఆ నెల రోజులూ బియ్యం, పెసరపప్పు, బెల్లం, మిరియాలు, జీలకర్ర వేసి వండిన పొంగలి తినేవాళ్లం. లేవగానే పెరడంతా తిరుగుతూ.. 'హ! హ!' అనుకుంటూ నోళ్లు తెరిచి, చలికి నోట్లోంచి తెల్లని పొగలు వస్తుంటే ఆనందించేవాళ్లం. అంత చలిలోనూ మా బావినీళ్లు గోరువెచ్చగా ఉండటం ఆశ్చర్యం కలిగించేది. మండువేసవిలో మిట్ట మధ్యాహ్నం పూట బావిలో నీళ్లు చేదితే.. కొత్త కుండలో నీళ్లలా ఎంతో చల్లగా ఉండటం కూడా అబ్బురపరిచేది. చలికాలం సాయంత్రాలు ఇప్పటికీ నానమ్మ బాగా గుర్తుకొస్తుంది. కొంచెం చీకటి పడగానే ఆమె దక్షిణపు మనసాలలో ఉన్న కుంపటి రాజేసేది. అన్నట్టు, ఈ కుంపటి గురించి కొంత చెప్పాలి. అది బొగ్గుల కుంపటి కాదు. మట్టితోచేసిన పూలకుండీ లాంటిది. దానిలో పిడకలు ఉండేవి. ఇంట్లో ఎప్పటికీ నిప్పు ఆరకుండా ఉండటానికి అన్నమాట. రాత్రి నన్నూ, అక్కనూ ఆ కుంపటి ముందు కూర్చోబెట్టుకునేది నానమ్మ. తన చేతులను కుంపటికి కొంచెం పైన పెట్టి ఆ వెచ్చని చేతులతో మా చెంపలను కాపేది. నానమ్మ గొంతు శ్రావ్యంగా ఉండేది. పాటలు పాడుతూ రోజూ ఒకే కథ చెప్పేది. అయినా వినేవాళ్లం. ఓ దేశాన్నేలే రాజుకు ఏడుగురు కూతుర్లు. ఓ రోజు రాణిగారి పూజ కోసం ఏడుగురూ పొన్న పూలు కోసుకుని రావడానికి వెళ్తారు. మిగిలినవాళ్లంతా కలిసి అందరిలోకి ఆఖరి పిల్లను కావాలనే చెట్టు మీద వదిలేస్తారు. అంతలో పులి వచ్చి ఆ పిల్లకేసి గాండ్రించి చూస్తూ ఉంటుంది. పిల్ల ఏడుస్తూ.. 'దింపనైనా దింపు.. మింగనైనా మింగు' అంటుంది. ఆ పులికి రెండోదే నచ్చి అదే చేస్తుంది. ఆ మింగడంలో పిల్ల చిటికెన వేలు కిందపడిపోయి, కొన్నాళ్లకు ఓ జంగమయ్యకు దొరుకుతుంది. దాన్ని శొంఠి కొమ్ము అనుకుని ఇంటికి తీసుకెళ్లి భార్యకు ఇస్తే.. ఆమె దాన్ని సర్కటాల కుండలో వేసి మూతపెడుతుంది. ఓ రోజు తలనొప్పికి శొంఠి కొమ్ము అరగదీసి రాయమంటూ భార్యను అడగగా.. ఆమె వెళ్లి చూస్తే, అందులో ఒక అందమైన అమ్మాయి కనిపిస్తుంది. వాళ్లు ఆ పిల్లను పెంచుకుంటారు. జంగమయ్య తన వీపుపై ఆ పిల్లను కట్టుకుని, జోలెలో అడుక్కు తింటూంటే.. ఆ పిల్లే పాటలు పాడుతుంది. రెడీమేడ్ సింగర్ దొరికిందని అతను సంతోషంగా మరింతగా అడుక్కు తింటాడు. ఓ రోజు రాజమందిరం ముందు నుంచి వెళ్తూ ఉండగా.. ఆ పిల్ల గుర్తుపట్టి, సిన్మా క్లయిమాక్స్ సీన్లో హీరోయిన్‌లా పెద్ద గొంతుతో 'రావా! మొరవినవా!' అంటూ దేవుణ్ని నిలదీస్తూ పాడేసరికి, రాణీగారు గుర్తుపట్టి కోట గుమ్మం దాకా పరుగెత్తి, తన కూతుర్ని తాను తెచ్చుకుంటుంది.